శంబుకవధ

(ఉత్తరరామచరిత)


Sreeramulu

కృతికర్త

త్రిపురనేని రామస్వామి.

శతావధాని,

తెనాలి.



మొదటికూర్పు [illegible] ప్రతులు.

వెల ౦-౧-౨-౦.

హేతు ముద్రాక్షరశాల, తెనాలి.

౧౯౨౨.

తొలి పలుకులు

ప్రాచీన హిందూదేశము

—:0:—

ద్రావిడులు.

రామాయణ కథాకాలమునాఁడు హిందూదేశ మెట్లున్నదో విచారింపకమున్న తత్పూర్వస్థితిగతులను తెలిసికొనుట యుచితమగుటయే కాక యవశ్యమనికూడ భావింతుము. ఇయ్యవి తెలిసికొనినఁగాని శ్రీరామచంద్రుఁడు భగవదవతారముగాఁ జేయఁబడుటకుఁగల కారణములు సులభముగా బోధపడవు. అందుచేతనే రామాయణ కాలమునాఁటికిఁ బూర్వమున్న హిందూదేశ పరిస్థితులనుగూర్చి యిచ్చట శాస్త్రానుక్రమణముగా నైనను ముచ్చటింపఁబూనుకొంటిమి. ఉత్తరకురుదేశముల నుండి యార్యులు హిమాలయపర్వత సానువులఁబడి, కనుమలగుండ, హిందూదేశముఁ జొచ్చునప్పటికే యీదేశము జనాకీర్ణము కాకపోయినను, మానవసంవాసితమై యుండెననుటకు సందియము లేదు. నాగరికతయందు హెచ్చుతగ్గులున్నను, వీ యాదిమవాసులెల్ల నొక్కజాతివారనుట యనుమానాతీతంబు; వీరె వేదములు మొదలగు తొలిగ్రంథములయందు దస్యులనియుఁ, బురాణములయందును, నైతిహాస ములయందును, గొన్ని మహాకావ్యములయందును రాక్షసులనియు, వానరులనియు, స్మృతులయందు ద్రావిడులనియుఁ శూద్రులనియుఁ జెప్పఁబడిరి. కొందఱీ యభి ప్రాయమునఁబట్టి యార్యులకన్న నధిక నాగరికతకలవారనియుఁ గొందఱిమతమునటు కాదనియు నేఁడువినుచున్నాము; కానియార్యులకన్న నాగరికతయందు వెనుకఁబడియుండె ననియుఁ, దారతమ్యము మాత్రమత్యల్పమనియు, మాయాశయము. కొందఱా ర్యులు వీరలను రాక్షసాది నామములచే నవహసింప సాహసించియుండరు. సంస్కృతగ్రంథములు వివేకముమాని గొంతెత్తి చెప్పుచున్నట్లు వీరుపచ్చిమాంస మును, నరమాంసమును దినెడువారాయనునది విచారణీయము. విరోధులను గౌరవ భావముతోఁ జూచి యున్న సౌజన్యమును, సౌశీల్యమును నొప్పుకొనుట మానవస్వభా వముకాని యట్లుకన్పట్టుచున్నది. నేఁడు జర్మను భాషాగ్రంథములు చదివినవారికి

"ఇంగ్లీషు" వారును, "ఇంగ్లీషు" భాషాగ్రంథములు చదివినవారికి జర్మనులును రాక్షసులుగాఁ గానవచ్చెదరు. ఇపుడు లభ్యమగుచున్న సంస్కృత గ్రంథములు చాలవఱకిట్టి భావమునే వెలిబుచ్చినవి. మేము వ్రాయబడుచుండెను స్వకీయపక్ష రచితగ్రంథము లేమయినను నున్న యెడల దౌర్భాగ్యవశమున మనకంటబడకుండుట శోచనీయము. ఇందుచేతనే ప్రాచీన హిందూదేశమునుగూర్చి యిదమిత్థమని దూషితములకు మిత్రుల సాహాయము కొఱవడెను. ఈయార్యుల వాదములను మేము ద్రావిడశత్రుగ్రంథములనుగాఁ జేసినందులకు సంతసించుచున్నారము.

నాగరికత్వతారతమ్యమునుబట్టి ద్రావిడులను రెండు భాగములుగా విభజింపవచ్చును; (1) మాంసభక్షకులు (రాక్షసులు) శాకభక్షకులు (వానరులు) మాంసభక్షకులు రాక్షసులనియు శాకభక్షకులు వానరులనియు నభిహితులఁబడిరి వానరులకుఁ గిష్కింధాపట్టణమాంధ్రపట్టము, రాక్షసులకు లంకాపట్టణము నుండెడికాయు. రాక్షసులు వివిధపక్వమాంసభక్షకులని గీర్వాణగ్రంథములు వాకొనుచున్నవి. సింహళద్వీపచరిత్ర పరిశోధనబుద్ధితోఁ జదివిన యెడల నచ్చటి యాదిమవాసులయిన యక్షులపక్వమాంస భక్షకులుగానున్నటుల పొడకట్టును మలయాళప్రాంతమునయున్న నొకజాతి స్త్రీపురుషులందఱు తమవద్దను నాగరికో యిచ్చే రబుగాఁ గో జేసికొనుచలవాటు కలదనియు, నిది యొక కాలమున్నిందటనున్న నరమాంస భక్షకచిహ్నమనియు నొకరు వాదించుచున్నారు. ఇది నిజమయినను గావచ్చును. ఇంకేయేల? అయ్యెలయందు *నరమేధమను నొకవిధమగు యజ్ఞమాచరణ్యోనున్నది. నేఁటికిని పసిఫిక్ మహాసముద్రమునందున్న దీవులయందు నరమాంసభక్షకులున్నారు. సమస్త దేశములయందును నెప్పుడో యొకయప్పుడు నరమాంసభక్షకులుండిరి ఈరాక్షసులయందు నెక్కువ పరిజ్ఞానముకలవారు శివభక్తులుగా నుండిరి. ఇందుచేతనే పురాణములన్నియు సామాన్యముగా రాక్షసులను శైవభక్తులనుగా వర్ణించినవి. జాతివిపర్ధముగా నెన్నఁడో యొక్కఁడు విష్ణుభక్తుఁడుగా నుండెడివాఁడు. ప్రహ్లాదునకంతచేతనే యన్నికష్టములు వాటిల్లినవి. ఈద్రావిడు

---

* అంబరీషుఁడు రుచికుని కుమారుఁడయిన శునశ్శేఫుని లక్షగోవులనిచ్చి యజ్ఞపశువుగాఁ గైకొనియె. బాలకాండము భాస్కర రామాయణము.

2. సోమకుఁడు పుత్రార్థమై జంతుని నరమేధమును జేసెను.

అరణ్యపర్వము తృతీయాంకము భారతము.

లను౯ బట్టణములు కాని, పల్లెలు కాని, మంటి మొదట లేవు. నేటికిని, చెంచు మొదలగు జాతులంబలె, నేచింతతో స్ఫురంయందునో, యేచెట్లులమధ్యనో, తాత్కాలిక పటీరములయందు నివసించుచుండిరి. వీరి వసనాటులు. [illegible] చెట్ల పట్టయైనను, కాసులుమూలను కొంచెపట్టయైనను, [illegible] వీరికి సగము. అప్పవులయందున్న [illegible], [illegible], వీరి [illegible]. అటువంటి రాజ్యమే వీరరాజ్యము; అదిప్పుడు వీరి నామములచేత [illegible] దునవి. [illegible] మాన్యులను లేకపోవుటచేత [illegible] బాగుగ నెలకొనిన ద్రావిడులకు [illegible] భయపడుచుండువారు. [illegible] బల మెక్కడనిచెప్పు పురాణముల వాక్యములకు [illegible]. వీరి [illegible] నిబంధన లేవియు, లేవని చెప్పవచ్చును. అన్న భార్యను తమ్ముడు [illegible] తమ్ముని భార్యను అన్న [illegible] కొనుటయు [illegible] కావచ్చు. నాటికి సంఘమునకు [illegible] గా [illegible] కన్పడుటలేదు. [illegible] జరకాలమునకు [illegible] రాజవంశమునకు [illegible] కల్పనచెప్పి [illegible] లేచించుచుండిరి. బోర్నియో దేశమునందిప్పటికిని నెకిగ [illegible] కొకపోయి నప్పటికిని సక్కసెల్లెండ్రి బిడ్డలకును నన్నదమ్ముల బిడ్డలకును వివాహములు గలవు. రష్యా దేశపు చక్రవర్తి కుటుంబమునందలి బిడ్డలను వివాహములు జరుగుచుండెడివి. వర్తమానకాలమున మహమ్మదీయుల యందును, [illegible] నిట్టి [illegible]న్నవి. ఎక్కడికి పోవుటేల? మనకు [illegible] కొన్ని విధములగు [illegible] శుద్ధద్రావిడదేశమున [illegible] (కేరళదేశము) నేటికిని సాచారమందున్నవి. ఈ ద్రావిడులు [illegible], [illegible], [illegible] రప్పను వేయుల [illegible] సామాన్యమును దేవతలగా [illegible] పూజించువారు. తెలుగు దేశము మొదలు కన్యాకుమారీ[illegible] పల్లెలలోను, బట్టణములలోను, [illegible] నేటికిని [illegible]. కాలక్రమమున [illegible] పోలేరమ్మ, అంకమ్మ, మద్దిరామమ్మ, పోతరాజు, మొదలగు గ్రామదేవతలుగా మారి జన్మస్థానమైన ద్రావిడదేశమును వదలలేక నేటికిని [illegible]మాడుచున్నవి. క్రమక్రమముగా నయ్యవి తెలుగు దేశమున [illegible], [illegible] [illegible] [illegible]న్నవి. [illegible] నాగుల [illegible] చెట్ల [illegible] పుట్టలలోనున్న నాముల [illegible]. సేయుచుండుట మనము చూచుచున్నాము. నాగేంద్రస్వామియనుపేరు చెప్ప

యువతీజనంబు తమతమ పిల్లలజాటును భక్తిపురస్సరంబుగా నర్పించి సంతసించుట కొంచముగ నేఁడున్నది. వేలయేండ్లు గడచినను నిట్టివి తెలుఁగుదేశమున రూపుమాయకుండుట కిది సాక్ష్యము. ప్రాచీనాచారములయందు హిందువులకున్న మూఢవిశ్వాసమే యిందులకుఁ గారణము.

ఆర్యులు.

దేశమిట్టిస్థితియందుండఁగా నుత్తరకురుభూములనుండి యార్యులు హిమాలయ పర్వతముఖద్వారములను దాటి హిందూదేశముపైఁబడి ద్రావిడులను దక్షిణాపథమునకుఁ దఱిమిరి. మొట్టమొదట వీరతిసారవంతములగు సింధుగంగానదీ ప్రాంతభూముల నాక్రమించుకొనిరి. ఇచ్చటనే యార్యద్రావిడులకు భయానకయుద్ధములు సంభవించెను. కొన్నియెడలఁ దుములసమరములు, కొన్నియెడల తులారణములు గల్గి కొన్ని వందలయేండ్లవఱకు జయాపజయములు నిర్ణయింప వలనుపడదయ్యెను. క్రమక్రమముగా ద్రావిడులు వీఁగిరి. ఆర్యులు వీరలను దక్షిణదిక్కునకు నెట్టివేసిరి. ఈయుద్ధములనే పురాణములు దేవదానవయుద్ధములుగా వర్ణించినవి. తుట్టతుదకు నీయార్యక్షేత్రి రత్నాకరసముద్రమునకు వింధ్యపర్వతపంక్తి, చెలియలికట్టయ్యెనది. జాతివైషమ్యమప్పుడే యంకురించినది. నాఁటనుండియు వింధ్యపర్వత దక్షిణభూమి పాపభూమియనియు నుత్తరదేశము పుణ్యభూమి, దేవభూమి, నార్యావర్త మనియు సంస్కృతకవుల గ్రంథములయందు వాసికెక్కెను. చిరకాలము వఱకు నార్యులు వింధ్యపర్వతపఙ్క్తి నుత్తరించి దక్షిణాపథమునకు రాఁబ్రయత్నింప రైరి. వీరిమాతృభాష గీర్వాణము. అందుచేతనే యీకాలమందు దేవభూమియందు వ్యవహరింపఁబడుచున్న గీర్వాణమునకు దేవభాషయను నామముకల్గినది. వింధ్యపర్వతమునుత్తరించి ద్రావిడులకు సనాతనధర్మము బోధింప మొట్టమొదట వచ్చినవాఁ డగస్త్యుఁడు. దీనినాధారముఁ జేసికొనియే పురాణములు సూర్యునకడ్డమయిన వింధ్యపర్వతమును నగస్త్యుఁ డణఁగఁద్రొక్కెనను గాథను గల్పించినవి.

ఆర్యశబ్దమునకుఁ గృషీవలుఁడని యర్థము చెప్పుచున్నారు. ఈయార్యు లిట్లున్నను హిందూదేశముఁ జొచ్చునప్పటికి నార్యసంఘము త్రివర్ణములుగా విభజింపఁబడి ధర్మబద్ధమైయుండెను. బ్రహ్మక్షత్రియ వైశ్యులను మూఁడువర్ణములే నాఁడార్యసంఘమునందున్నవి. ద్రావిడులతో జరిగిన యుద్ధముల పిదప విజితులయిన ద్రావిడులనందఱినిఁగల గూడగంపఁజేసి శూద్రులను నామకరణముతో నాల్గవ

వర్ణమని చెప్పిరి. ఇందుచేతనే యార్యులకు మాతృభాషయగు గీర్వాణమును నాల్గవ వర్ణమగు శూద్రులక్ష్యసి పఠగు జదువనీయక శాసింపబడెను. జాతి వైషమ్యము హెచ్చి పెరిగినకొలఁది వీరికి మానవసామాన్యములగు స్వత్వములు నిషేధింపఁబడెను. వైశ్యులకు పాశుపాల్యము నియతకర్మముగా నిర్ణయింపఁబడెను. ఈ పాశుపాల్యము నాగరికత సంస్కృతియందు నొకటి మెట్టని మాయాశయము. కొన్ని మృగయనుండి కట్టుబడిన వన్యమృగముల మీఁదను, నాకలములమీఁదను, గాయగసరులమీఁదను నాధారపడక గోవులను పెంచి పాలద్రచి యుండుటచే ద్రావిడులకన్న నెక్కువ నాగరికత కలవారని భావించుచుంటిమి. ఈ తారతమ్యము మాత్రమత్యల్పము. ఇయ్యది యీ పత్రికను సాంతముగాఁ జదివినవారికి బోధపడఁగలదు.

సారవంతమై, ఫలభారనమ్రతరుసమావృతమై, పుష్పలతాపరిష్కృతమై నిర్మలోదకనదీసంసేవితమై, నందనోద్యానముంబోలియున్న యీ హిందూదేశ మార్యులకు మిఱుమిట్లుగొల్పి, యాశాబద్ధులంజేసి యిందు నెలవు లేర్పఱచి కొనుటకు బుద్ధిపుట్టించుటంజేసి, నేఁటికియ్యది వారిజన్మభూమియయ్యెను. వీరు సంపూర్ణ మాంసభక్షకులుగా నుండుటయే కాక గోమాంసభక్షకులు గాఁ గూడనుండిరి. ఇంతియకాక గోమేధము పుణ్యకార్యముగాఁ గూడ భావింపఁబడెను. నరమేధము కూడ నచ్చటచ్చట యవలంబింపఁబడుచుండెను. భవభూతియుత్తరరామచరితలో వాల్మీకి కతిథ్యమొసఁగు సందర్భమున జాగరూకులమై పరీక్షించినచో వసిష్ఠుఁడొక్క తెఱపి పెయ్యను జంపి విందు చేసినది తెలియఁగలదు. ఒక మహారాజు సత్యబ్రాహ్మణ సమారాధనకయి గోవులనుజంపి యాచర్మములను మేడగాఁ బైచిన నందుండి స్రవించిన ద్రవమే చర్మణ్వతీనదియయ్యెనన్న భారతకథ మనకిన్నిటిని యెఱచి సత్యమును పేరాపేటము లేకుండఁ జూపఁగలదు. నేఁడు మాంసభక్షకులు యిండ్లలోఁ బొట్టేలును పెంచిన వెంటనే యేకోడినో, యేమేకనో కోయుచుండునటులఁ బూర్వము యతిథియింటికి వచ్చినచో నాఁటి యావు జంపి విందుటయాచారముగానుండెను. ఎల అగ్రరిటింబున నతిథి "గోఘ్నుఁడు" అని నిఘంటువు చాటెను. వలయునేని యింకను నెన్నో యుదాహరణములను జూపఁగలము.

ఋగ్వైదికార్యుల సంఘమున స్త్రీపురుష సంబంధములెట్లు వింతయుగనున్నవి. పుత్రార్థమనెడి ముందుడే చెప్పుకొనుటకుగా సంతానలాభమునకై యొకఋషి మఱి యొక ఋషిపత్నిని "బోడగి" యొన లేకుండఁగనే గ్రహించి పుత్రసంతానప్రాప్తి యగుచు మరలనంపివేయుట పాటింపఁబడుచుండెను. ఒక స్త్రీ పలువురుమగలను గైకొనుట కోని

యొక పురుషుఁడు పలువురు స్త్రీలను పెండ్లికొనుటకాని సంభవించియుండె. పంజాబు దేశమునందు నేఁటికిని హిందువులయందు నన్నదమ్ములందఱు నొక యువతిని భార్యగా సంపాదించుకొను నాచారము నేఁటికిని బ్రబలి సర్వసాధారణముగా సాఁగుచు న్నది. ఎన్నఁడైయున్న దెగించి యీయాచారమును వ్యాపకము చేయ నెంచిన పత్యాగ్రహులు వారిని గోఁచెము వారినిగా జూచుచుండిరఁట.

ఉత్తర ధ్రువభూములనుండివచ్చిన యార్యులు తమ జన్మస్థానమును దేవలోకమనియు, త్రివిష్టపమనియుఁ దమగ్రంథములచేఁ జెప్పించిరి. త్రివిష్టపమే టిబెటు అని యిప్పుడు పిలువఁబడుచున్నదని కొందఱు చరిత్రకారుల యాశయము. "టిబెటు" పీఠభూమి, అనఁగా హిందూదేశపు మైదానమునకు సుమారు పదునైదువేల యడుగుల యెత్తుననుం డుటను ఇంత యెత్తుననుండుటచేతనే త్రివిష్టపమనఁబడుచున్నదని పౌరాణికులు చెప్పిరి. ఈచరిత్రకారుల యభిప్రాయము నిజమనుటకుఁ గొన్ని బలవత్కారణములు గన్పట్టు చున్నవి. మనహిందూదేశమునకును త్రివిష్టపమునకును సంబంధమున్నను దారి యొకటికలదని పురాణములు చదివినవారికెల్లరకుఁ దెలియఁగలదు. పురాణము లెట్టి చారులు కల్పించినను! స్వర్గలోకమున పూజ్యుఁడును దేవేంద్రుఁడును, ప్రజలనమ్మఁగలరాజు లేక పోవుటచే స్వర్గలోకవాసులు మనహిందూదేశమునకు వచ్చి, యనమాన ప్రజ్ఞాధనుఁడైన నహుషునిం గొనిపోయి పట్టాభిషిక్తుం జేసిరి. కృష్ణుఁడు సత్యభామాసమేతుఁడయి, కల్పవృక్షమునకయి స్వర్గలోకముపయి దాడివెడలి యుండెను. అర్జునుఁడు కొన్ని కారణాంతరములచే స్వర్గలోకమునకుఁ బోయెను. అనఁగా "జనకి అండ్రి" యింటికిఁబోయెను. అప్పుడర్జునుఁడు స్వర్గలోకమునఁ జూచిన యాచారవ్యవహారములకును, నేఁటి టిబెటులోని కొన్ని యాచారవ్యవహారములకును భేదమిసుమంతయుఁ గానబడదు. స్వర్గలోకమున స్త్రీపురుషులకు వావివరుసలక్కఱ లేదు. టిబెటునను నంతయే. స్వర్గలోకమున స్త్రీ పదముగ్గుర పురుషులను గూడి నముడివైచి, టేంగురంగాయని తిరుగవచ్చును. టిబెటునందు నంతయే. ఈయాచారమే టిబెటునుండి యార్యులమూలమునఁ బంజాబు దేశము, కౌలి చప్పుడు కొండలఁ బ్రవేశించినది. ద్రౌపదికిని వివాహము దీనిఫలమని మాయాశయము. దీనికిఁ బూర్వము మాదు సద్దీసమన్యాయములున్నవని పురాణములవలన మనకుఁ దెలియుచున్నవి. గౌతముని కూఁతురగు జటిలయను బ్రాహ్మణకన్య యేడ్వురు మునులను పాణిగ్రహణము చేసికొన్న సదముగ్గురు ... తెలిసెడి ... వివాహములను బంజాబుదేశమునందున జరుగుచునేయున్నవి. స్వర్గలోకమునను

స్త్రీభిచారిణులుగాను యుగాంతరములుగాఁ బరిగణింపఁబడెను. అప్పటినుండియు [illegible] భార్యలు స్త్రీభిచారమునకు [illegible]. ఆచారము కొన్నిచోటులయందు బహిరంగముగానున్నది. [illegible] "[illegible]" [illegible] యని [illegible] మున్నది. పూర్వోదాహృతపరిస్థితు లన్నియు నాఁడు నాగరికత నెలకొల్పఁబడియుండ లేదని ఋజువు [illegible]. [illegible] నాగరికతా తారతమ్య [illegible] [illegible].

రామాయణకథాకాల హిందూదేశము.

ద్రావిడులు (వానరులు.)

రామాయణ కథాకాలమునాఁడు ద్రావిడదేశము (అనఁగా వింధ్యపర్వతముల దక్షిణదేశము) సాంద్రారణ్యములతోఁ గిక్కిరిసియున్నది. ద్రావిడులు చెట్లబెరఁ, గుడ్డలు, బట్టి మానరక్షణకై వస్త్రధారణముఁ జేయుచుండిరి. నేఁటి తెలుఁగుదేశము దండకారణ్యముగా నుండెను. పంచవటి, జనస్థానము మొదలగు పల్లెలుదక్క నీయరణ్యము నిర్మానుష్యముకాకపోయినను నిబిడమని చెప్పవచ్చును కాని కొన్నికొన్ని భాగములు రాక్షసుల యేలుబడిఁబడియున్నవి. బళ్ళారిప్రాంతము జనాకీర్ణమైయుండెను. ఇదియే రామాయణమునందు సుప్రసిద్ధమగు కిష్కింధాపురసీమ. రావణాపహృతభార్యుఁడై శ్రీరామచంద్రుఁడు వర్షాకాలంబున సీతావియోగ దుఃఖముచేఁ గృశించి, కృశించి, కాపురముచేసిన మాల్యవంతగిరియేయని తత్సీమవాసులు చూపుచున్నారు. ద్రావిడజాత్యంతర్భాగమగు వానరులో [illegible] నిదియే మనికిపట్టు; ఇంతవరకున్న సుప్రసిద్ధవానరులు కాని, వానరనగరములు కాని యున్నజాడ పొడగట్టవు. ఇప్పుడిప్పుడే వానరులావిలకసరనువీడి నాగరికులగుచున్నారు. అనఁగా నడవులలోను, కొండలమీఁదను, తోపులలోను పలదాచుకొనుటమాని పట్టణంబులఁ గట్టికొని యందువాసముఁ జేయుటకుఁ బ్రారంభించిరి. ఇందుచేతనే యొక్క కిష్కింధాపట్టణముదక్క వానరులఁ బట్టణములు లేవు. రామాయణకాలమున వాలి వానరసార్వభౌముఁడై యిచ్చట సామ్రాజ్యముగ రాజ్యమేలుచుండెను. పరిసర దుర్గమ దుర్గములు, నరణ్యములు, చిన్నచిన్న పల్లెలతో నిండియుండెను. ఇయ్యవి యొక్కొక్క సేనానాయకుని యాధిపత్యములోనుండెడివి. జాంబవ సుషేణ, నల, నీల, హనుమ, ద్వివిదాదు లీపల్లెలకు రాజులు, వాలిసార్వభౌమునకు సామంతులు. ఈద్రావిడ యోధులకెల్లను కిష్కింధాపట్టణము గుండెయు. వీరికింతను నార్యసంపర్కము

కలుగ లేదు. కాని యార్యులు (అనఁగా ఋషులు) పంచకోశాన్యాయముఁ బ్రవేశించి యున్నట్టున్నట్లు వశాలం గలిగినారు. ఈజాతిధర్మయామును కింకను బలవంతము కలుగ లేదు. కేవ్రతిమ్మరంతరమైన హనుమంతునకు జీవాఁదెవ్వరో యంపాటిపైనను ఉండి యుండును. రామాయణమునలన హనుమంతుఁడు సామ్యనార్శ్వపట్టబలంగ ఋషుల సాహచర్యముపక్షవించెనని తెలియఁగలదు. ఈసాహచర్యమే వీనిలోంపఁదీని రామునికి నానానుదాసునిగఁజేసినది. కాని యార్యుల యాచారవ్యవహారములింకను వానరులతలకెక్క లేదు. ఇందుచేతనే వానరులయందెట్టి ప్రాగుటతొలుకలుగు నార్యుల సుగుణాలు పట్టునవడ లేదు. యజ్ఞయాగాదులు వీరెఱుంగరు, బలులు నీరెఱుంగరు, మాంసభక్షణ మాంబురీరెఱుంగరు. క్షేత్రయాత్రలనిచెప్పి దేశమును సంశోధింపఁ జేయుట నీరెఱుంగరు. ఏఘటతేనెయో ద్రాక్షము, నేమోనిసంధో కడుపారఁ దినుచుఁ గాలక్షేపముఁ జేయుచుండిరి. భార్యలు సమారగుచున్నను బెట్టిగడు గొంతరలకు కట్టుబాటులను లోఁబడినవి. గృహచ్ఛిద్రములగుఁ జిక్కి వాలి సుగ్రీవుని యీలా వెడలఁపరిమి యానని భార్యతారను గ్రహించెను. ఇట్లు తే వాలినధానంతరము నవ్వార్యయగు తారను సుగ్రీవుఁడు కైకొనియెను. గృహస్థాశ్రమ మన్యోనసహాన సక్రియాయ మప్పటికి లేదు. అగస్త్యలంగోలి వీరికిఁ బహ్మాను సరకము లేదు. ఇందుచేతనే హనుమంతుఁడు బ్రహ్మచారిగానుండెను.

వానరులు అనఁగా వికృతాననులు, అనగా సౌందర్య విహీనులు ఇట్టిజాతులింకను సిలగిరి మొదలగు కొండలమీఁదను, సరణ్యములయందును న్నారు. *సవర (శబర)లయందు "అరిపి" యను జాతి యొకటి యున్నది. అరిపి యనఁగా క్రోతియనునర్థము. ఈజాతినే "లంబోలింప" అని కూడ పిలుచుచుందురు. అనగా దీర్ఘవాలముకలవారని అర్థము. దీర్ఘ కౌపీనము పెట్టుకొనుటచే దీర్ఘవాలము కలవారని పిలువంబడుచుండిరి. ఇంతియేకాని తోకలున్నవని తలఁపవలదు రామాయణమున యుపమాలంకారములను వదలినప్పుడు వాల్మీకి తోకలున్నట్లు చెప్ప లేదు. హిమాలయసానుప్రాగ్భాగములోఁ గూర్చుండి రామాయణము వ్రాయఁబూనిన వాల్మీకి వానరులు తోకలవారనుంచురిని, తత్కారణంబున తోకలు కూడనుండునని భ్రమపడియున్నట్లున్నట్లు వీలయినప్పుడెల్ల వానరులకుఁ దోకలు తగిలించినాఁడని స్థలంతము జాంబవంతుని కుమారుడగు జాంబవతిని గృష్ణుఁడు పెండ్లాడెను. న్యాయశాస్త్రకారుఁడు జాంబవతికిఁ గూడఁ దోకతగిలించకపోవుటయే కాక మానవ స్త్రీని వర్ణించుచున్నాఁడు

* గంజాము, విశాఖపట్టణము జిల్లాలయందున్నారు.

పతించెను. పద్మినియగు జాంబవతి యను ద్యుల్లలతోఁగూడి లో ప్రసంతకమణి కట్టుగు మా నవస్వభావమునే తెల్పుచున్నయది. శీతవాతాతపబాధల మాన్పుకొను వెలవెలుఁగికి లెండకు నెండుచు వానకుఁదడియుచున్న యీ విస్పష్టపాపములవలన టుస్వాభావికము కాదు. నరులకు వానరులకు వివాహము జరుగుచున్నయెడల వీరికిఁ దోకలెట్లు వచ్చును ? మగకోఁతులకుఁ దోకలుండుటయు, నాడుకోఁతులకుఁ దోకలు లేకపోవుట యేఁ నటస్థించెనంగారా ? వాలిడికోఁతులను జూచితిమి కాని యాఁడు మగ కోఁతులకుఁ దోకలుండవు. కాన వానరులకు వాలములుగలవను పలుకులను మేము విశ్వసింపఁ జాలము. నిజముగ నీవానరులు మృగములేయగునెడల మనుష్యులకును, వీరికిని వైవాహిక సంబంధమెట్లుకలుగును ? సంతానమెట్లు సంభవించును ? సుగ్రీవుఁడు న్నవెనన్న కపితీర్థ్యకొనట్లైతె యుచితానుచితములు నరసి శ్రీరామునకుఁ జెలిమి కాఁడై మానుమహాసలతోడ్పాటుచే రావణుని జంపించి లంకారాజ్యము రామునకు స్వవశముంజేసెను. "జాతిశ్చేదన లేనకిమ్మ"ను నార్యోక్తి నిచ్చట మఱువఁదగదు. ఆర్యుఁడగు శ్రీరామచంద్రునకు సాయపడుటచే గ్రంథములార్యకవులు వ్రాయుటచే వీరు దేవాంశసంభూతులైరి. బ్రహ్మకూడ నరుఁడుగాఁబుట్టక వానరుఁడుగా నేల పుట్టవలయునో ? దృష్టిదోషముతాకుననియా ? లేక గూఢవాక్యమా ?

రాక్షసులు.

బళ్ళారికి మిగుల దిగువనున్న దక్షిణాపథమంతయును మాంసభక్షులగు ద్రావిడుల (అనఁగా రాక్షసులు) స్వాధీనమైయున్నది. కిష్కింధాపురమునుండి లంకా దిగ్విజయయాత్రకై శ్రీరాముండు బయలుదేరినపిదప నెచ్చటను మున్యాశ్రమములలో చనగోచరముకాలేదు. ఇందుచేఁ గిష్కింధకుదిగువనున్న యరణ్యములను ఋషులు (అనఁగా) ఆర్యులు చొరనట్లు స్పష్టమగుచున్నది. వానరరాక్షసులకుఁగూడ సంఘర్షణమత్యల్పము; సర్వప్రపంచవిజిగీషాపరవశుఁడైన రావణాసురు నేవాలిచేతనోపరాభవమగుటవలన పరస్పర వైషమ్యము లేదనియే చెప్పవచ్చును. వీరు సర్వసాధారణముగా వీరశైవులు. రామాయణకథాకాలమునకుఁబూర్వము వీరార్యులచే సంపూర్ణపరాజితులగుటంగజేసి ముఖాముఖయుద్ధమునకుఁ దొరకక కపటయుద్ధమునకుఁ బూనిరి. పురాణములయందుఁ దస్యులట్లువీరు పైనతా స్త్రీలను, రాచకన్యలను బలాత్కారముగను, మాయవేషములతోడను మోసగించియుఁ గొనిపోవుట వెలుఁగుదుము. ఈగతి పగతురకు మనోవైక్లబ్య మాపాదించుచుండిరి. వీరి వివాహము

లన్నియును బలాత్కారవివాహములుగ నేర్పడుచున్నవి. అందుచేతనే బలాత్కారవివాహములు రాక్షసవివాహములని పేర్కొనఁబడుచున్నవి. నాగులనఁగా వీరు దస్యు లనంబడిరి. ఎగఁదట్టంబడి యార్యులతోఁబోరి గెలువఁజాలక. గ్రామాగ్రహారపల్లెల పైఁబడి గందరగోళముఁజేసి యార్యయువతీజనంబును హరించుకొనిపోవుచుండిరి. వేదములయందున్న దైవప్రార్థనలలోఁజాలవఱకు నార్యులను దస్యులనుండి కాపాడు నిమిత్తమేర్పడినవి. వీరికి వైవాహికములున్నను, వీరియందు స్వైరవిహారధీరలు చాల మందికలరు. అజవక్త్రియను రాక్షసికి వ్యభిచారమే యొకనోము గానుండెనఁట. జారజ సంతానము నింద్యముగాఁబరిగణింపఁబడినదికాదు. ఈకాలమున పరాజితుల భార్యలతోఁగూడ వస్తువాహనములు స్వాధీనపఱచుకొనుట యాచారమై, ధర్మవిరుద్ధము కాదయ్యె. ఈయాచారము వానరులయందుఁగూడ నున్నయది. ఇందువల్లనే వాలి భార్య తారను సుగ్రీవుఁడుంచుకొనుట తటస్థించినది.

రాక్షసులలోఁగాని, వానరులలోఁగాని యార్యులలోఁగాని షోడశవర్షాత్పూర్వము కన్యావివాహములు వలపెట్టుట యెఱుంగము. వినను లేదు, కనను లేదు. ఇట్టియధర్మవివాహముల నాదేశించు మన్వాదిధర్మశాస్త్రములును లేవు. రామాయణకాలమున నార్యులయందు దోషములుగాఁ బరిగణింపఁబడుచున్న యాచారములు వీరిచే హేయములుగా నెంచబడక యనుష్ఠింపఁబడుచున్నవి. వీరు మాంసభక్షకులు, సురాపానప్రియులు. కాని సురసేవ్యమానమగుటచే సురయయ్యె నేమో యూహింపఁదగియున్నది. రాక్షసులకు మానవులకు నిరాటంకముగా వివాహములు జరిగియుండుటచేతను, నరమాంసభక్షకులని చెప్పఁజాలము. పెద్దపెద్ద రామాయణము రావణుని నరమాంసభక్షకునిగాఁ జెప్పియుండలేదు. ఆర్యులకుఁ బ్రత్యర్థులగుటంజేసి గీర్వాణకవులు వీరియెడ మాత్సర్యజనిత భావములను గుప్పియుందురు. ప్రహ్లాదునివంటి భక్తుఁడు బలివంటి వదాన్యుఁడు వృత్రునింబోలు తత్త్వవేత్త హిరణ్యాక్షునివంటి రణనీతిబద్ధుఁడు, రావణునివంటి యంతర్జ్ఞాని యార్యులయందు నైన నెందరున్నారో వ్రేలుమడఁచి లెక్కించినఁ దెలియఁగలదు. రాజ్యకాంక్షచే సవతితల్లి గర్భస్థపిండముల ఖండించిన క్రూరుఁడు, సోదరుఁడగు విశ్వరూపుని తలఁ ద్రుంచిన నిర్ఘృణుఁడు, పూజ్యయగు మునిపత్నిని మోసగించి వ్యభిచరించిన నీచుఁడు, చేసిన మేలు మఱచి ప్రాణదాతతో డీకొనిన కృతఘ్నుఁడు నయిన యింద్రుఁడు త్రైలోక్యపాలకుండఁట బలిహంతవ్యుఁడఁట! ఇయ్యది సంస్కృతకవీంద్ర లేఖిని మాహాత్మ్యముకాదా?

రామాయణకాలమున రావణాసురుఁడు వీర రాజేంద్రుఁడు వీరికి లంకాపట్టణముగుండియు త్రిశిరుఁడు మొదలగు వారలు ప్రతినిధులై దక్షిణాపథమును నేలుచుండిరి. దక్షిణాపథముననున్న యరణ్యసీమ శూర్పణఖ కరణముగానిచ్చిన యుద్యానవాటిక. తిరుచునాపల్లి యియ్యది నిజమని సాక్ష్యమిడుచున్నది. ఈ త్రిశిరుని ద్రావిడ నామము తిరుసీరు; ఈ తిరుసీరునే త్రిశిరునిగాఁజేసి సంస్కృత కవులు మనకు వీనిని మూఁడుతలలవానిగాఁ జూపించిరి. ఇట్టులే దశశాస్త్రనిష్ణాతుఁడయిన దశవదనుని బదితలల రావణాసురునిగాఁ జేసియుండిరి. ద్రావిడ శబ్దములను బెక్కింటిని సంస్కృత శబ్దములుగాఁ జేసియుండిరనుటకుఁ బెక్కుదాహరణములను జూపఁగలము. దీనింగూర్చి వేఱుగ్రంథమునఁ జర్చింపఁదలంచి యిట విడుచుచున్నారము.

రామాయణకాలమునాఁటికి నార్యసంఘమునందుఁ బెక్కుమార్పులు గలిగెను. గోమాంసభక్షణము త్యజింపఁబడుటయేకాక దూష్యమనికూడ భావింపఁబడఁజొచ్చెను. కాని మాంసభక్షణంబన్నికులములయందు దినదినాభివృద్ధిఁ గాంచుచునే యుండెను. "మధు సేవఁజేయుఁడు, మాంసంబు ముట్టఁడు." అను రామాయణవాక్యము దీనికి సాక్షీభూతమగుచున్నది. కల్మాషపాదునియింట బ్రాహ్మణుండొక్కఁడు మాంసభక్షణముఁ జేసెనన్న భాగవతకథ దీనినిబలపఱచుచున్నది. ఇంతయేల!" కం|| "పితృకార్యయజ్ఞముఖముల శ్రుతిచోదిత హింస కీడుచొరఁ నేరదు" అను భారతనీతి యొక్కటియే మా వాక్యముల నుస్థిరపఱచును. సోమపానంబనునది చేఁగిల్లుఁద్రావుట పవిత్రకార్యముగ నేయున్నది. సోమలతరసమయినను, ద్రాక్షారసమయినను, ద్రాటిరసమయినను, మద్యములే యగుటఁజేసి మాయభిప్రాయమునఁ దుల్యములే. ఏతత్పూర్వము బహుళవ్యాప్తిలోనున్న నియోగము గర్హ్యమై, నామమాత్రావశిష్టముగానున్నది. జీర్ణావస్థలోనున్న యీనియోగమునే వ్యాసభట్టారకుండు పునరుద్ధరించెను. ఈషణ్మాత్రభేదముతో నీనియోగము నేఁటికిని నోడ్రులయందున్నది. వేదకాలమునుండి యున్న యనులోమ, విలోమవివాహములు వర్ణాయమై యేకఫలముగ సంకరవివాహములు సంభవించుచుండెను. యయాతి దేవయానులీయాచారమును దిరస్కరించి పెండ్లిఁజేసికొనిరి. వారిసంతానము దూష్యముకాలేదు. బహుపతిత్వము హేయముగాఁ బరిగణించుటచేసి కలహములాడఁజొచ్చెను. "వ్యాసో నారాయణో, హరి" కరుణాకటాక్షమునఁ బాండవులు ప్రాపడినయీయాచారమునకు జీవముఁబోసిరి. బహుపత్నీత్వము తప్పను నభిప్రాయమప్పుడప్పుడే బోసులై తిష్టపాఁగినది. ఇంకను చతుర్వేదా

యణమునందు రాముని యొక పత్నీవ్రతమున కనవసరమయినంత ప్రాముఖ్యత యొసం గఁబడినది. తుట్టతుదకీయేకపత్నీవ్రతమే రాముని నవతారపురుషునిగాఁ జేసివైచినది. వైవాహికధర్మముచ్ఛస్థానమునలంకరించినది. కాని యనులోమవివాహములు నిరాఘాటముగా జరుగుచునే యున్నవి; ఒక్క వసిష్ఠుని వంశమును దీసికొని విచారించిన యెడల సత్యము బోధపడఁగలదు. వసిష్ఠుఁడు బ్రాహ్మణుఁడు; భార్య యరుంధతి మాల; కుమారుఁడు శక్తిమహాముని, [illegible] పుంగనూరు మాదిగ; శక్తిమహాముని కుమారుఁడు పరాశరుఁడు, భార్య బోయ; చాల బ్రాహ్మణ కుటుంబము లిట్టులున్నట్టే పొడఁగట్టుచున్నవి. కాని నేఁటి బ్రాహ్మణులు బ్రహ్మముఖమునుండి యూడిపడితిమను చున్నారు. వంశవృక్షమును బరిశీలించినయెడల నెక్కడనుండి యూడిపడినది తెలియఁగలదు. సాంఘిక దౌర్జన్యము మతము నొక మూలకుఁ బారఁద్రోలుటచే నాముష్మిక చింత రెండవదియైనదని చెప్ప సాహసించుచున్నాము. వారి పేరున, వీరి పేరున, వారిగా స్మృతులు వ్రాయుటప్పుడే యారంభమైనది. ఈ వ్రాతలకు ఫలముగా శ్రీరామచంద్రుఁడు "కృశాంగుఁ, నిరాహారుఁ శోణజటాచ్ఛటాధరు మహోగ్రాచారు నేకాగ్రతాపారీణాత్మ నధోముఖుఁ ధనిలశుంభత్పాండురశ్రీని దుఁ, దీక్షత్యాగపరు, జీరధారు, దివ్యతపస్స్వినుఁ" అయిన శంబుకుని శూద్రుఁడని యనుకంపాశూన్యుఁడై, కత్తికి బలియిచ్చెను. నేఁటివలె వరుఁడు వధువుకన్నను పెద్ద వాఁడుగానుండవలయుననునియమము లేదు; శ్రీరామచంద్రుఁడు సీతామహాదేవికన్నను జిన్నవాఁడు, "పదియేనేఁడుల బాలుఁడు" "కాకపక్షసంయుతుఁడు" అగు రాముఁడు తరుణవయస్క యగు సీతను పెండ్లియాడెను. పంజాబు క్షత్రియులయందిప్పటికి నిట్టి పెండ్లిండ్లు నగుచున్నవని చెప్పికొనరు. ఇట్టి వివాహ మొక్కటి మేమెఱుం గుదుము.

ఈకాలంబున నార్యులు రాజకీయవిషయంబులం దపారవైదగ్ధ్యంబును, కౌశల్యంబును గడించిరి. నయశాస్త్రము వ్రాయఁబడెను. తంత్రము విస్తరించెను; కౌటిల్యమును బ్రకటించియున్న సభీప్సితంబులఁ బొందుటకు వెనుదీయరైరి. ఋషులకుఁగూడ రాజ్యరక్షణాదుల పరమావశ్యకమయ్యెను. ప్రత్యేకవ్యక్తి నశించి యంతయును రాజునందు మూర్తీభవించెను. రాజు "నావిష్ణుఃపృథివీపతి" యయ్యెను. పాటలీపుత్రమున నార్యులు దేశభ్రమణంబుమాని పల్లెలం గట్టుకొనిరి. పల్లెలెల్లను బట్టణంబులుగా మారెను. ధర్మశాస్త్రములు తీర్చుకొని రాజులు ప్రజానురంజకముగా నేలుచుండిరి. భూమి వసి

మాతృకయగుటం జేసి; "అకృష్టపచ్యా ఇవసస్యసంపద" ప్రజలను సంతృప్తులను జేయుచుండెను. జారచోరభీతి లేక రాష్ట్రములు సర్వకల్యాణము, పచ్చతోరణములుగఁ జెలగుచుండెను.

సూర్యవంశమహారాజులయందు మిగుల మన్నింపఁబడుచుండెను. సూర్యవంశ్యులకు సాకేతము (అయోధ్య) రాజధాని; ఉత్తరహిందూస్థానమిట్టి స్థితియందుండ శ్రీరామచంద్రుఁడు సాకేతపుర సింహాసనాసీనుఁడయ్యెను. ప్రాచీనకాలంబున రాజులు దేవునిచే మతప్రచారంబునకుఁ బంపఁబడువారను విశ్వాసముండెను. ఇందుచే రాజ్యతంత్రమునందు మతసంబంధికులకు నపరిమితాధికారము చిక్కెను. దీనిఫలముగా వైదికులు మంత్రులైరి. ఇయ్యది యితరదేశచరిత్రములయందు నిస్సంశయముగాఁ జూడనగును. రోమకసామ్రాజ్యమున "పోపు"నకున్న నిరంకుశాధికారము విస్మయజనకము; చిరకాలముక్రిందట "ఇంగ్లీషు" రాజ్యమున మతసంబంధికుఁడయిన "ఛాన్సలరు" ముఖ్యమంత్రియగుటయేగాక యపరిమితాధికారము చెల్లించుకొనెను. ఈవిధముగ శ్రీరామచంద్రునకు మతగురువగు వశిష్ఠులు మంత్రులైరి. గురువెట్టివాఁడయినను గురుతరసామ్రాజ్యము శిష్యధర్మమునకు మించదనుట శ్రీరామచంద్రుఁడు వశిష్ఠునిచేతిలోఁ గీలుబొమ్మయయ్యెనని చెప్పసాహసించుచున్నాము. ప్రతిపక్షము బలహీనమయినకొలఁది బ్రాహ్మణులు భూదేవులయిరి. ఆర్యజాతివిజ్ఞానమునందు నీకాలము కృతయుగమని మాయభిప్రాయము. ఈవిషయమున మేము పూర్వమహాపురుషులనుండి భిన్నులమైతిమని యెఱుంగుడు. ఇప్పటినుండి యార్యజాతి పతనమారంభించి భారతయుద్ధమున ముగిసెను. ఇదియుఁగాక మనము జాగరూకులమై యార్యులచరిత్ర పరిశోధనబుద్ధితోఁ జదివిచూచిన, జాతియొక్క క్రమికమగు తాత్త్వికవృద్ధి (evolution) స్పష్టపడును. ఒకకాలమున వివాహము లేకుండ * పుంశ్చలియగుట హేయముగాకుండెను. ఇట్టిదిదోషదూషితము గాకుండుటకుగాను నమంత్రికమైన గాంధర్వవివాహమును పెక్కు దానినంగీకరించిరి. నేఁటికిని దక్షిణాపథమునందలి యడవిజాతులయందున్న వివాహములలోఁ బెక్కులు గాంధర్వవివాహములే. ఒకకాలమున సంతానప్రాప్తికై పెరభార్యను బెండ్లాడుట హేయము గాకుండెను, వేఱొక కాలమున బహుపత్నీత్వము నింద్యముగాకుండెను. కొంతకాలమున బహుభర్తృత్వము నింద్యముగాకుండెను. కాని విజ్ఞానము వివేకము హెచ్చినకొలఁది యీ యాచారములన్నియు నశించినవి. ఇది మన పెద్దలు [illegible]

* సత్యవతి మొదలగువారు

ద్రావిడులు వానరులు రాక్షసులనుమాటలచే నార్యులు దేవాంశసంభూతులను
మాటలుండుటచే [illegible] మానవులేయను నభిప్రాయమిప్పుడే మాసులెత్తెను.

ఇదానీంతనము. (రామాయణకాలానంతరము)

రామాయణానంతరము హనుమదాదులు సాకేతపురంబును బ్రవేశించుటంజేసి దక్షిణో
త్తర హిందూస్థానములకు రాకపోకలు హెచ్చె నార్యసంపర్కము వృద్ధియయ్యెను.
హనుమదాదులు జన్మభూమినివిడచి సాకేతపురంబుంజేరి ఋషులనాదములు వట్టియా
ర్యాత్మకసభ్యయందుం బాండిత్యము సంపాదించిరి. దక్షిణాపథము మ్లేచ్ఛభూమి
యనుమాటమఱచి ఋషులిచ్చటికిరా మొదలుపెట్టిరి. ద్రావిడులలోఁ గొంచెమొ,
గొప్పయో, జ్ఞానముకలవారు ఋషుల పరిచయముంగల్గించుకొని వారి యాచార
వ్యవహారములనుఁబట్టి [illegible] తమహీనస్థితిని నొప్పుకొనుచుం దదాచారము
లను స్వీకరింప మొదలిడిరి. ఇట్లు మొట్టమొదట తమజాతినింజెగడి యార్యనాగరి
కతకు దాసానుదాసులై లొంగినవారు బ్రాహ్మణులయిరని మాయాశయము. నేఁడు
మాలలలోఁ గొందఱు క్రొత్తమతము (అనఁగాఁ గ్రైస్తవమతము) పుచ్చుకొన్న యనంతరము
కొంతకాలము చీఁకటిలోనున్నారమనియుం దాము వెలుతురులోనికి వచ్చితిమనియు సర
సంప్రదాయములతో బోధించుట మనము కాంచుచునేయున్నాము. ఇటువలెయే యీ
రెండు స్థితులను [illegible] ఇప్పటికిని దాక్షిణాత్య బ్రాహ్మణులకును, నుత్తరదేశ బ్రా
హ్మణులకును [illegible] చూచిచూచుటతోడనే యెవ్వరెవ్వరో మనము
గుర్తింపవచ్చును. ఆర్యుల నాగరికతయవలంబించినను [illegible] యనార్యులతో సంబంధ
బాంధవ్యములు [illegible] సాంకర్యముకలిగెను. ఇందుచేతనే బ్రాహ్మ
ణులందరును [illegible] కనుపట్టుచుండును. ద్రావిడు
లుష్ణదేశవాసులగుటచే నలుపువారలు. ఆర్యులు శీతలదేశవాస్తవ్యులగుటచే శ్వేతాం
గులు. ఈవర్ణసమ్మిశ్రితమైన తెలుపునకు "బాపనవెల్లి" యను ప్రాకృతజనులు
నేఁడునువ్యవహరించుచుందురు.

ఈనడుమ [illegible] బ్రాహ్మణులార్యులతో [illegible] ద్రావి
డుల [illegible] సఫలీకృతమనోరథులైరి.
[illegible] కొన్నిసూత్రాలనాచారముల
ను [illegible] ప్రవచించిరి. [illegible] స్మృతి
[illegible] మొదలగు [illegible] యాచారములు
[illegible] వృద్ధిఁబొందినవి [illegible]
[illegible] ద్రావిడులు [illegible]

వృద్ధి యందున్నది. అందుచేతనే తెలుగుదేశమునందు గోమాంసము. [illegible] వీరి సేవలు [illegible] [illegible] కలంకమున్నయెడల [illegible] పశ్చిమతీరమందున్న "మాపిళ్లాలు" అరేబియా మహమ్మదీయులకన్నను, [illegible] గను, [illegible] యున్నారు ఆర్యమతమునుగాని, [illegible] వారలను [illegible] నిశ్చయముగా [illegible] (అనగా తెలుగు, అరవము మొదలగునవి) అనాగరికభాషలనవి [illegible] శ్రీరాగముచే సంస్కృత [illegible] దక్షిణాపథమునకు [illegible] [illegible] ద్రావిడబ్రాహ్మణులు [illegible] బ్రాహ్మణుల కన్నను సర్వసంస్కృత గీర్వాణభాషా పాండిత్యమును సంపాదింపగలిగిరి. [illegible] సంస్కృతము [illegible] సంస్కృతభాషా జ్ఞానముగలిగిన వీరికి తెలుగుభాష, [illegible] సంస్కృతభాషానభిజ్ఞులు మోటువారలు. [illegible] [illegible] తెలుగును నాగరిక జనోపయోగమునకు [illegible] భావములకు గోరిక పొడచూపినది. సంస్కృతశబ్ద [illegible] కొంచి మహామహుండు నన్నయ్య చెరియలికట్టు బద్దలుగొట్టి సంస్కృతపదజాలము [illegible]ని తెలుగుదేశముమీదికి విడచెను. విడచిన యనంతరము సంస్కృతశబ్దములను వ్రాయుటకు తెలుగు వర్ణసమామ్నాయము చాలక [illegible] [illegible]ర్చుటకు తెలుగ లిపికి "ఒత్తు" అక్షరములు చేర్పబడియెను [illegible] మేమి? తెలుగుదేశమంతయు [illegible], విస్మయమొందెను [illegible] [illegible] నన్నయ్య గంటముచేతబట్టి "ఆంధ్రశబ్దానుశాసనంబును" సంస్కృతంబున రచించెను. తెలుగు వ్యాకరణము సంస్కృతంబున రచింపబడెను. [illegible]మిదింత 'ఏమిచిత్రము'! ఈసిచ్చి యింతటితో ముగిసెనా? లేదు. [illegible] [illegible] కొంతకాలమువఱకు తెలుగు వ్యాకరణములు సంస్కృతమునందే వ్రాసిరి.

సనాతనధర్మమును సంపూర్ణముగా గ్రహింపజాలకపోయినను "[illegible] కమ్మ, [illegible] లేరమ్మ" గుడులను [illegible] సీతారాములను [illegible] [illegible]ముల గుడులు, గోపురములు కట్టించి ద్రావిడులు సంపూర్ణముగా హిందువుల

మైతిమని యూహించుచున్నాము. తమ సంఘమునందియు, తమ యింటియందుననే యాజ్యమునకు సిద్ధపడిన వారలు ''బ్రాహ్మణోముఖమాసీత్'' అను పదవిని బొందుటకుగాని కన్నగుట్ట మతికొన్ని, ద్రావిడాంధ్రశాఖ లార్యసమాజముతో నేకీ భవించుటకు సహాయభూమికఁ జూపమునినదేను. ఇగారు మొదటి వారలు కంసాలులు. వైదిక బ్రాహ్మణులఁ దలఁదన్ని ప్రతికూలమునైయుండ జాతే. సద్బ్రాహ్మణులమని తమ వాదించుచు ప్రాగితనామమును దగ్గిలించి ''విశ్వబ్రాహ్మణ'' యను నామస్మృతి నామమును వహించిరి. విద్యాభ్యాసముచేతను, దారిద్ర్యము చేతను వీరియభిజ్ఞము కొనసాగి మిక్కిలిగఁ జెలంగుచున్నారిము. మటియొక యాశాఖ దేవబ్రాహ్మణు లైరి. నీటినారలరి జూచి చేనేత లోనింకాక్రమము సొరసబోయెనని చెప్పి శేకత్తి కోమటు లాగ్రసంస్కారములను జెలిచి అయెక్కి బోసి దహతోపాలానుచుండిరి. కోమటిశబ్ద ములు కిరదొక్కి ''ఆర్యవైశ్యులు'' అను నామస్మరణ చేసికొన్నిఁ గూర్యులమ నుకొనుచుఁ కవుస్థిరిగారలకు పొలఁజూతుకొనుచరిక్కె పెద్దయాటలుకను పాదమూసి నది. అనుములు, మినుములు, పెసలు, పిప్పళ్ళు గోత్రములుగ జూచి కొందఱు సంస్కారప్రియులు కోమటిశబ్దమును ''ఆర్య వైశ్య'' చేసినయట్లుతీ గోత్రములు సాంకేతికములని చెప్పి యాంగీరస భరద్వాజ ప్రముఖ బ్రాహ్మణ గోత్రములను మార్చినైచికొని యార్యసంఘమునందుఁ జేరుటకు ముస్తిబయి కూరుచుండిరి. దీనినెత్తగుఁ బరిహాసమునకు వ్రాయుట లేదు సైపెచ్చు వీరి సహా త్కృష్ట గొనియాడుచుంటిమి. చారిత్రక విషయముగుటచే వ్రాయవలసినవార మైతిమి. ఉపనికిలోగను తెలుసు కమ్మవారికిఁగూడ సోకినట్లున్నది. వీరార్యక్షత్రి యులమనుకొనుచున్నారు. విస్తరభీతిచే నియమితము స్థాలీపులాక న్యాయమునఁ జర్చించి సంక్షిప్తీకరించవలసిన వారమైతిమి.

ఆంధ్రదేశమం దార్యద్రావిడ నాగరికతా సంఘట్టన స్థానముగుటచేఁ దెలుంగు జాతులలోఁ గొన్ని సంకరములని చెప్పవచ్చును. ఆర్యమతస్వీకారముఁ జేసి యార్య లమైతిమని యనుకొను నీనాటి ద్రావిడ జాతులను బరిశీలించినచో మావాక్యముల యందలి సత్యము మనస్సునకుఁ దట్టకపోదు. ఆరామద్రావిడులను, నంబిశంబరు లను, వైష్ణవ వైదిక నియోగులయందుఁ గొందఱేని నఱకిన్నట బ్రాహ్మణులను బరిశీలించిన యెడల జాతిసాంకర్యము బోధపడకమానదు. తెలనాటి పురాణగులను గోమటులను, గంసాలులను, జూచిన యెడల నార్యమత స్వీకరణము చేఁగల్గిన యార్య త్వము విస్పష్టముకాక మానదు.

ఆర్యబ్రాహ్మణుల నింకను మాంసభక్షణంబు వదలలేదు. వంగదేశ బ్రాహ్మణులు, నోఢ్రబ్రాహ్మణులు మత్స్యభుక్కులు; కనోజిబ్రాహ్మణులు, మహారాష్ట్రులయందు సారస్వతబ్రాహ్మణులు మాంసాహారులు; పంజాబీ బ్రాహ్మణులయందుఁ గొందఱు మాంసాహారులు. వీరందఱును బంచగౌడులలోనివారు. తెలుఁగుదేశమునందుఁ బూర్వకంసాలులయందు మాంసభక్షణంబు ముసుగులో నున్నయది. ఒకవేళ నిది యౌఢ్రదేశపు సహవాసదోషమేమో? ఆర్యద్రావిడ వర్ణవిభాగమీ దిగువున నుదహరించుచుంటిమి. పాఠకులు జాగరూకులై పరిశీలింతురుగాక.

ఆర్యులు.	తత్కర్మము.
1. బ్రాహ్మణులు:	భగవత్పూజావిధానము. (యజ్ఞయాగాదులు చేయుట చేయించుట)
2. క్షత్రియులు:-	పరిపాలన(చాతుర్వర్ణ్యధర్మములు సాంకర్యముఁ బొందకుండఁగా గాపాడుట)
3. వైశ్యులు:—	కృషివాణిజ్యగోపాలన (ఈమూఁడుజాతులు ద్విజులు)

4. శూద్రులు:— త్రైవర్ణికశుశ్రూష మతసాంఘికస్వత్వబహిష్కృతులు. వీరార్యులు కారు; పరాభూతులయిన ద్రావిడులు. కావుననే యార్యులకు సేవకులుగా గ్రహింపఁబడి సేవాధర్మము వీరికి విధింపఁబడెను. ఇంతియకాక త్రైవర్ణికులకు వర్ణసాంకర్యమునఁ బుట్టిన వారలుగూడ నిందుఁ జేర్పఁబడిరి.

ద్రావిడులు.

వర్ణవిభాగము.	తద్ధర్మము.
1. వెలమ, కమ్మ, రెడ్డి, కాపు:—	క్షత్రియధర్మము. అనఁగా శస్త్రజీవనము, పరిపాలనము; నేఁడు తెలుఁగుదేశమునందున్న జమీలే దీనికిసాక్ష్యము. వైశ్యధర్మములోఁ గొంతభాగము— కృషి, గోపాలనము.
2. గొల్ల, పల్లె, కమ్మరి, :—	బ్రాహ్మణధర్మము— అనఁగా దేవరల గుడులయందుఁ బూజారితనము.

3. కోమటి, బలిజ, సాలి, మొదలగు జాతులు. — వైశ్యధర్మములలో నొకభాగమైన వాణిజ్యము.

4. తెలగ, (కాపు) బోయ, చాకలి మొదలగు జాతులు:— సేవాధర్మము.

ఆర్యులయందలి వర్ణవిభాగమునందు బ్రాహ్మణులు ప్రథమస్థానమలంకరించి తక్కితరజాతులకు బోధలుగానుండి యన్నివిధములగు హక్కుల ననుభవించుచున్నారు. బ్రాహ్మణపాదోదకము పాపహరమనియు, బ్రాహ్మణ భుక్తశేషము మోక్షదాయకమనియు, నభిప్రాయముం గల్గించిరి. క్షత్రియులు రెండవస్థానమును, వైశ్యులు మూడవస్థానమును, నాక్రమించుకొని యున్నారు. వీరందఱుద్విజులు. ఈ షడ్భేదముతో వీరికి సమానస్వత్వములు గలవు. స్వజాతివారు కాకపోవుటచే శూద్రులనంబడువారు కొంచెమించుమించుగా బానిసలుగనే యున్నారు. వీరికున్న హక్కులు నామమాత్రములు.

ద్రావిడవర్ణవివక్షతయందు శస్త్రజీవులయిన వెలమ కమ్మ మొదలగు వారగ్రస్థానమును, వాణిజ్యజీవులగు కోమటులు మొదలగువారు రెండవస్థానమును, గొల్ల, కమ్మరి మొదలగు బ్రాహ్మణధర్మాశ్రయులు మూడవస్థానమును బోయ మొదలగు సేవాధర్మపరులు నాలుగవస్థానమును గైకొని యుం[డిరి]. ఈవర్ణవివక్షత కొందఱికి విస్మయజనకము గావచ్చును. కోమటులను వెలమ కమ్మవారి తరువాత విడిచితిమని యార్యవర్ణవిభాగ మెఱింగినవారనవచ్చును. అట్టిదేశము ద్రావిడదేశమగుట. కాన నట్టిదేశంబునందున్న యాచార వ్యవహారములను బట్టియే వర్ణవిభాగమును నిర్ణయింపవలసి యుండును. ఆ దేశంబున వెలమ కమ్మవారలు కోమటులయందెక్కడ బుడిసలి పరమయినను ద్రావిడ. ద్రావిడవర్ణవిభాగంబును పరికించినయంతట వెలమ కమ్మవారలు క్షత్రియులమనియుం గోమటులార్యవైశ్యులమనియుం జెప్పకొనుటకుం గలహేతువు సులభకవేద్యము, వైశ్యధర్మములలో నొకటియగు వాణిజ్యమును బూనిన కోమటులు వైశ్యులమనియు క్షత్రియధర్మమయిన శస్త్రజీవనము దాల్చుటచే వెలమ కమ్మవారలు క్షత్రియులమనియు ననుకొనం బోదంగిరి. ఇంతియ కాని యేపరశురామునితో చేరి పరశురాముని మగనితో కొంచి బెగ్గలి యచ్చటున్న జంగములను ద్రుంచిన వీరు బాపనిజూచినయంత మాత్రముననే మగవీరమునుడించి మూలముడుగునంతటి భీరువులు కారు. విక్రమార్కస్తంభమున దిక్తటముల భీతులు ధరించిన వీరు ద్రావి

ణునికి భయపడి యుపనయనాది సంస్కారములను వదలి శూద్రులైపోయిరనుట కన్నఁ బరిహాసమేమి కావలయును? అట్టివారి సంతానమని చెప్పుకొనుటకయిన సిబ్బితిలేదా? ఆర్యులకు యజ్ఞోపవీతధారణము మతసంబంధమైన కార్యము. వీరియాచార వ్యవహారముల నవలంబించిన దక్షిణాపథమునందున్న బ్రాహ్మణులు, విశ్వబ్రాహ్మణులు, రాజులు, వైశ్యులు, బట్రాజులు సాలీలు మొదలగు జాతులప్పు డప్పుడు జంధ్యమును మెడను దగిలించుకొనినవి. నేఁడు కమ్మవారునిటులే యజ్ఞోపవీతధారులగు చున్నారు.

లంకాద్వీపము.

రామాయణప్రకారము లంకాద్వీపము హిందూదేశమునకు శతయోజనదూర మందున్నది. యోజనమనగా నేమి? భాస్కర రామాయణమునందు "యోజన" శబ్దము "ఆమడ"గా భాషాంతరీకరింపఁబడినది. ఈయామడ పెన్నేరుకోసులు, పెన్నేరుగానున్నది. తుదకుఁ గొందఱెనిమిది మైళ్ళన్నరగా సిద్ధాంతీకరించినారు. దీనిం బట్టిచూడ లంకాద్వీపము హిందూదేశమునకు నెనిమిదివందల యేఁబదిమైళ్ళ దూరమునందుండవలయును. కాని యట్లులేక యిరువదిమూఁడు మైళ్ళన్నరలోనున్నది. ఈతారతమ్యమును సమర్థించుటెట్లు? యోజన శబ్దమునకు వేరేమయిన నర్థమున్నదేమో తెలిసికొనవలసియున్నది. మహాపండితులను గొందఱి నడిగి యుంటిమి కాని వారుచెప్పిన యర్థములయందొక్కటియు సరిపోవక పోవుటచే నామడయను నర్థమే సమంజసమని నిర్ధారింపవలసిన వారమైతిమి. ఇంకెట్లు దీనిని సమర్థించుట? వాల్మీకి మహాముని దక్షిణాపథమెఱుంగని వాఁడగుటచే, వారివలన, వీరివలనవిని పొరపడియుండునని చెప్పి రామభక్తులకుఁ గోపము రగుల్పవలసివచ్చినందులకు మిగులఁ జింతించుచుంటిమి. కడుఁగడుఁ బూర్వకాలమున లంకాద్వీపమునకును హిందూదేశమునకును మెట్టదారియొకటుండి దాని మూలమున దక్షిణదేశ పశువులు పుల్లరిమేతకై లంకకుఁబోవుచుండెననుటకుఁ బెక్కు దృష్టాంతములుకలవు. రామాయణకాలము నాఁటికి సంతతసముద్రోత్తుంగతరంగసంఘట్టితంబగుటచే సింహళమును, నీదేశమును గల్పుచున్న మెట్టదారియందు గండ్లుపడియుండెను. నలుఁడను ద్రావిడశిల్పి వానరుల సాహాయ్యమునను, శ్రీరామచంద్రుని యాజ్ఞచేతను గండశిలలచేనీగండ్లనే పూడ్చిదారిని బలపఱచి దృఢముగాఁ జేసెను. ఇదియే సేతువని జగత్ప్రఖ్యాతిఁగాంచెను. రామాయణమున నీకథను వాల్మీకి మహాముని కుంచెకోలతోఁ బెక్కురంగులు వైచెను.

నేఁడు నిలుఁడువేసిన రాళ్ళు, రప్పలు కొట్టికొనిపోవుటయే కాక, కడలతాకుచే మిగిలిన కట్టకూడఁ గొట్టుకొనిపోయి సముద్రవిూఁదలావలికిఁ బొరలిపోవుచున్నది. పొరలిపోవుచున్నది సుమీ. పెద్దపెద్ద నావలు నిరపాయముగా నీమార్గమునఁ బోవఁజాలవు.

శ్రీమద్రామాయణమునం జెప్పఁబడినసువేలము త్రికూటము సుమనఃకూటము లంకాద్వీపమున నేఁటికిని నిలిచియుండి రామక్షేత్రయాత్రను వేనోళ్ళఁజాటుచున్నయవి.

యక్ష నాగ లోకము లేవి?

యక్షశబ్దము సంస్కృతము, దీనికిఁ బ్రాకృతము "ఎక్కులు" తద్భవము (తెలుఁగు) జక్కులు. సింహళద్వీపమునందు వాడుకలోనున్న భాష పాళీ. ఇది ప్రాకృతభాష. కాన సింహళమునందు యక్షులు, "ఎక్కుల"నియుఁ దెలుఁగు దేశమునందు జక్కులనియుఁ బిలువఁబడుచున్నారు. సింహళదేశముయొక్క యాదిమ వాసులు "ఎక్కుల"ని చరిత్రలు విస్పష్టముగాఁ జెప్పుచున్నవి. రావణుఁడు లంకాద్వీపముఁ బ్రవేశించి ధామ్మియుద్ధమున యక్షరాజయిన కుబేరునోడించి యుత్తర దిక్కునకు సనగా మలయాలమునకుఁ దోలకమున్ను లంకాద్వీపము యక్షలోకముగా వ్యవహరింపఁబడుచుండెను. భారతమున సమయవిరుద్ధముగా ధర్మజ ద్రౌపదీమందిర ప్రవేశముఁజేయుటచే భూప్రదక్షిణముఁ జేయవలసివచ్చిన విజయుఁడు (అర్జునుఁడు) ప్రభాసతీర్థమున నులూచియను "పాపజనరాలి"చేఁ గొనిపోఁబడెననియు నటనులూచిన వరించి యిరావంతుఁడను కుమారుని బడసెననియు మనమెఱుంగుదుము. ఈ కథనే సింహళద్వీపచరిత్రలు మఱియొకవిధముగాఁ జెప్పుచున్నవి. విజయుఁడను నుత్తరహిందుస్థాన వాస్తవ్యుఁడు సహచరులతో కొంతసరస్తీరమునందుండఁగు వేణియను నొకయక్షిణి విజయసహచరులను మోసగించుకొనిపోవ నెటులో సాధించి విజయుఁడు కువేణినిబట్టుకొని చంపఁబోవఁ దన్నుఁ దెంగ్గాడిన సహచరులనిత్తునని చెప్పఁగాఁ దెంగ్గాడి యసంగరము యక్షలోకమునంతయు జయించి రాజ్యమేలెనని యు, సింపతులకు నొకకుమారుఁడు, కొమార్తెయుఁ గల్గిరనియు సింహళద్వీప చరిత్రకారులు చెప్పుచున్నారు. ఇచ్చట హిందూదేశచరిత్రకారులు యక్షనాగలోకములను గలగూరగంపఁజేసిరని మేమభిప్రాయపడుచుంటిమి. దీనికిఁ దగుకారణము కూడఁగలదు. సింహళద్వీపముయొక్క యుత్తరభాగమును నాగద్వీపమనియు, నా

గులను నాగజాతివారచట వాసముఁజేయుచుండిరనియు సింహళద్వీపవాస్తవ్యులనలసిం హళీయులన్నది. నేఁడు మలయాళదేశమునందున్న "నాయరు" అను జాతివారచటనుండి వలసపోయిరనియు, వారలే నాగులైరనియుఁ గొందఱు వాదించుచున్నారు. ఈయిరు తెగలయందాచారసామ్యముకలదు. ఈభేదము బాగుగా గుర్తింపంగని మన గ్రంథకర్తలు మనము "ఇంగ్లీషు" వారినిబ్రాహ్మణులనుచున్నటే యక్షులనునాగులనుజేసియుందురని తలపోయుచున్నాము. ఈ యక్షులిప్పటికి సిలంకాద్వీపమునఁగలారు. నాగరికతలేని యాటవికులు. వీరలను మేముచూచితిమి. మన కోయ, చెంచు వాండ్రకన్నను హీనస్థితియందున్నారు. వీరలనిప్పుడు "ఎద్దులనియు, ఎడ్డిమనుష్యుల నియు బిల్చుచుందురు. ఈరెండు శబ్దములును యక్షశబ్దభవములు మనదేశమునందున్న జక్కులు వీరికిసంబంధించినవారేమో చూడవలసియున్నది. వివాహము లేకుం డుటను, బహుభర్తృత్వకల్పితముండుటనుబట్టి చూడవలెనంక నిజమగునేమో! యక్షులు వివాహమెఱుంగరు. ఇప్పుడు నాగలోకము అగ్రాద్వీపోత్తరభూమియనియు యక్ష లోకము లంకయనియుఁ దెల్లమగుచున్నది. ఈయంశమును విపులముగాఁ జర్చించి పెక్కు దృష్టాంతములు చూపింపవలయునని మనంబున్నను విస్తరభీతి ముమ్ముందులకుఁ జొరనీకున్నది.

రాక్షసులు. రావణుఁడు

వీరార్యులకుఁ బ్రత్యర్థులు; తమ జన్మభూమియగు సింధూదేశమును నార్యులుప్రవేశించి, యాక్రమించుకొనుటఁజూచి సహింపఁజాలక వారలను దరిమి వేయుటకు వివిధప్రయత్నములుచేసి విఫలీకృతమనోరథులై, విజితులయిరి. వీరు వీర శైవులు. వీర శైవులకు జీవహింస సాంప్రదాయ విరుద్ధము. హింసా పరిపూర్ణములగు యజ్ఞయాగాదులను వీరందుచేతనే మాన్పించుచుండిరి. అందు రావణుడత్యంత శైవభక్తుఁడగుటంజేసి యీయాచారమును యాచరణములోనికిం దెచ్చెను. అందుచేతనే జగత్కంటకుఁడని రామాయణముచేఁ జెప్పించిరి. రావణుఁడే పశువధమాన్పుటకుఁగాను భక్తప్రపత్తిపరవశయగు తాటకిని దండకారణ్యమునకుంచెను. ఈతాటకి దండకారణ్యమున విశ్వామిత్ర యజ్ఞకారిణియగుటయు శ్రీరామచంద్రుఁడు దునుమాడుటయు మన మెఱుంగుదుము. తాటకి ప్రపత్తిసంపన్న తిరువడి ముమ్మూరునందు నీమెకు నింకను దేవాలయమున్నది. ప్రభాతముననే లేచి వనవాటికరిగి, సహస్రమితపుష్పావచయముఁగావించి, శివసన్నిధిని నొకమా గూర్చి శివునికర్పించుట యీమెయాచారము. శివుఁడీమెభక్తి పరీక్షింపనెంచి

మాలికాసత్కారముఁ జేయునప్పుడు సర్వవిష జంతువిషముగా వించెను, భగవద్ధ్యానము నలీనమయిన యామెను నిబాధ యేమియుఁ జేయనేరదయ్యె. పూసందఁగుచ్చి శివుని మెడలో వైవ లేకపోయినప్పుడు శివుఁడింకను బరీక్షింపనెంచి యామెను నగ్నను గాఁ జేసెను భక్తిపరవశయై యున్న యామె దీనిచే నొకింతయుఁ జలించి చేతనున్న పూసదండను వడిలనొల్లక సంకుచితదేహయై మాలికాసమర్పణము గావింపనెంచుటలిలకించి శివుఁ డామె కోర్కెదీర్చి మెడను మునుపటిగా పుష్పమాల మెడను వైచెను. ఈకథను దెల్పు నొక పురాతనదేవాలయమిప్పటికిని తిరువడము దగ్గరనున్నది. తాటకి, అనగా— రటక్ — అఘట అనగా శైవధర్మవిరుద్ధమైన జీవహింసనాపుట = జీవహింస నాపునది కొనఁ దాటకియయ్యెను. రామాయణముకూడ నీమెను యక్షిణియనియు, యజ్ఞవిధ్వం కారిణియనియుఁ జెప్పుచున్నది. ద్రావిడభక్తుఁడొకఁడు భగవద్ధ్యానముఁ జేయుచు కూర్చుండియుండఁగా, తాటకికి నలవడినభక్తి నాకెన్నఁడిత్తువు అందనుక నాకుముక్తి కలు గదని వేడెనట. శూర్పణఖ జీవసమాధినిబొందెనని ద్రావిడచరిత్ర చెప్పుచున్నది.

రావణుఁడీతఁడు దక్షిణదేశములనుండి సింహళముపై దండెత్తి కుబేరుని మలయాలమునకుఁ దరిమి లంకనాక్రమించుకొని రాజధానిఁ జేసికొనియె. ఇతఁడు మహా బలపరాక్రమసంపన్నుఁడు, అధిక సౌందర్యవంతుఁడు, మిగుల ధీశాలి, అసమాన శైవ భక్తిప్రపూర్ణుఁడు, ధర్మప్రభువు పాలకుఁడా యీవిశేషణములు నికాశ్చర్యమును బుట్టింపవచ్చును మావాక్యములాకర్షించిన నయ్యది పోఁగలదు. బలపరాక్రమ సంప న్నుఁడగుట రామాయణముఁ జదివినవారికెల్లఁ దెలిసియేయుండును. సౌందర్య వంతుఁడనుటకు సుందరకాండములోఁ బ్రథమసందర్శనమున రావణుంగూర్చి హను మంతుఁడు తలపోసిన తలపోతలె తార్కాణము.

వేదముల గద్యకావ్యముగా నున్నయప్పుడు ఛేదించి యిదానింతములు దగ్గవేయుటకుఁ దారిఁజూపె. ఇదియె నేఁటికిని రావణభట్టీయమను పేరున నున్నది. ధీశాలియేకాక బ్రహ్మజ్ఞాని. ఇందుచేతనే రావణవధానంతరము రాముని బ్రహ్మహత్యా మహాపాతకము పీడించినది. ఇదియుఁగాక యితఁడు నవ కోటి శివాలయార్చకుఁడు. మలయాలమున నున్న గుడి గోపురములితఁడు ధర్మప్రభు వని వేనోళ్ళఁ బలుకుచున్నవి. ఇన్నియుం బిసుగణములు, ముగ్గురము ఉన్నవి లేనివి కల్పించి విసుగు, విరామము లేకుండ నేఁటికిని ప్రబలుచుండఁగనుండ ప్రతిపక్షరచిత మయిన రామాయణము లోకమునకు వెల్లడించుచునే యున్నది.

XXIII

రామాయణయుద్ధ మెప్పుడు జరిగినది?

మన పౌరాణికకవులు మున్నగువారు, సార్వభౌములకు, ఋషిసత్తములకు దీర్ఘాయువునిచ్చుటయందు దానకర్ణులైరి. ఇంత యుదారస్వభావము మఱియేయితర దేశకవులయందునుఁ గన్పట్టదు. సూర్యవంశ్యులగు రాజులకు వేలకొలఁది సంవత్సరము లుదానముఁజేసిరి. వసిష్ఠాదులగు ఋషులకు బ్రహ్మాయువే యొసంగిరి. ఇంతటితోఁ దనివిసనక విభీషణ హనుమత్ప్రభృతులకు రామనామమీలోకమునఁ బ్రవర్తించిన యంతకాలము జీవింపుఁడని వరంబిచ్చిరి. వరంబిచ్చుట యొకయెత్తు. అది చెల్లుట మఱియొకయెత్తుకదా. ఇప్పటికిని విభీషణుఁడు పర్వదినంబుల రామలింగేశ్వర స్వామినిఁ బూజించి పోవుచునేయుండునఁట. కాని మనయదృష్టహీనమ్మునఁ గన్నులుండియుఁ గాంచలేకున్నాము.

ప్రాచీనులు కాలమును నాలుగు యుగములుగా విభజించిరి. అందు మొదటి యుగమయిన కృతయుగమునకు 1728000 సంవత్సరములును రెండవ యుగమయిన త్రేతకు 1296000 వర్షములును, మూఁడవ యుగమయిన ద్వాపరమునకు 864000 హాయనములును, నాలవ యుగమగు కలియుగమునకు 432000 యేండ్లును నొసఁగిరి. శ్రీరామచంద్రుఁడిందు రెండవయుగమయిన త్రేతాయుగ మహాపురుషుఁడు. త్రేతాయుగము కడపట శ్రీరామచంద్రుఁడు రాజ్యమేలెనని తలఁచినను, నప్పటికి రమారమి 869000 క్రిందట నున్నాఁడని స్పష్టపడఁగలదు. అనేక కారణములచే నియ్యది యసంభవముగాఁ గన్పట్టుచున్నది. పాఠకుఁడా! యాశ్చర్యములగు గ్రంథము లనుకరించి ప్రజ్ఞావిశేషము జూపించుటకు యత్నించుచున్నారమని భ్రమపడకుఁడు. ఋషిభక్తియందు మే మెవ్వరికిని దీసిపోము. కాని బహుళగ్రంథావలోకనమునఁ గ్రోడీకరించిన కొన్నిసంగతులను నీకు నివేదింతుము. గ్రాహ్యములయిన గ్రహింపుము. అగ్రాహ్యంబులని తోఁచినఁ ద్రోసిపుచ్చుము. ఇంతియే మేము గోరునది.

భారతయుద్ధము ద్వాపరాంతమునఁ బ్రవర్తిల్లెనని హిందువులెల్లరు నంగీకరింతురని నమ్మెదము. భారతపురుషులు రామాయణవీరులను జూచుట సంభవించినచో నీరెండు యుద్ధముల మధ్యనున్న కాలము లక్షలకొలఁది సంవత్సరములు గాక యత్యల్పము యుండవలయునని ప్రాజ్ఞులగు విమర్శకులకుఁ దోఁచకపోదు. ఇప్పుడు భారత రామాయణ పురుషులకుఁ గల్గిన సందర్శనసంబంధములఁ గొన్నింటి నిట నుదాహరించుచున్నాము.

కౌంతేయమధ్యముండును నపారభుజబల సంపన్నుఁడయిన భీముని కరస్పర్శావాసంబున నాంజనేయ సందర్శనంబులభించె. భాగవతంబున ద్వివిదుఁడను వానరుని బలరాముఁడు సంహరించెను. అమృతభక్షకులను, సుగ్రీవుని మామలునై రామరావణ యుద్ధమున నద్వితీయ పౌరుషంబుఁజూపిన మైందద్వివిదులలో ద్వివిదుఁడితఁడే. భాగవతంబునఁ గృష్ణభగవానుఁడు వానరులయందెల్ల మిగులవృద్ధుఁడగు జాంబవంతుని నోడించి తత్పుత్రిఁ బెండ్లాడుట మనమెఱుఁగుదుము. సీతామహాదేవి జనకుఁడయిన విదేహులరాయొద్ద బలరాముఁడు అస్త్రవిద్యనభ్యసించెను. శ్రీరామచంద్రుని సమకాలికుఁడయిన పరశురామునకును, భారతప్రసిద్ధ పితామహుఁడయిన భీష్మునకును నెక్కటి కయ్యముసంభవించెను. రాజసూయాధ్వర సమయమందున నకులునకు విభీషణుఁడు కానుకలిచ్చెను. రామాయణ కృతికర్తయగు వాల్మీకిప్రియశిష్యుండైన భరద్వాజుని కుమారుడయిన ద్రోణుఁడు కురుపాండవులకు ధనురాచార్యుండయ్యెను. రామాయణ భారత పురుషుల పరస్పర సందర్శనముచే నీయుద్ధద్వయమునకు మధ్యనున్న కాలమత్యల్పమని యూహింపనగునుగాని రామాయణయుద్ధకాల నిర్ణయము చేయుటకు మాత్రమయితి కాదు. కాని భారతయుద్ధము మూఁడు నాల్గు వేలసంవత్సరములకు బూర్వము జరిగియుండునని కొందరి చారిత్రకులభిప్రాయపడుచున్నారు. ఇంతయు కాని రామాయణమునకున్న యేయితరయాధారములు కాలనిర్ణయమున కనుపూలబడవు. ప్రతిపక్షి దేశమయిన సింహళమున నేమయిన నాధారములు దొరకునేమో చూడవలయును. సింహళ ద్వీపవాస్తవ్యులు హిందువులకన్న నెక్కువ జాగరూకతతోఁ దమదేశచరిత్రను వ్రాసియుంచిరి. సింహళద్వీప చరిత్రయగు "రాజావళీ" యను గ్రంథమునందు బుద్ధదేవుఁడు తనసత్య సందేశమును లోకమునకు వెలిబుచ్చుటకుఁ బూర్వము 2000 సం॥ నాఁడు రాముఁడను నుత్తర హిందూస్థాన వాస్తవ్యుఁడు సింహళముపై దండెత్తి జయించెనని చెప్పంబడియున్నది. అనఁగా సుమారు నాల్గువేల సంవత్సరములకుమించినదియయ్యెడి రామాయణ భారతయుద్ధములమధ్యకాలము నత్యల్పము చేయుటచే విశ్వసనీయముగానున్నది. ఇంతకన్నను బలవత్తరమయిన కారణములు గోచరించువఱకు నీకాలనిర్ణయమే సమంజసమని తోఁచుచున్నది. నాల్గువేల సంవత్సరములన్న సామాన్యముకాదు. వాచకులారా యింతవఱకే యతిదీర్ఘమయిన పీఠికను తెలుఁగుదేశమునకు సంబంధించిన యొకటిరెండు సంగతులు ముచ్చటించి ముగించెదను. శ్రీరామచంద్రుఁడు తెలుఁగుదేశమునకు వచ్చెననియు, భద్రాద్రికడనున్న పర్ణ

శాల రాముని పర్ణశాలయనియు, ముష్టిగుండము, సీతామహాదేవి స్నానముఁజేసిన గుండమనియు నాంధ్రులకు మిగులనమ్మకమున్నది. ఇది కేవలము చరిత్రవిరుద్ధము. దశరథునిచే వర్జింపఁబడినవాఁడై శ్రీరామచంద్రుఁడు గంగానదినుత్తరించి దక్షిణాభిముఖుఁడై బొంబాయిరాజధానిఁ జొచ్చి, నాసికయందు శూర్పణఖా నాసికాచ్ఛేదనం బాచరించి పదంపడి రావణాపహృతభార్యుఁడై, బళ్ళారియందు సుగ్రీవుని చెలిమిఁజేసి యచ్చటినుండి దక్షిణాభిముఖుండుగా బయలుదేరి లంకఁబ్రవేశించి రావణ సంహారంబుగావించెను. ఇంతియకాని భద్రాద్రికి రానులేదు, ఇచ్చటికి నావశ్యకత యును లేదు. పర్ణశాలయు ముష్టిగుండమును రామునకు నేమాత్రమును సంబంధించినవి కావు. ముష్టిగుండము సీతామహాదేవి స్నానమాచరించుటకు సృష్టింపఁబడినదికాదు. ఇట్టివి పెక్కుదేశములయందుఁగలవు. Iceland అనుద్వీపమునందు నాకాశములోనికి నెగయుచుండు తప్తోదకముగల ముష్టిగుండములు పెక్కులుగలవు. ఇంతియేల? మనహిందూదేశమునందే బరోడారాష్ట్రమునందున్న యునాగేయను గ్రామమునందు ముష్టిగుండములు కలవు. ఇవన్నియుఁ బ్రాకృతజనంబులను లోఁబఱచుకొనుటకుఁ బన్నినతంత్రములు. పాఠకులారా! అభిప్రాయభేదములను బొటనంతురని చెప్పి నిర్భయముగా మాయభిప్రాయములన్నిటి మీకు నివేదించితిమి పొరపాటులున్నయెడల నెఱుఁగఁజేసిన యుక్తమయినచో దిద్దుకొనుటకేమియు నభ్యంతరము లేదు. ఒక్కరయినను నీగ్రంథమును సాంతముగాఁ బరిశీలనబుద్ధితోఁ జదివినయెడల మాశ్రమ వ్యర్థము కాలేదని తలంతుము.

సింహళద్వీపచరిత్రయగు రాజావళియను మిగుల పురాతనగ్రంథమీవిధముగా వాకొనుచున్నది. "బుద్ధదేవుఁడు తనసత్యసందేశమును లోకమునకుఁ దెలియఁజేయుటకుఁబూర్వము 1844 వత్సరములక్రిందట శ్రీరామచంద్రుఁడు సింహళముపై దండెత్తెను" బుద్ధదేవుఁడు క్రీస్తుపుట్టుకకుఁబూర్వము 526 సంవత్సరములక్రిందట తనసందేశమును భారతలోకమునకు బోధించెను. అనఁగా క్రీస్తుపుట్టుకకుఁబూర్వము 2370 వర్షములక్రిందట శ్రీరామచంద్రుఁడు సింహళముపై దండెత్తెను. అననేఁటికి (2370 + 1922) 4292 సంవత్సరములనాఁడు లంకాపట్టణజైత్ర యాత్ర సంభవించెను.

నాటకవిషయము.


శంబూకవధ సుపరిత్యక్తాసక్తి ప్రేరితముకాదనియు, రాజనీతి ప్రేరితమనియు నుత్తరరామాయణముఁ జదివినవారికెల్ల బోధపడకమానదు. ఈవిషయమందలి మా యభిప్రాయములను నీనాటకమున జూపియుండుటంజేసి యిచ్చట వెండియుఁ జెప్పుట యనవసరము. ఈనాటకమునఁ గథానాయిక లేదు. అనవసరముగను, సంబంధములేని కథానాయికనుగొనితెచ్చి వృథా నాటకమును బెంచుటకన్న వదలివేయుట యుత్తమ మనితలంచి యిట్లొనరించితిమి. ఇయ్యది నూతనమార్గముకాదు; సంస్కృతనాట

కావున మూలగ్రంథానుసరణము గష్టసాధ్యము లేదు. నాటకప్రదర్శనమునందు నను ష్ఠేకొన్ని గ్రంథములు పఠించి లోకంబులు పుట్టిన యభిప్రాయముతో యున్నను మమ్ము బాధించుచున్నది. పద్యములయందలి గణ యతి ప్రాసలు లెక్కించకున్నను గొంతవరకుఁ బ్రతిబంధకములని యెల్లరు నొప్పుకొనదగినదియే కాని సముచిత సుప్రయో గమున భావప్రకటనముఁ గావించునపుడు గొన్నియెడల నవి పుష్టిగల్గును. అట్టిచో వచనమునకన్నఁ బద్యమునందు నెక్కువభావప్రకటనమునకు నవకాశముగలదన్న వాదమాదరణీయము గాదు. కాని పద్యనాటకములయందు సంగీతము ముఖ్యాం గముగుటఁ జేసి, యయ్యది ప్రేక్షకులభావానుగతులను గొంతవరకు లోఁబఱచుకొని రసో దయమును గావించును. అయినను గద్యనాటకములయందు నభినయవిశేషముచేత స్వరగతిచేతను సరసోదయమునే కల్పింపవచ్చును. పద్యంబునకన్న గద్యంబు ప్రా కృతజనులకు సులభగ్రాహ్యంబు గానుండును. కాని సంగీతనాటకంబులున్నను, లేకున్నను, వచననాటకంబులుమాత్ర మత్యావశ్యకము. నేఁటి పద్యనాటకప్ర దర్శనముం జూచి పలవరించి, యానందించి వచననాటకములయందట్టి భావప్రకట నము సాధ్యమగునాయని తలంచుట వెఱ్ఱి. నేఁడు బెర్నార్డుషా వచననాటకములం జూచి మెచ్చనివారెవ్వరు? ఈమహాకవి నాటకముల ప్రదర్శనము గాంచు భాగ్య ము మాకుఁ గల్గినది. ఒక్కొక్క సంవత్సరమున మేము తన్మయత్వముం బొందిన కంటె నెక్కువ జరుగుచున్నది ప్రదర్శనమును మాటిమాటికి చూచితిమి. ఈ మహాకవి రసోచితపద్ధతిప్ర యోగ నైపుణ్యమటులుండఁజూచి, యట్టి తన్మయత్వదశను గల్గించిన పద్ధతియేదో యనుసంగతి విచారింపవలసినది. దీనికిం గారణములు పెక్కులుగలవు. అయినను ముఖ్యకారణ ములఁ గొన్నిఁటి నిట నిచ్చుచుంటిమి. ఇందు మొదటిది అభినయము. అభినయమనఁగాఁ జేతులు కాళ్లు కదల్చుటయేకాక, పలుకుచున్న మాటలచే వ్యక్తీకరింపఁబడు నవస్థానుకూలమగు ముఖలక్షణకల్పనకూడనగును. ముఖలక్షణముతోపాటు కంఠస్వ రము మార్పు జెందవలయును. ఇవన్నియు మరల పాత్రోచితముగా మారుచుండ వలయును. అప్పుడే పాత్ర ప్రేక్షకులను నమాకర్షించి, రసోత్పత్తి కల్గించును. మహా రాణికిని, సామాన్యస్త్రీకిని నొక్కవిధమగు నాపద సంభవించినను నిరువురు నొకవిధ ముగా శోకింపరు. మహారాణి గుమిలి గుమిలి పనవును, సామాన్యయోష గొంతెత్తి బా వురుమని యేడ్చును. ఈభేదము సహజము కాదని యొకరభిప్రాయపడుచున్నారు. వారితో మేమేకీభవింపకపోవుటయే కాక యింకఁ బ్రాపంచికజ్ఞానము గడియించి కొనిన నట్టియభిప్రాయమును మార్చుకొందురని నమ్ముచున్నాము.

పాఠకులారా! దీర్ఘమగు పీఠికనువ్రాసి విసుగుఁగొల్పితిమేమో, మేము వెలి బుచ్చిన యభిప్రాయములయందు నేమేని పొరపాటులున్న నవి తెలియఁజేసినయెడల వందనపూర్వకముగా సవరించుకొనుటయే కాక, ద్వితీయ ముద్రణభాగ్యము లభించిన యెడల సవరించుకొనియెదము, కాని మాత్సర్యగ్రస్తులై యెత్తిపొడుపులను దువ్వారి మూఢులను ఉపేక్షించెదము.

శంబూకవధ

(ఉత్తరరామచరిత్ర)



ప్రథమాంకము.

—:0:—

(పథశ్రమమున నంగదుఁడు ప్రవేశించును.)

అం—అబ్బబ్బా! ఎక్కడ కిష్కింధాపురము? ఎక్కడ సాకేతపురము? తుంగభద్రానదినుండి సరయూనదికి రావలయును. వెఱ్ఱికి వేయి విధములన్నట్లు నేనీ కాలినడకను రాఁబూనుటేల? గాంధర్వ విద్యచే నాకాశగమనంబున రాక తప్పుటేల? ఈ యార్యుల జనపదములఁజూచి యానందింపవలసినది యేమున్నది? వీరి యాచారవ్యవహారములనుజూచి నేర్చికొనవలసినది యేమున్నది! పర్వతసానువులఁ, బచ్చికపట్టులఁ, జెట్లతోపుల నడిమినున్న మా పల్లెలే కన్నుల పండువుగ ముద్దులు మూటఁగట్టుచుండును. ఈ యార్యుల పేరు గొప్పయేగాని పరీక్షించిన కొలంది యేదియో సామెత జ్ఞాపకమునకు వచ్చుచున్నది! (విచారించి) అవురా! యెంతమంచివాఁడైననేమి? జాత్యభిమానము వీడదుకదా! కొలఁది దినములనుండి మాయం "దపనమ్మకము" గూడఁ గల్గినట్లున్నది. కారణమో? మేము తమజాతివారము కామనియా? మేలు! ఏవియో మాయమాటలు చెప్పి, కిష్కింధానగరవానరసామ్రా

జ్యమునకు గుండెయు, మా నమ్మిన బంటును, నగు హనుమన్నను సాకేతపురమునఁ గట్టివైచెను. ఇప్పుడో! యేదో మిషవెట్టి నన్ను రక్షించుచున్నవాఁడు. దీనినంతయుఁ బరిశీలింప వానరసామ్రాజ్యము తన కైవసమున నుంచుకొనుటకు మమ్ములఁ బూటకాపు చేసినట్లు తోఁచుచున్నది. మా పూర్వసాహాయ్యమైనఁ దలంపక మతమని పేరుచెప్పి క్రమక్రమముగ దినదినము మా స్వాతంత్ర్యమును గుంజుకొనుచున్నాఁడు. ఎవ్వరును లేరుగదా (యిటునటు చూచి)

గీ॥ అన్నతోఁ దలపడిపోరి • యాతురమునఁ
బెఱనుగొని తెచ్చి నెత్తిపైఁ • బెట్టుకొనియు
నకట తప్పించుకొను నుపా • యంబులేక
విసుగుపడుచున్నవాఁడు మా • పిన్నతండ్రి.

సీ. నలుఁడు లేకుండిన • జలరాశి బంధించి
రావణు లంకకు • రాఁగలండె?
మందుమాఁకులు తెల్పి • మా తాత ప్రాణముల్
పోయకున్న నయోధ్య • పోవఁగలఁడె?
కపులెల్ల దేశముల్ • గాలింపకుండిన
దేవి వృత్తాంతంబుఁ • దెలియఁగలఁడె?
దోషాచరులఁ బట్టి • త్రుంపకుండిన మేము
తోడరి తానొక్కఁడే • త్రుంపఁగలఁడె?
వినినన్నింటిఁ దలపంట • మానసమందు
వానరుల మమ్ముఁ బనితోడి • వారిఁగాఁగ
నెంచుచున్నవాఁడంట మా • కిదియె చాలు
నంట యన్న చెప్పంగరా • దంట సుంత.

ఉ॥ ద్రావిడజాతియంచు మనుఁజూనొకయప్పుడు లోన నమ్మఁగాఁ
బోవక చూడనట్టులదె • పో యొకకంటను జూచుచుండు మే
మేవిపొనర్చుచున్న, మఱి • యిచ్చునె సౌఖ్యముపారతంత్ర్యమా
హా! విధి! రామరాజ్యమఁట!•యక్కట! యీగతినుండెమాగతుల్

(విచారించి) యీ నిర్వేదమువలన నేమి యుపయోగము? అదుగో! సూర్యభగవానుఁ డపరదిక్కాంతకుఁ గుంకుమబొట్టయ్యెను. నేఁటికిందు విరమించి ప్రత్యూషంబున సాకేతంబుఁజేరి రామచంద్రసందర్శనంబుఁ గావించెద. నన్నొక యార్యునిగాఁ బుట్టించినందులకు భగవంతునకు నేను గృతజ్ఞుఁడ. కాయగసరులతోఁ గాలము గడుపఁగల్గుదును. నిండుప్రాణములోనున్న యే జంతువునో పట్టి చంపి పొట్టఁబోషించుకొను నవసరములేదు. ఆహా! యేమి యీయరణ్యము పుష్పఫలభరితంబై యున్నది. ఎవ్వరో పండ్లు గోయుచున్నారు! (దరిఁజేరి) అయ్యా! యీ సంధ్యాసమయమునఁ బండ్లుఁగోయుచున్న మీరెవ్వరు?

శం. శి—మేము రామదాసులము.

అం—అనఁగా?

శం. శి—రామునిచే దాసులముగాఁ జేయఁబడినవారము.

అం—ఎవ్వరికి?

శం. శి ద్విజపోతములకు

అం—ఎందుచే?

శం. శి—మేము తమ జాతివారము కాకపోవుటచే.

అం—అటులయిన మీా

శం. శి—వారార్యులఁట. మేమనార్యులమఁట.

అం—అనార్యులనఁగా ?

శం. శి—ఆర్యక్షేత్రయాత్రకుఁ బూర్వపు దేశవాస్తవ్యులు.

అం—(తనలో) పాక్షికమయిన పరిపాలన మెప్పుడు సర్వజనసౌఖ్య సంధాయకముకాదు. దీనిని గొంతవఱకుఁ దఱచి చూచెద. (ప్రకాశముగా) అయ్యా! యేల యింత యసంతృప్తితో మాటాడుచున్నారు? భగవదవతారమని యెంచఁబడుచున్న రామ రాజ్యములోనె కొఱఁత వాటిల్లుచున్నదా? ప్రాణిసేవ యుత్తమోత్తమమగు కార్యమే కదా ?

శం. శి—అయ్యా! యెవ్వరి కెవ్వరిపరిపాలనంబు సర్వసౌఖ్యసంధాయకముగ నుండునో, వారికి నేతత్పరిపాలకుండు భగవదవతారమగునుగాని యితరుల కెట్లగును? కాని ప్రొద్దుగ్రుంకుచున్నది. మాగురువుగారు నాకై యెదురుచూచుచుందురు. నేను పోవలయును. మీ రెవ్వరు? ఎక్కడకుఁ బోవుచున్నారు? మా యాతిథ్యము గ్రహింప నిచ్ఛగలదేని నాతో దయచేయుఁడు.

అం—అయ్యా! మీ గురువెవ్వరు ?

శం. శి—శంబుకసంయమీంద్రుఁడు.

అం—శంబుకసంయమీంద్రుఁడా ?

శం. శి—ఏమి యట్లు వెఱగుపడుచున్నారు? మాగురువుగారినే యెఱుంగరా? సాకేతపురప్రాంతములకు నెప్పుడయిన వచ్చి యెఱుఁగరా ?

అం—రామపట్టాభిషేకమహోత్సవమునకు వచ్చితినిగాని—

శం. శి—అయ్యో! రామపట్టాభిషేకమున కనుచున్నారు. రామచంద్రుని శిష్యులా? అటులయినఁ బొరపడితిని. ఇట్టి ప్రసంగముఁ జేయఁ గిట్టదు.

అం—లేదు, లేదు. మేము మీవలెనే కష్టము ననుభవించుచున్న వారమే. నేను కిష్కింధాపుర యువరాజను అంగదుఁడను.

శం.శి—అంగదా! ధన్యుఁడవు. మీరు తప్పక మా యాతిథ్యమును గొనితీరవలయును. మాగురువుగారు మీ యాగమనమునకు మిగుల సంతోసపడెదరు. సుగ్రీవసార్వభౌముని సంగతి యుప్పుడప్పుడు మాతో ముచ్చటించుచుందురు.

అం—నడువుము, వచ్చుచున్నవాఁడను. మీగురువుగారి సందర్శనమువలన నేను బవిత్రుఁడనయ్యెదను. మహాత్ముల సందర్శనము మాటలతో దొరకదుగదా? (నిష్క్రమింతురు)

చిదానందాశ్రమము.

[శల్యగతప్రాణుండును, జటావల్కలధారియు, శాంతస్వరూపుఁడు నయిన శంబుకుని ప్రవేశము.]

శం—అబ్బా! యింకను రాలేదేమి చెప్పుమా? జడస్వభావుఁడు (పడమటిదిక్కున కన్నెత్తిచూచి) అదుగో!

గీ॥ అంధకారావృతము లైన • యట్టి లోక
ములకు నెల్లఁ బ్రకాశంబుఁ • బొసఁగుచుండి
జీవరాసులనెల్ల వీ • క్షించు కర్మ
సాక్షి యస్తమించుచునుండెఁ • జరమదిశను. ౪

స్వపరభేద వరవస్తు భేదములు లేక యీశ్వరాజ్ఞాబద్ధుండై చేతనాచేతనములనెల్ల స్వార్థత్యాగియై, ప్రత్యుపకృతి నభిలషింపక యొక కంటఁ జూచు సూర్యభగవానుఁ డెంతకృతార్థుఁడు! ఎంత ధన్యుఁడు? ఇందుచేతనే పామరజనంబులు కూడఁ బ్రాతఃకాలముననే లేచి,

నమస్కరించి, యర్ఘ్యపాద్యాదులొసంగి, యాత్మశాంతిని జేసి కొందును.

(తెరలో) ఆత్మశాంతికి నతిథిపూజయే యుత్తమోత్తమమని మీరు నిరంతరము సెలవిచ్చుచుందురుకదా. ఇదిగో! యతిథిని గొనివచ్చితి.

శం.—కుమారా! నీవేనా? యింత కాలస్యమేలచేసితివి? ఎవ్వరా యతిథి? నీవు పోయి పూజాద్రవ్యములను గొనిరమ్ము. ఈశ్వరోద్దేశముచేతను, రాజోద్దేశముచేతను సేవయేకదా మనకుఁ గర్తవ్యము.

[శిష్యుఁడును, అంగదుఁడును బ్రవేశింతురు.]

శి.—ఇదుగో! యతిథి. గుర్వాజ్ఞను నెఱవేర్చుటకుఁ బోయెదను.

(నిష్క్రమించును).

అం. కిష్కింధాపురయువరాజు, అంగదుఁడు నమస్కరించుచున్నాఁడు.

శం.—వత్సా! చిరకాలము మనుము. నిన్నుఁ జూచుటచే నాకానందము గల్గుచున్నది. దారితప్పివచ్చినట్లున్నది. సుగ్రీవమహారాజు సుఖముగ రాజ్యమేలుచుండెనా? కిష్కింధాపురపౌరులెల్లరానందముతో వర్ధిల్లుచుండిరా?

అం.—మీ యనుగ్రహమువలన నెల్లరు సుఖముగఁ గాలయాపనముఁ జేయుచున్నారు. రామచంద్ర దర్శనార్థమై యరుగుచు మార్గమధ్యమున భవచ్ఛిష్యునిఁగాంచి, మీయాశ్రమము పరిసరంబున నుండుటెఱింగి పతితులను బావనులఁజేయు మిమ్ము సందర్శించు మనంబున వచ్చితి.

శం.—కుమారా! యటులయినచో నీ రేయి మాపర్ణకుటీరమునఁగడపి

జేపకడనే పోవచ్చును. సాకేత మిచ్చటకు నతిసామీప్యమున నున్నయది.

అం—మీా వాక్యములే నాకాదేశము.

శం—ఇదిగో! దర్భాసనంబు. ఇటు గూర్చుండుము.

ం—(కూర్చుండి) దేవా! యకస్మాత్తుగా పట్టాభిరామునకు సంభవించిన యాపత్తు విని సమాశ్వాసింప వానరరాజ్యపట్టభద్రుఁడు నన్నంపుచుండె. పెందలకడనే పోయి భార్యావియోగమునఁ గుందుచున్న దాశరథిని నోదార్పవలయు.

శం—అగును. పాపము. తీరరాని యాపత్తే సంభవించినది. చేతులారఁ జేసికొన్నదాని కంతగా దాశరథి చింతింపఁడు. చింతిల్లఁడు.

అం—చేతులారఁ జేసికొన్నదియే మి?

శం—చేతులారఁ జేసికొన్నది యేమని విస్మయపడుచున్నావు?

ఉ॥ చాకలివాని మాటలు నిజమ్మని నమ్ముచు శంకితాత్ముఁడై
యాకమలాయతాక్షిని, సమంచితసాధ్విని, బూర్ణగర్భిణిన్
లోకులు నవ్వఁ గారడవిలో వసియింపఁగఁ బంపుపెట్టెలో?
యాకకు నింతయేని నెదురాడని తల్లియటంచుఁ గాదొకో. ౫

అం—మహాత్మా! యట్లుకాదు. సూర్యవంశమునందలి సార్వభౌములీగకాలియంతయినఁ గలంకము లేకుండఁ బ్రజాపాలనముఁ గావించిరఁట. తద్వంశజాతుఁడయిన శ్రీరామచంద్రుఁడిట్టి కళంకమునకు ననుమానాస్పదుఁడగుటకుఁగూడ నోర్వక యిట్లాచరించెనఁట.

శం—మనము దీని యాథార్థ్యమును శంకింపవలసిన యగత్యము లేదు కాని,నాఁడు రావణాసంహారానంతరమున లంకాపట్టణంబున నిష్క-

పుణ్యాత్మురా లయిన యమ్మహాజననిఁ బరిత్యజించి, మహాపాపమునకు మూలం బగు, నమ్మహాపతివ్రత సాధ్వీలలామను, సకలంకచారిత్రమును, నవ్యాజ పతిభక్తియుఁ గానిపించుటయేగాక లోకమున్ నెఱింగి నను, నిష్కళంక యను కార్యమును జేయుటా? కేవలము ప్రజలను సంతోషపెట్టుటకేనా? మహారాజా! యిటువంటి గతి యున్నది.

గీ॥ పెక్కుజనముల సంతోషపెట్టఁ దలఁచు
వాఁడొకనినైన సంతోషపఱుపలేఁడు
తనకు వ్యర్థప్రయత్నమ్ముఁ దక్క, • దుఃఖభాజ
నుఁడగు నిరతంబు పెక్కులు • నుడువనేల? ౫

శ్రీరామచంద్రుఁ డీయవస్థనే పొందినాఁడని నాయాశయము.

శి—[శిష్యుని ప్రవేశము] ఇదిగో! పూర్వగ్రంథములు.

శం—ఇటులుంచుము.

శి:—దేవా! యిప్పుడే వాల్మీకులవారు రామాయణము వ్రాసిరఁట శ్రీరామచంద్రుని భగవదవతారముగాఁ జూపఁ జేసినారఁట.

అం:—గురుదాసా! కాఁడని మా సిద్ధాంతము?

శి:—కాకేమి కాని, కవీంద్రుని లేఖినిలోనున్న మాహాత్మ్యము మాత్రము నన్నబ్బురపడఁజేయుచున్నది. కవి లేఖినికి విశ్వామిత్రసృష్టిఁ జేయు శక్తిగలదు.

అం:—గురుదాసా! యేమి నీ యుపాలంభనములు?

శి:—యువరాజా! నన్నుఁ బరిహాసించకుము. ఆ హనుమంతుఁడు కూడ నొక రామాయణము వ్రాసి శ్రీరామచంద్రున కర్పించెనఁట. ఎందుచేతనో కాని దానిని సముద్రమునఁ బాఱవేయించెనఁట

శం—కారణమేమి ?

శి:—శ్రీరామచంద్రుని భగవదవతారముగా వర్ణింపక యసాధారణ మనుష్యమాత్రునిగా వర్ణించుటచేనని లోకముచెప్పుకొనుచున్నది. లోకము నోరుమూయించుట కెవ్వరికి సాధ్యము ?

అం:—మంచిపనియే జరిగినది.

శం:—సరే ! నీవుపోయి మన పర్ణకుటీరము తూర్పువైపు గదిలో దర్భలతో మెత్తనిసెజ్జయొనర్చి, వానరరాజునకుఁగాను వివిధఫలముల నందుంపుము.

శి:—చిత్తము.

అం:—(తలపంకించుచుఁ దనలో) పారతంత్ర్యమందున్నవారి గతి యింతియేకదా ! (ప్రకాశముగ) దేవా? మిమ్ముల నొక ప్రశ్నమడుగవలయునను సముత్కంఠయున్నది. మిమ్ములఁ జూచినాచుట తోడనే సర్వశాస్త్రపారంగతులనియు, నిష్ఠురతపోనిష్ఠాగరిష్ఠులనియు, బ్రహ్మజ్ఞానధనులనియు, మాబోంట్లకుఁ దోఁచకమానదు. కాని.........

శం:—ఇది కేవలము స్తుతిమాత్రము.

అం—మహనీయులు స్వోత్కర్షవర్ణన విననొల్లరు. మీకెట్లు దోఁచినను మాకుమాత్రము సత్యము; కావున నా యల్పబుద్ధికిఁగల్గిన శంకనుగూర్చి మిమ్ముఁ బ్రశ్నింప మనంబు వేగిరపడుచున్నది.

శం:—కుమారా ! యాయఖండజ్ఞానస్వరూపునియుంగల మనమందఱ మణుమాత్రపరిజ్ఞానులము. మనయందలి తారతమ్యముకూడ నంతియే.

అం:—మీ సౌజన్యము మిమ్ముల నట్లు పలికించుచున్నది. ఏదియెట్లున్నను నా సందియమును దీర్చుటకుమాత్రము మీరర్హులు.

శం:—నీకాయభిప్రాయమున్న నడుగుము.

అం:-చం॥ జపము, తపంబు, రెండును ద్విజన్ముల వైదికకర్మముల్ గదా
నృపతికి వర్ణధర్మముల నెల్లను బ్రోచుట ధర్మమంచు నె
ల్లపుడు వచించుచుందురుగదా! మన శాస్త్రములట్లుగాన, మి
మ్మిపుడయుపేక్ష సేయఁగలఁడే రఘురాముఁడు కంటఁ జూచినన్

శం:—కుమారా! యంగదా! నీ సంశయములను దీర్తునుగాని మన
శాస్త్రములనుచుంటివి. ఎవ్వరి శాస్త్రములని నీయాశయము?

అం:—ఆర్యులు చెప్పిన స్మృతులని నా యాశయము.

శం:—అవ్వి మనవెట్లగును?

అం:— ఇందు భిన్నాభిప్రాయుఁడను. మనవెట్లుకావో తెలియకుంటిని.

శం:—ఇదిగో! వినుము. తెలియఁగలదు.

చం॥ ఋషులన మరెవ్వరో పలువు రెచ్చటనో గుమిఁగూడి తామ్ము క
ల్మషమతిఁ బక్షపాతముగ లక్షల గ్రంథము వ్రాయఁగా నకి
ల్బిషములటంచు నెత్తిపయిఁ బెట్టుక పూజయొనర్ప నేర్తుమే
ఋషులకుమాత్రముండవలదే ఋజుమార్గము వాలినందనా!

ఇట్లు వ్రాయఁబడిన శాస్త్రములు మన శాస్త్రము లెట్లగును? మనకుఁగా వ్రాసిరా? మన యభిప్రాయములంగొనిరా? కాని నాఁడు మనమేల వానిచే బాధింపఁబడవలయు?

అం:—ఋషులు కల్మషమతిఁ బక్షపాతముగ గ్రంథములు చెప్పిరని చెప్పుట సాహసమని యభిప్రాయపడుచున్నాను.

శం:—కుమారా! సాహసమెట్లగును? పక్షపాతముగ వ్రాసిరో లేదో యోజింపుము.

సీ॥ చోరత్వమును జేయ • శూద్రుండొ యవయవ
నిచ్ఛేదనము శాస్త్ర • విహితమంట
ఆదోషమునె విప్రుఁ • డాచరించినయంత
మండలింపులె ధర్మ • మార్గమంట
బ్రాహ్మణీస్నేహనం • పర్కమ్ముగల శూద్రు
నగ్నికర్పించుట • న్యాయమంట
శూద్రవనిత మరుల్ • సాక్కిన విప్రుండు
సంతాపపడుటయే • చాలునంట
ఇవియె మన ధర్మశాస్త్రము • లిందునందు
నివియెచుమ్ము నిష్పక్షపా • తైకబుద్ధి
మనకుగాఁ జెప్పిపెట్టిన • మహితములగు
గ్రంథరాజముల్ వానర•రాజపుత్ర.

అం:—సంయమీంద్రా! యేది యెట్లున్నను మనమెన్నఁడో వారి మతమును స్వీకరించితిమి, అట్టిచో—

శం:—అచ్చటాగుము, అట్లనఁజనదు. మనము వారిమతమును స్వీకరింపలేదు. పరస్పర మతసమ్మేళనమునలన నిష్పన్నమైనదీహిందూమతము, వారిది జ్ఞానయోగము, మనది భక్తియోగము. ఈయోగములు రెండును హిందూమతమునకు మూలాధారములే.

అం:—అయినచో మన మతగ్రంథముల మనమే తూలనాడుట సమంజసమగునా? యిది విచారింపపలదా?

శం:—కుమారా! యెంత వెఱ్ఱిపడితివి. ఇవి మతగ్రంథములా? ఇప్పుడే యీ స్మృతికర్తలకడ కేగి భగవద్ధ్యానముఁ జేయుటకును, భగవత్కైంకర్యముఁ జేయుటకును, భగవత్సాన్నిధ్యముఁ జేరుటకును నీ కులము లేమయిన నష్టపడునందు రేమో ప్రశ్నింపుము.

అం:—ఏమందురని మీా యుద్దేశ్యము ?

శం:— ఇందుద్దేశ్యమేల ? నిశ్చయమే. ఏకగ్రీవముగా నీశ్వరుని దృష్టియందుఁ దుల్యులని నిశ్శంకముగాఁ జెప్పెదరు.

అం:—అటులయినచో నీస్మృతులన్నియు నిట్లులేలచెప్పిరి ? కారణ మేమిచెప్పెదరు ? దీన ఋషులకు లాభమేమి ?

శం:—ఇదియే మనము శ్రద్ధగా విచారింపవలసినది. చెప్పెదవినుము. ఇవి సంఘనిర్మాణమునకు దీర్ఘదృష్టితోడను, నైపుణ్యముతోడను నేర్పఱిచిన కట్టుదిట్టములు. ఈ శిక్షాస్మృతులే లేకున్న సంఘము చీకాకుపడి నిర్వీర్యమును దుర్బలమును నగునని నమ్మి వీనిఁ బుట్టించిరి.

అం:—స్మృతులు మతసంబంధములగు గ్రంథములేకావా ?

శం:—ముమ్మాటికినిగావు. సాంఘికచరిత్రమునకు సంబంధించినవి. ఇట్లు వివరింపకయే కొంటిని గలకలపి మనలను మతస్వాతంత్ర్య దూరగులఁజేసి మహాపాతకమును మూటఁగట్టుకొనుచున్నారు. భగవంతుఁ డిట్టివాఁడని యివి బోధించుచున్నవా ?

అం:—అటులయినచో స్మృతు లనవసర గ్రంథములనియా మీాయభిప్రాయము ?

శం:—కుమారా ! అట్లుకాదు వినుము. పరాజితులఁ దమ సంఘము నందుఁ జేర్చుకొనునప్పుడు జేతలుజాగరూకులైయుండుట ధర్మము. లేక సమానస్వాతంత్ర్యమును, స్వత్వమును నొసంగిన బాలితులకుఁ బాలకుల లోపాలోపములును, బలాబలములును దెలియును. దానఁ బాలకుల యుచ్ఛదశకుఁ దప్పక భంగము వాటిల్లును. కావునఁ బాలితులకుఁ బాలకుల యాయువుపట్టుఁ జూపించుట

రాజనీతికాదు. ఇది తలంచియే కొందఱు ఋషులు స్మృతులు రచించి సంఘమును బలవత్తరముఁ జేసికొనిరి. ఇదియే ఋషులకుఁ గల్గులాభము.

అం:—ఈసిద్ధాంతముచే మీవాదము నీరసమగుట లేదా? మనము పాలితులము కాన సమానములగు హక్కుల నీక రాజ్యతంత్రావరణము నకు దూరముగనుంచుట రాజనీతియే కదా?

శం:—అగునుగాని యింకొక్కసంగతియున్నది. ఇది రాజనీతియే, కాని మనమేనాఁడో యేకమతస్థులమై వారియాచార వ్యవహారముల నవలంబించి, సంపూర్ణముగా నార్యసంఘముతో నేకీభావమును బొందితిమి, ఇట్టిమనలను బరులుగాఁజూచుట రాజనీతికివిరుద్ధము, కాన మనమార్యసంఘముతోపాటు సమానస్వాతంత్ర్యమును, హక్కులను బొందఁదగియున్నాము. వానినిబొందుటకే మేమిప్పుడు సర్వప్రయత్నములు సేయుటకుఁ గృతనిశ్చయులమయి యుంటిమి. ఈయాశ్రమస్వీకారముఁగావించి, హింసాపరాఙ్ముఖుఁడనై భగవద్ధ్యానముఁజేసికొనుటకు నన్నీద్రావిడచర్మ మాటంకపఱచునా? ఆత్మకు నీయావరణతో సంబంధమేమున్నది? భగవంతుఁడు దీని నేల నిషేధించును? నిషేధించినభగవంతుఁడెట్లగును? భగవంతునకు సమబుద్ధియుండదా?

అం:—మహాత్మా! సంపూర్ణవిజ్ఞానముఁబొందితిని. నాయవివేకపుఁ బ్రశ్నలమన్నింపుఁడు (సాష్టాంగనమస్కారముఁజేయును).

శం:—వత్సా! లెమ్ము, లెమ్ము; ఇదియనుచితము (లేవఁదీయును)

అం:—మీ యీబోధలను ద్విజులువిన్న తూష్ణీంభావముతో నుపేక్ష సేయుదురా?

శం:—ఎందుల కుపేక్షచేయుదురు ? వారియాధిక్యమునకు భంగము లగుకార్యముల వారుపేక్షింతురా ? ఇదిసహజమేకదా ! మఱియు నీయభిప్రాయములన్నియు, వికసింపక మొగ్గగానున్నయపుడే గిల్లి వేయ విశ్వప్రయత్నములుసేసెదరు. ఇంతకుమున్నే ద్విజసంఘ మునందుఁగలవరపాటుద్భవిల్లినది.

అం:—దేవా ! నాకొకభయముపొడముచున్నది.ఇది కలవరపాటుతో నాఁగునని నమ్మను.

శం:—ఎంతవఱకుఁబోవునందువు ?

అం:—రాజు బ్రాహ్మణాధీనుఁడు, అందు శ్రీరామచంద్రుఁడు వర్ణాశ్రమాచారముల నెలకొల్ప బద్ధకంకణుఁడు. కాన మీస్థూలశరీర మునకే యుపద్రవము గల్గునని భీతిల్లుచుంటిని.

శం:—కుమారా ! యియ్యదినేనెఱుంగకపోలేదు. అయినను శ్రీ రామచంద్రుఁడు యుక్తాయుక్తవిచారణసేయక యీ యకార్య మునకు నొడిగట్టుననువిశ్వాసములేదు. దుష్టశిక్షణంబునకు, శిష్ట రక్షణంబునకును నుపయోగింపఁబడుచున్నదన్న యానిశాతకరవా లంబు నిరపరాధియు, దుర్బలుఁడనునైన యొకమునికంఠముపై కెగయునా ?

అం:—స్వామీ ! శ్రీరామచంద్రుఁడొక్కఁడేయయిన నిట్టియవినీతి కార్యములకుఁ దెగఁడుకాని ద్విజులు బలవంతపెట్టి చేయించ కుందురా ? ఇయ్యది దుష్టశిక్షణంబు, శిష్టరక్షణంబని, శ్రీరామ చంద్రునకు బోధింపరా ? శ్రీరామచంద్రుని నిమిత్తమాత్రునిఁ జేసెదరు.

శం:—శ్రీ రామచంద్రుఁడు బ్రాహ్మణులచేతిలోని కీలుబొమ్మయని యా నీయభిప్రాయము. అట్లయిన నేనుచింతింపవలసినకార్యమే

లేమ. ఈశరీరంబునకు మరణంబు నైసర్గికధర్మంబు. ఇదివఱకే నిరంతరతపంబుచే, శుష్కించి, శుష్కించి, శల్యావశిష్టంబుగ నున్నది. ఈయెముకలప్రోవుపై శ్రీరాముఁడు విశ్వామిత్ర దత్తమైన ధనుష్పాండిత్యము మెఱయ నస్త్రప్రయోగముఁ గావించి కీర్తినిబొందినఁ బొందుఁగాక, శిష్యుని లక్ష్యజ్ఞానమునకు విశ్వామిత్రుఁడు సంతసించిన, సంతసించుఁగాక, కుమారా! యింతొక్కటివిచారింపుము.

సీ॥ ఇల్వలవాతాపు • లిద్దరు పల్వుర
మనుజుల దిగమ్రింగి • రనుటయేల ?
కుంభకర్ణాదులు, గుటగుట రక్తంబుఁ
దెగద్రావిరని చెప్పి • తెగడుటేల ?
చేతికందినయట్టి•జీవరాసుల కబం
ధుఁడు చంపెనంచును, • నుడువుటేల?
మత్తిల్లి తారక • మనుజాళి పల్వుర
భక్షించెనని చెప్పి, • బదరుటేల ?
సూర్యవంశోద్భవుం డతి • శూరవరుఁడు
వివరమెఱిగిన మనుజుండు• బికిరమెత్తి
కొనుచు జీవించునొక కృశాం•గునినలౌకి
కుని నిరపరాధుదయమాలి• గొంతుగోయ ౧౦

అం:—అమంగళము ప్రతిహతమగుఁగాక.

శం:—ఇందమంగళమేమున్నది ? జరుగవలసినకార్యవిధానమేయిది.

అం:—అయ్యో ! యీవృథామరణమువలన లాభమేమున్నది ?

శం:—ఏమున్నదా ? శ్రీరాముఁడు ఖడ్గహస్తుఁడై చనుదెంచి, నన్నీ జపతపంబులుమాని ద్విజసేవచేయుమన్నను నాయంతరాత్మకు వ్య

తిరేకముగా దానినొనర్పఁజాలను. ఒనర్పకున్న జరుగునది యిది యేకదా! రామరాజ్యమిట్టిదియని కొన్నినాళ్లకయిన జగమె ఱుంగఁగలదు. శంబుకునివధ, న్యాయమో, యన్యాయమో, నిష్పాక్షికబుద్ధితో నంతర్వాణులు నిశ్చయింతురుగాత. చావునకు భయంపడి స్వత్వమును సశింపఁజేసికొందుమా?

అం:—ఇట్టి దారుణకార్యములు జరుగకుండుఁగాక.

శం:—యువరాజా! యిప్పటికే చాలప్రొద్దుపోయినది. ఇంకేమయిన నున్నయెడల రేపుముచ్చటించెదము. ఇఁక నిదురింపఁబొమ్ము.

అం:—చిత్తము (నిష్క్రమించును).

శం:—గీ॥ జగముకంటివేల్పు • సర్వకృత్యములకు
సాక్షిగాఁగనన్ను • సాఁకుగాత
స్వల్పబుద్ధినగుట • సతతంబు పరికించి
మంచిమార్గమందు • నుంచుగాత ౧౧

(నిష్క్రమించును)

ప్రథమాంకము



శంబూకవధ

(ఉత్తరరామచరిత)

ద్వితీయాంకము.

—:o:—

సాకేతపురము, రఘుఘంటాపథము, బ్రాహ్మణగృహము.

(అరుగుపై నాకులు కుట్టుకొనుచు సోమయాజి కూర్చుండును.)

సో. యా:—వసే, వసే! యేమిటి యీరోద? ఎల్లప్పుడు పదిమంది వేదపాఠముఁ జేయుచున్నట్లు లిల్లంతయు మాఱుమ్రోగుచుండును.

సో. దే:—ఎప్పుడు నన్నొక్కటేవిధముగా నాడిపోసికొనుచుందురు. చైనులుగారువచ్చి మీరెక్కడనున్నారని యడుగఁగా జవాబుఁ జెప్పుచుంటిని. దానికింత బ్రహ్మాండముఁ జేయుచున్నారే.

సో. యా:—అట్లాచెప్పు. అదియాసంగతి? సరే.

చై:—(ప్రవేశించి) సోమయాజులుగారూ! అరుగుమీఁదఁ గూర్చున్నారా? ఏమిచేయుచున్నారూ యిచ్చట?

సో. యా:—ఓహో! చైనులుగారా? దయచేయండి, ఏమిచేయుట లేదండి. ఇంటిలోనికిపోవుటపడలేక విస్తళ్లుఁ గుట్టుచుంటి. ఈ వయస్సున నేపనిఁ జేయఁబోయినను గష్టముగనే యుండును.

చై:—(ఒకచేతితో నేలనానుకొనుచు నాత్రముతో) కొంపలన్ని కొట్టుకొనిపోవుటకు సంసిద్ధముగా నున్నయప్పుడు మీకీశాంతమెక్కడ

నూరేండ్లు వచ్చినసంగతి? నాకేతప్పునంతయును నాగుబ్బుగా చెప్పినగాను చున్న సంగతులు మీ చెవిని బడలేదా? ఎంతశాంతము. ముసలి తనము వచ్చినకొలంది శాంతముకూడ హెచ్చుచున్నది. ఇదో సృష్టివైచిత్ర్యము.

సో. యా:—వైద్యులుగారూ! మీరంతయు నొకగోల, గ్రుడ్డికన్ను మూసిననేమి తెఱచిననేమియన్నట్లు, చెవిదగ్గర శంఖమూదినను వినఁబడని నాకు నూరిలోని సంగతులు తెలియఁగలవా వెఱ్ఱిగాని!

వై:—అట్లయిన మీరు మంచియవస్థలోనే యున్నారు.

సో. యా:—(విసుగుతో) మంచో! చెడుగో! కాని మీరు వచ్చిన పని చెప్పరాదూ!

వై:—చెప్పుటకుమాత్రము నోరాడవలెనా? శాస్త్రకారులమాటలప్పుడే నిజములగుచున్నవి చూచారా? శాస్త్రకారులు తెలివితక్కువ వారా? త్రికాలజ్ఞులుకారూ?

సో. యా:—శాస్త్రముల యుబుసెత్తుచున్నావు మనకిప్పుడేమిమూడి నది?

వై:—ఏమిమూడినదా? మొన్నటిసంగతి విన్నారుకదా?

సో. యా:—గురుదాసు పలినమాటలా? ఆఁ వినకేమి? తగిన ప్రాయశ్చిత్తమే యయినదికాదా? కొఱుత వేయించినారుకదా. నీవు కంఠారఁజూచినావా? దుర్మార్గుల శిక్షించుపట్ల శ్రీరామచంద్ర భగవానునకు దయ యనుమాట యేకోశమందయిన నుండదు సుమా!

వై:—ఈ యప్రాశ్యపుముండకొడుకులు శిక్షించినకొలంది మొండివా రగుచున్నారు, పీడ హెచ్చుపెరుగుచున్నట్లున్నది.

సో. యా:—క్రొత్తగా నిప్పుడేమి వాటిల్లినది?

నై:— ప్రాతఃస్నానముఁ జేసి, సంధ్యావందనముఁ జేసికొనుటకు వేకువ జామున నేలేచి నేఁడు కకుత్స్థఘట్టమునకుఁ బోయితిని. నాకన్న ముందుగనే యొకఁడు డొడలెల్ల బూడిద పూసికొని వివిధకుసుమ పత్రసమావృతుఁడై విఘ్నేశ్వరపూజఁ జేయుచుండె. కపనకప్పర చీకటులు నలుగెలంకుల నలముకొని యుండుటచేఁ జూడక యా వినాయక విగ్రహముపైఁ బడితిని. అంత నాతఁడు మండిపడుచు నన్నుఁ దూలనాడనారంభించెను.

సో. యా:— చైనులుగాహా! దేవతావిగ్రహముపైఁబడుట దోషము కాదా?

నై:— దోషమే కాని, యాతఁ డెవ్వఁ డనుకొన్నారు? అతఁడు గురుదాసుని తమ్ముఁడఁట.

సో. యా:— అవురా! ఏమని తూలనాడినాఁడు?

నై:— దేవపూజా విఘ్నముగావించుట మొఱకుల లక్షణమని యేమేమియో గొణిగినాఁడు.

సో. యా:— దారితప్పిపోయినకొలంది పైపైని వచ్చుచున్నారు. సత్య దాక్షిణ్యములుమాని వీరలను నల్లివేరులతోఁ బెకలించిపాఱవేయ వలయును. రామభద్రుని సంగతి తెలిసినదా? ఆప్తేయము లగు శాస్త్రములను ధిక్కరించి గురుధనాపహరణమునకుఁ బూనిరిగా తుచ్ఛులు. ఇప్పుడే వీనిని గొఱుతవేయించవలయును. పెండలకడనే మేలుకొనుట యుక్తము.

నై:— పుండొకచోటనున్న మందొకచోట వేసిన ఫలమేమి? వీనినొక్కనిఁ దుదముట్టించిన లాభమేమి?

సై:—ద్రావిడులయందు నూతనశక్తి యొండుద్భవిల్లినది. ఆర్యులతో సమానస్వత్వమును గోరుచున్నారు. దీనికంతకును మూలకందమా శంబుకుఁడు. వానిని గడతేర్చినఁగాని యీయాందోళనము సమసిపోవదు.

సో.యా:—అయితే నీవు శంబుకు నెఱుంగుదువా? వాఁడెంతపనిఁ జేయుచున్నాఁడు. తొల్లి తపోభంగన్మై ద్రావిడుఁడై పుట్టెనుగాఁబోలు.

సై:—ఆఁ యెఱుంగుదును. పరమసాధువు, విజ్ఞాని, పరాపకారముఁ దలపెట్టుఁడు.

సో.యా:—నీమాటలు చిత్రముగానున్నవి. అట్లయినచో నిదియంతయునేమిటి? ఎందులకు వచ్చినపని?

సై:—ప్రజలందఱు సమానముగాఁ బరిపాలింపఁబడవలయుననియు, సమానములగు హక్కులుండవలయుననియు నాతనివాదము. అందులో మతవిషయమున నీషన్మాత్రమైన భేదముండఁగూడదని యాతని యభిప్రాయము. అందుచే నతఁడిట్లుచేయుచున్నాఁడు.

సో.యా:—అట్లయితే ఋషిప్రోక్తములగు గ్రంథములన్నియు సున్న చుట్టవలసినదేనా?

సై:—స్వత్వసామాన్యమునకుఁ బ్రతిబంధకములగు నీతులన్నియు గర్హ్యాంశములనియే యాతని యభిప్రాయము.

సో.యా:—ఓహో! కొంపకు నిప్పు ముట్టించుచున్నాఁడే? అతఁడిప్పుడెక్కడనున్నాఁడు?

సై:—మన పట్టణంబునకుఁ బరిసరంబుననే సరయూనదీతీరమునఁ [illegible] నందాశ్రమమని పేరువెట్టుకొని యొక యాశ్రమము నిర్మించుకొని తపస్సుఁ జేసికొనుచు, నప్పుడప్పుడు శిష్యులకుఁ దత్త్వోపదేశముఁ

సో:-(మండిపడుచు) ఏమి! తపస్సా? శూద్రుఁడు తపస్సా? శిష్యుల కుపదేశములా? ఏమి వింత? రామరాజ్యములోనే యిట్టివింతలా? ఇప్పుడు మనము చేయవలసినదియేమి? వెంటనే నిశ్చయింపుము.

చై:-వీని నీవైపుల లేకుండఁజేసినఁగాని యీగందరగోళము మానదు.

సో.యా:-ఈవైపులనేమిటి? వెనుకవచ్చువారికి మరల నొకపనియా? ఈలోకమున లేకుండఁగనే చేయవలయును. సరే నడువుము నేనుగూడ వచ్చెదను. రామభద్రునికడకు వెళ్లెదము.

చై:-తొందరపడకుఁడు, ముందుగా వసిష్ఠులవారి కడకుఁబోయి వారితో నాలోచించి కార్యము నడపెదము.

సో.యా:-సరే మంచి యూహా, నడువుము; ఈ విస్తరింటిలోఁ బడవేసివచ్చెదను.   (నిష్క్రమింతురు.)



(శ్రీరాముఁడు, హనుమంతుఁడు, అంగదుఁడు ప్రవేశింతురు)

శ్రీ:—అంగదా! చిరకాలమునకు మమ్ము దర్శింపవచ్చితివి. వానర సార్వభౌముఁడు సుఖముగ రాజ్య మేలుచుండెనా? మమ్మేమఱువక దలపోయుచుండునా ?

అం:—దేవా! హసాదు, మీయాజ్ఞాబద్ధుఁడై కాదా కిష్కింధాపురమున వానర సార్వభౌముఁడు రాజ్యముఁ జేయుచుండుట! మిమ్ముఁ దలంపని నిమిష మొక్కటియయిననుండునా? అందు సుగ్రీవసార్వభౌముఁడు మిమ్ముఁదలంపకుండునా? ఆమరణాంతము కృతజ్ఞుఁడనై యుండఁదగిన సాహాయ్యముచేసితిరని చెప్పుచుండును.

హ:—(తనలో) ఏమి యువరాజు మాటలు వ్యంగ్యప్రధానముగా నున్నవి. ఏలొకో ఏని చర్యలనుమానాస్పదములుగాఁ గన్పట్టుచున్నవి.

శ్రీ:—కుమారా! అంగదా!! మేముచేసినది కడునల్పకృత్యము సుమీ. మీపినతండ్రి మిగుల ప్రబుద్ధుఁడగుటచే మాయందుఁ గడుంగడుఁ గృతజ్ఞుఁడై యున్నాఁడు.

అం:—(తనలో) నిజముగ నల్పకృత్యమే (ప్రకాశముగా) దానికే రేయింబవళ్లాంతరంగికులతోఁ జెప్పికొని యువ్విళ్లూరుచుండును. దేవరవారికి నాకస్మికముగా వాటిల్లిన యాపత్తునకుఁ గుందికుంది వెంటనే నన్ను మీకడకంపెను.

శ్రీ:—అంగదా! తీరరాని యిక్కట్టే కాని,

సీ॥ కాక పక్షంబులు • గ్గని పసినాఁడె,
దేశముల్ బుషితోడ • దిస్సుదిరిగి
కనులలోఁ బెట్టక • యనుకంప సాకిన
పితృమరణంబుచే • నెగటుచెంది

కడలేని యడవులఁ • గాల్నడఁ బోఁడని
ల్లాలితోఁ దుత నడ • పాడియాడి
కడుఁగ్రొవ్వి కన్నులు • గనక రావణుఁడు చే
సిన పరాభవ ముచేఁ • జివికి చివికి
యుండినను ధర్మసంస్థాప • నోచితంబు
లైన యట్టి కార్యముపట్టు • లందు జంక
మెపుడు రవ్వంతయేని యే • మేని పెద్ద
దిగులు గొల్పెడు కష్టమే • తేరనున్న. ౧

కాన రాజధర్మ పరిరక్షణంబుకై యర్ధాంగిని గారాని యడవుల కంపినందులకై పరితపింపము.

హా:—దేవా! మీరనునది నిజమేకాని యొక్కసంగతి మాత్రము విచారింపవలసియున్నది.

సీ॥ కన్నవారలనెల్లఁ • గడకుఁ ద్రోసి మహాత్మ!
భవదాశ్రయముఁగోరి • వచ్చెనయ్య
అక్కటక్కట యసూ • ర్యంపశ్యయయ్యు మీ
తోడునీడవలె న • ల్లాడెనయ్య
పలలాశికొని పోవఁ • గలయందు సైతము
రేఁబవల్ మిము సంస్మ • రించెనయ్య
మీసంశయము తీర్చ • నాసతోఁ దెగమండు
పొదనెక్కి కమలక • బ్రదికెనయ్య
గీ॥ అట్టిసాధ్వీమతల్లి మా • యమ్మ మూఁడు
లోకములతల్లి యక్కటా • లుబ్ధకాళి
పంచఁజేరినఁ బక్కునఁ • బగిలి నాహృ
దయము చావనైతినిగదా • తక్షణంబు,

శ్రీ:—ఆంజనేయా! వెక్కియేడ్చుచున్నావు. మేము విధించిన దండనచే మేము దోషము జేసితిమనియా నీయుద్దేశ్యము

హ:—నే నజ్ఞాలనుగాని, మాయమ్మమాత్ర మాదండనకు నర్హురాలు కాదని యెఱుంగుదును.

శ్రీ:—అయిన మేము దోషము జేసినట్లేకదా! దీని నిదివఱకేల చెప్పకపోతివి?

హ:—చెప్పనందులకు నామనస్సాక్షి నన్ను బీడించుచునేయున్నది. ఇన్నిదినములనుండి నేను గంటిగూర్కెఱుంగుదునా? మొన్న యుంజగన్మాత స్వప్నమునందోచి కనుకొలుకులనుండి వేడికన్నీరు కాల్వలైపాఱుచుండ గొనగోట జిమ్ముచు డగ్గుత్తికతో "కుమారా! యకళంకమయిన నాచారిత్రమును, దుర్మార్గులకు దుర్జ్ఞేయమైన నాపాతివ్రత్యమును, నీవెఱుంగవా?" యనెను నేనులికిపడి తల్లీ! యెఱుంగకేమి? ఈదీనుడు మీసన్నిధానముననిల్చుటకయిన నర్హుడాయంటిని. అట్లయినచో "శ్రీరామచంద్రునితో జెప్పి యేల వారిసంశయములను దీర్పవ"నియెను, తల్లీ! తల్లీ!! జగన్మాతా!!! నేనసమర్థుడను. నేనసమర్థుడను. అమ్మా! నేనెవండను? ఆమహానుభావునకు నొకసామాన్యసేవకుడను, నామాటయందు వారికి గౌరవమెట్లుదయించు నంటిని! కుమారా! నీవు చెప్పినదియు నిజమే. రారాని పోరాని యడవులలోబడవలసిన యిడుములకు బీతుపడను. అన్యాయంబుగ నామెడకు దగిలించిన యీ"నిరాపనింద" నెట్లుపాపుకొందునాయని దుఃఖిల్లుచుంటిని. ఇక నెవరు నాదిక్కు? మరల మిమ్ము జూడగల్గుదునో లేదోయని యంతర్ధానమయ్యెను. నాటనుండి నాకు నిద్రాహారములు రుచించుట లేదు.

శ్రీ:—ఓయీ! హనుమంతా! నీవుసూర్యవంశపు పరువుమర్యాద లెఱుఁగనట్లు మాటాడు చున్నావు.

హ:—ఎఱుంగకేమి మహాత్మా! ప్రాకృతజనంబులాడు మాటలు పాటించి వంశము కలంకము పాలగునని తలంచి, నిరపరాధినియు సాధ్వీమతల్లియునగు మాయమ్మను హేయమగు నిందపాలు సేయ టుచితమో? నేనెఱుంగనా? నాఁడశోకవనమధ్యంబుననులిన జీర్ణాంబరములతోడను, సంస్కారవిహీనమ్ములగుటచే జడలుగట్టిన శిరోజములతోడను, దివారాత్రములు హా రామ, హా రామ, యనుచు మిమ్ములధ్యానించుట, అట్టి తల్లికా యిట్టివాదు? త్రేతాయుగలక్షణము కాఁబోలు.

అం:—దేవా! మేము చెప్పునంతటివారము కాముగాని సీతామహాదేవి వనవాసముచేత సూర్యవంశమున కపకీర్తిగాని కీర్తిరానేరదని నాతలంపు.

శ్రీ:—(నిమీలితనేత్రుఁడై విచారించి) అంగదా! నీవాక్యములయందు సత్యము లేక పోలేదు. కాని "జనవాక్యమ్ తు కర్తవ్యమ్" అను పల్కులఁ బాటింపవలసిన వాఁడనైతిని.

హ:—దేవా! యీనానుడి మాబోటి ప్రాకృతజనంబులకుఁ గాని మీ వంటివారికిఁగాదు.

శ్రీ:—ఆంజనేయా! నీవుకూడ నానింద మానస్థాపనే పడవేయుచున్న వాఁడవా?

(ద్వారపాలకుఁడు ప్రవేశించి) మహాప్రభూ! వసిష్ఠులవారు తమ సందర్శనార్థమై వచ్చినారు. ఏమిసెలవు?

శ్రీ:—ఇంతకన్నను గావలసినది యేమున్నది? వెంటనే తోడ్కొని రమ్ము.

(వసిష్ఠుఁడు, మునులు ప్రవేశింతురు. శ్రీరామచంద్రుఁడు పీఠమ డిగ్గి) సూర్యవంశోద్భవుఁడును, శిష్యుఁడునగు రామభద్రుఁడు నమస్కరించుచున్నవాఁడు.

వ, ష్ఠ:—వర్ణాశ్రమాచారపరిరక్షణసామర్థ్యమస్తు.

హ:—రామభద్రుని సేవకుఁడు హనుమంతుఁడు నమస్కరించుచున్నాఁడు.

వ, ష్ఠ:—పుత్రపౌత్రాభివృద్ధిరస్తు.

అం:—(తనలో) మా హనుమయ్య యెంత యదృష్టవంతుఁడు; పెండ్లియుఁ బెండ్లము లేకుండఁగనే బిడ్డలమీఁద బిడ్డలను బొందఁ బోవుచున్నాఁడు. ఇంతమాత్రమే సంశయమేల? బ్రాహ్మణులమాట తప్పిపోవునా? (ప్రకాశముగా) కిష్కింధాపుర యువరాజాంగదుఁడు నమస్కరించుచున్నాఁడు.

వ, ష్ఠ:—(తేఱిపాఱఁజూచి యాశీర్వదింతురు.)

శ్రీ:—భగవన్! యిందుఁదయచేయుఁడు. (అందఱుపవిష్టులగుదురు)

వ:—రామభద్రా! మనోవ్యాకులము లేకుండ రాజ్యముఁబరిపాలించుచుంటివికదా? క్రొత్తచింత లేమియు లేవుకదా?

శ్రీ:—మీ యాశీర్వాదబలమువలన ధర్మానుష్ఠానపరుఁడనై ప్రజలు సంతుష్టిఁ బొందునట్లు రాజ్యము చేయుచునే యుంటిని. జగద్గురువులగు మీరు మాయెడఁ బరిపూర్ణకటాక్షముగల్గియుండఁ, బాలనయందుఁ గొఱతేమియుండును?

ష్ఠ:—దేవా! సూర్యవంశము సాకేతపురసింహాసనమునందున్నంత కాలము మాబోంట్ల వైదికులకుఁ గొఱతలేమియుండవు. కాని (అని యాఁగును)

అం:—(తనలో) యీ ముదుకండేదియో నాటకము దెచ్చిపెట్టుటకు యత్నించుచున్నాఁడు. శాంతముతో వినియెదను.

వ:—శైవులుగారూ! మీరాము కొంతసేపటిదనుక రాకుండుడు. (రామునికిఁ గన్నుసన్నఁ జేయును)

శ్రీ:—హనుమంతా! అంగదుఁ డలసినయట్లున్నది. యువరాజును విడిదలకుఁ గొంపోయి సత్కారములను గావింపుము.

హా:—అంగదా! మనము విడిదలకుఁ బోదమురమ్ము. (ఇరువురును బయలు దేరుదురు)

అం:—(తనలో) ప్రజ్ఞకులోపమా? వైదికమునందుఁగాక లౌకికమునందుఁగూడ వసిష్ఠులవారసాధారణులే, మేమేమియో విని పోదుమని చెప్పి యీ మిషచే మమ్మావలకంపించుచున్నాఁడు. అయినను జిత్రము చూచితీరవలయును. (హనుమంతునివైపు తిరిగి) యాంజనేయా! యిది నీవు రామాయణము నిర్మించుటయందుఁ బడ్డ శ్రమకుఁ బ్రతిఫలము గాఁబోలు.

హా:—అంగదా! యింకను నీకుఁ జిన్నతనము వదలలేదుగా! ఆర్యులను దిరస్కరింపఁగూడదు.

అం:—బ్రాహ్మణులను దిరస్కరింపవచ్చునా?

హా:—కొంటెమాటలను మాని యిటు వినుము. మనము సామాన్య సేవకులము, రాజులు రాచకార్యములను బహిరంగముగాఁ జర్చింపనొల్లరు.

అం:—అవును మనము సామాన్యసేవకులమే. అందు ముఖ్యముగా నీవు కిష్కింధాపురము వదలినప్పటినుండి సామాన్యసేవకుఁడవే

రైతివి. లేకున్న నిక్కడికేల వచ్చెదవు ? దీనికేమిగాని ముక్కు మూసికొని తపముఁ జేసికొను నా బాపనితో రాజకార్యములేముండునా యని వెఱగుపడి యుంటిని. ఇందుఁ దిరస్కారణ మేమున్నది ? అయినను మనము సామాన్యసేవకులముగదా, మనకేల! పోదము రమ్ము. (నిష్క్రమింతురు.)

చై:—(జనాంతికముగా వసిష్ఠునితో) యీ నూతనజాడ్యము కిష్కింధాపుర యువరాజునకుఁ గూడ సోఁకినట్లున్నది.

వ:—అనుమానముపడియే నేను వానిని నావలకంపు నుపాయముఁ జేసితిని. (శ్రీరామునితో) రామభద్రా! కర్తవ్యాంశమునకు వత్తము.

శ్రీ:—చిత్తము. గురువుగారి వాక్యములు వినుటకు సిద్ధముగనే యుంటిని. సెలవిండు.

వ:—ఇప్పుడు క్రొత్తక్రొత్తగాఁ బ్రజలయందు రగులుచున్న కలవరపాటు నెఱింగితివా ?

శ్రీ:—ప్రజలయందుఁ గాదు, ద్విజేతరులయందు.

వ:—ద్విజేతరులయం దేమి ? వారిని సదమదించుటకు ద్విజులయందు మాత్రము లేదా !

శ్రీ:—మేమంతగా నెఱుంగమే. దేవా! యదియేదియో సెలవిండు.

(అంగదుఁడు గాంధర్వవిద్యచేఁ బ్రవేశించి యదృశ్యుఁడై యొక మూలడాగి శ్రీరామ వసిష్ఠుల సంభాషణము వినుచుండును.)

వ:—శ్రీరామచంద్రా! రాజవై యుండియు, వేగులవారిమూలముగ రాష్ట్రరహస్యములఁ దెలిసికొనుచుండుట లేదా ? ఎంతమాట ?

అం:—(తనలో) శ్రీరామచంద్రుఁడు నాఁడు చాకలివాని యింటికి...

తెలిసికొనుటచేఁగల్గిన యగచాట్లకుందుచే మరల నట్టిపనికిఁ బూనుకొనఁడనినాతలంపు.

శ్రీ:—దేశికేంద్రా! యకస్మాత్తుగా సంభవించిన భార్యావియోగ దుఃఖముచే మతిచెడి రాజకార్యములయందుఁ బ్రమత్తుఁడనై యున్నాఁడను.

వ:—సూర్యవంశమునందుద్భవించిన నీవలన నెట్టిమాటలు వింటి. నీవు ధీరోదాత్తుఁడవు; ఇట్లు కుందఁదగునా? యిట్లాడఁదగునా? ఎన్ని సంకటములుసంభవించినను రాజధర్మమును నెఱవేర్చుటవిధికాదా?

శ్రీ:—సూర్యవంశపు పరువుమర్యాదలను నిల్పుటకే యీ యగచాట్లను ధైర్యముతో ననుభవించుచుంటిమి.

వ:—నీవీశ్వరాంశసంభూతుఁడవు, కానఁ బ్రాకృతజనంబులట్లు మాటాడఁ జనదు. ఈ విషయమున వాల్మీకమహాముని యభిప్రాయమును వినియుండలేదా? ఈశ్వరావతారమని చెప్పుచున్నాఁడు.

అం:—(తనలో) ఇటు వాల్మీకరామాయణమునువిన్నాఁడు; అటుమాను ప్రామాయణమును విన్నాఁడు. కాని శ్రీరామచంద్రుఁడు తానింకను మనుష్యమాత్రుఁడో, యీశ్వరుఁడో నిశ్చయించుకొననట్లున్నది. ఒకవేళ రెండునుగాక త్రిశంకుతాతగారి స్వర్గవాసియేమో?

శ్రీ:—దేవా! క్షమియింపుఁడు. మనుష్యరూపముతోనున్న మేము మనుష్యులట్లు చరియింపవలదా?

వ:—శ్రీరామచంద్రా! నీవు సార్వభౌముఁడవగుటంజేసి రాజధర్మమును విధ్యుక్తముగా నెఱవేర్పవలసియున్నది.

చె॰ (తనలో) [illegible]

వాని మొగము జూచినప్పుడే నాకనుమానము గల్గినది.

అం:—(తనలో) తాతగారూ! నాకు మంచిబిరుదే యిచ్చితిరి. అదియే నిజము కావలయును.

శ్రీ:—చిత్తము! మీయాజ్ఞాబద్ధులము.

వ:—అటులయినచో రామభద్రా! యిటువినుము, నీవు రాష్ట్రసమాచారము లెఱుంగకుండినను, మేముమాత్ర మెఱుంగకుండజాలము. సాకేతపుర రాజ్యశ్రేయస్కాములమయిన మేము దానిపట్ల బ్రాణములయిన విడుతుము. నేడయోధ్యాపట్టణమంతయు గుసగుసలతోడను చిటచిటలతోడను నిండియున్నది.

అం:—(తనలో) ఏమిచెపుమా! వసిష్ఠతాతగారి యవ్యాజపరోపకారశీలత వెల్లివిరియుచున్నది.

శ్రీ:—కారణమేమి?

వ:—కారణమా! ఎన్నడయిన వినియుంటివా శంబుకునిపేరు?

శ్రీ:—మాకర్ణతాడితమైనట్లు కన్పట్టదు.

వ:—నేటిదనుక మేమును వినియుండలేదు.

చై:—అట్టియల్పుడే యీగుసగుసలకన్నిటికిని మూలకారణము.

వ:—ఇతడనార్యుడు, అనగా ద్విజేతరుడు, అనగా ద్రావిడుడు, అనగా మనస్మృతులు పేర్కొన్న శూద్రుడు.

చై:—(కంతోషమునుబట్టజాలక తనలో) ఆహా! పూర్వసముపార్జితమైన విద్యనంతయు నుపయోగపఱచుచున్నవారు వసిష్ఠులవారు. సమయమునకక్కఱకురానిచదువు చదువా?

అం:—(తనలో) వసిష్ఠులవారంతటివారిని గలగూరగంపశాసి.—చ

శ్రీ:—అయిననేమి ?

వ:—ఏమియులేదు, శాంతముతో వినుము, త్రికాలజ్ఞులును, లోకాతీతులును, ప్రజ్ఞాచక్షువులునయిన తొల్లింటిఋషులెల్ల వీరికి జపతపంబులు నిషేధించిరి.

శ్రీ:—జపతపంబులనఁగా భగవద్ధ్యానమేకదా ?

వ:—అగును. భగవద్ధ్యానమే వీరికినిషేధించి యార్యులగు ద్విజులకు సేవఁజేయ శాసించిరి.

శ్రీ:—ఋషులు మేలుకార్యమునేచేసిరి.

వ:—ఇంతియకాదు, స్మృత్యనుసారముగా వర్ణాశ్రమాచారములను నిల్పి కాపాడుభారము క్షత్రియులందుంపఁబడినది. సూర్యవంశ్యులగు క్షత్రియులెల్లరు ఋషులయాదేశమును గ్రహించి పాటించి నేఁటిదనుక రాజ్యపరిపాలనంబుఁగావించిరి.

శ్రీ:—నేఁటిదనుకయనుచుంటిరి, మేమును మాపూర్వులు పోయిన పుంతనే పోవబద్ధకంకణులము.

వ:—అట్లయిన వినుము, నేఁడీశంబుకుఁడు సాకేతపురమున కతిసామీప్యమున నొకయాశ్రమము నిర్మించికొని, ద్విజేతరులనుండి శిష్యులనుగ్రహించి స్మృతులను ధిక్కరించి వారికిఁ దత్త్వోపదేశముఁగావించుచున్నాఁడు. అంతటితో విరమింపక, పట్టణములకును బక్కణసీమలకును ఛాత్రులనంపి యార్యులతో సమానస్వత్వము కలదని శూద్రులకు బోధింపించుచున్నాఁడు.

శ్రీ:—మాప్రజలకెల్లరకు సమానములగు హక్కులుండుటుచితమే కదా

వ:—ఉచితమే[illegible]

శ్రీ:—చిత్రము.

వ:—అందుచే నీపట్టణంబున, నీసాకేతంబున గర్వగ్రస్తులై శూద్రులు బ్రాహ్మణులను దిరస్కరించుటయే కాక వేదాధ్యయనంబునకుఁ గూడఁ గడంగుచున్నారు.

శ్రీ:—ఇప్పుడు మా కేమియా దేశము ?

వ:—ఈ దేశము నీది కాదా ?

శ్రీ:—మాదియే.

వ:—అటులయిన వర్ణాశ్రమాచారములను నిల్పనొల్లవా ?

శ్రీ:—నిల్పబద్ధకంకణులము, గాని మమ్మేమి చేయుమందురు ?

వ:—నీరాజ్యమునకు రానున్న యీప్రమాదమును, నీయుపాయమున వైళఁ తొలగింపవా ?

శ్రీ:—దానికి సందియమేల ? నేఁడే వర్ణాశ్రమాచారముల ధిక్కరించి విచ్చలవిడి వర్తించువారల నిష్ఠురదండనపాలు చేసెదనని శాసనము ప్రకటించెదము.

వ:—ఇట్టి శాసనమువలన నుపయోగములేదు. ఇది తాత్కాలికోపశమనముఁ గల్గఁజేసినఁ గల్గఁజేయును. కాని శాశ్వతముగా నీయుపద్రవమును దప్పింపఁజాలదు. ద్రావిడులందుద్భవించిన యీయుద్యావేశమును మీశాసనమిప్పటికి నణచిపెట్టినను, లోన గుమిలి గుమిలి యెన్నటికయిన బయల్పడకమానదు. ముందు మేల్కొనుట మేలు. ఒకరి నిర్వురం బట్టి శిక్షించిన నుపశమిల్లునని తోఁచును.

శ్రీ:—ఎవ్వరికి నేశిక్ష విధించమందురు ?

వ:—ఎవ్వరిని శిక్షించిన నేమిలాభమున్నది ? సామాన్యదండనమువలన మాత్రమేమియుపయోగమున్నది ? ఈమతద్రోహులగు [illegible]

బట్టియే మరణదండన విధింపవలయును. ఇయ్యది కఠినశిక్షయని తలంపరాదు. ఇరుపక్షములవారి మేలుకొఱకే. అవయవముల యందొక్కటి దుష్టమయినదానిని ఖండించివైచుట వైద్యునకు విధి. ఇందు వేఱొండు తెఱవులేదు.

శ్రీ:—(నిర్వేదగంభీరముగ, కొంచెము విచారించి) మాకీమాటలు చెప్పవదగదు మేమువినవదగదు. వేయేల! వినఁజాలము. దుస్సహదుఃఖంబున నా తితేజిన యీహస్తము నిరపరాధునిఁ ద్రుంపఁజాలము.

వ:—నిరపరాధుఁడనుచున్నాఁడవు. స్మృతి ధిక్కారముఁ జేసి మిత్రద్రోహముఁ గావించిన నీచుఁ డెట్టిదండనకయిన నర్హుఁడే.

(హనుమంతుఁడు ప్రవేశించి యదృశ్యుఁడై యంగదుఁడు కూర్చున్న స్థలమునకుఁ జూచుచుండఁబోవును.)

అం:—(తొలఁగి తనలో) పాపము మాహనుమన్నకుఁ గన్నుకనఁబడుట లేదు. ఇది బ్రాహ్మణభక్తికిఁ బ్రతిఫలముగాఁబోలును.

శ్రీ:—అటులయినచో మేము శంబుకుని సన్నిధానమునకరిగి యాతఁ డొనర్చుచున్నది మిత్రద్రోహమని నచ్చఁజెప్పి మంచిమార్గమునఁ బెట్టెదము.

వ:—మేమిదివఱకే యతనితో ముచ్చటించియుంటిమి. అతఁడు మా మాటలను బెడచెవులను బెట్టుటయే కాక యనార్యులకుఁగూడ మతము నందు సమానముగ స్వత్వమున్నదని తర్కించి, ప్రాణము నయిన విడుతునుగాని యంతరాత్మకువ్యతిరేకముగా నారబ్ధకార్యమును విసర్జింపనని మొండిపట్టుపట్టి ఖండితముగాఁ జెప్పినాఁడు. అందుచేతనే మీసన్నిధానమునకువచ్చితిమి.

శ్రీ:—ధర్మసూక్ష్మములు మాబోంట్లకు దురవగాహము. అయినను

నింతకుమున్న నాపూర్వులు కూడ బ్రహ్మస్వరూపునిగ సేవించినట్లు వినా
నము. శంబుకుని వాక్యములయందు మిత్రద్రోహబుద్ధి యున్నట్లు
కనుపట్టెను.

వ:—రామచంద్రా! పొరఁబడుచున్నావు. నీవు చెప్పినవి కృతయుగ
మునాఁటికథలు.

శ్రీ:—ఆర్యా! యుగభేదముచే సత్త్వముకూడ మారునా?

వ:—దానికిఁకను సందియమేల?

శ్రీ:—అట్లయిన నీవిషయమున ద్వివిచారణముఁ జేయవలయును.
అనాలోచితముగాఁ గార్యమును జేయఁజాలము. క్షమింపుఁడు

హ:—(తనలో) శ్రీరామభద్రుఁడు సత్యము నేపల్కుచున్నాఁడు.

శ్రీ:—(ఆలకించి) ఎక్కడనుండియో రోదనధ్వానములు వినవచ్చు

ద్వా: పా:—(ప్రవేశించి) బ్రాహ్మణుఁడొక్కఁడా క్రందనముఁ జేయుచు
మొగసాలకడ నిలువంబడియున్నాఁడు. ఏమి సెలవు?

శ్రీ:—వెంటనే లోనికిఁ గొనిరమ్ము.

ద్వా:—చిత్తము (నిష్క్రమించును) (బ్రాహ్మణుఁడొక్కఁడొక్క బాల
శవంబుతో బ్రవేశించి యాత్రముతో రామునుద్దేశించి)

బ్రా:—చం॥ ఇనకులసంభవుల్ రఘువరేంద్రుని దొట్టియు నేఁటిదాఁకను న్
జనకులుగల్గఁ బుత్రకులు • చచ్చుటగానము నీతలాటమం
దున ఘటిల్లెఁ గారణము • తోఁచదు శూద్రుఁ డెవండొ
యెచ్చటో
తనమత ధర్మముల్ విడచి • తప్పుపథంబునఁ బోవఁబోలెడిన్

ఉ॥ ఓరఘురామ! కట్టెదుట • నున్నది బాలశవంబుఁ జూడు మీ
పౌరులఁ బ్రోవలేని నర • పాలకు లేటికి? మీఁదుపూర్వులె

స్వైరులు విప్రభక్తి పరివర్జితులెన్నఁడుగారు గావునన్
బాలుని బిడ్డకిచ్చెదవొ ప్రాణము! శాపమునే గ్రహింతువొ!౪

అం:—(తనలో) ఏమీ బెదరింపు; తన బిడ్డను బ్రదికించుకొనలేని యీపాఱుఁడు శాపము నిచ్చునఁట, ఏమనిరో!

వ:—అకాల బాలమరణదండవ్యాజమానుఁడవైన రామా యదృష్టహీనుఁడా చక్రవర్తిని దూలనాడకుము.

బ్రా:—వసిష్ఠులవారా! దుఃఖమున మునిఁగిన నేను మిమ్ముఁజూడఁజాలక యపచారమును జేసితిని. నమస్కారము. శాస్త్రవిహితముగా రాజ్యమేలఁజాలని చక్రవర్తిని దూలనాడకేమి చేయఁగల్గుదును?

శ్రీ:—ఓభూదేవా! బ్రాహ్మణధర్మముగాని యీకోపమేలపూనెదవు? వాటిల్లిన యాపత్తు సవిస్తరముగాఁ దెల్పిన ననితీర్ప శ్రీరాముఁడు సంసిద్ధముగానున్నాఁడు.

బ్రా:—ఇతఁడు నాబిడ్డఁడు, లేక లేక కన్నసంతానము. నేఁడకస్మాత్తుగా మరణించెను. కారణము మీరే యరయుఁడు.

అం:—(స్మృతి నభినయించి యక్కజపాటుతో) ఔరా! యౌరా! యేమి యీకుట్ర! ఏమి యీతంత్రము! ఏమి యీధర్మకౌశలము! ఇప్పుడంతయు నర్థమయినది; వసిష్ఠులవారెంత తంత్రజ్ఞులు మొన్నసాయంకాలము, వసిష్ఠులవారశ్వని దేవతలతో గుసగుసలు వోవుటకు, గారణమిదియా! భూదేవులాకాశదేవలొక్క [illegible]. ఇఁక శంబుకునికిఁ బ్రాణములు దక్కుటెట్లు? అశ్విని దేవతల సాహాయ్యమున నీకుఱ్ఱవానిని మూర్ఛపోఁగొట్టి శంబుకుని

మానవేశు తాతగారిని గెలిచికొనివచ్చిన యెడల నేదియో విజయమునిచ్చి లబ్ధప్రజ్ఞుని జేయుదురనుకొంటినా! కట్టా యిప్పుడు నేనేమి చేయఁగలను. ఎంతమోసము. అయినను శ్రీరామచంద్రుఁడేమి చెప్పునో వినియెదఁగాక.

శ్రీ:—మహాత్మా! యిట్టి బాలారిష్టము జేని వలనఁ గల్గెనో సెలవిండు

వ:—(దీర్ఘముగా విచారించి)

శ్లో॥ యస్యరాష్ట్రే నృపాలస్య। తురీయశ్చతపోధనః
తత్రతద్ధ్యాన్ భవత్యేవ। విప్రబాలస్యమారణమ్।

శ్రీరామచంద్రా! యింకను సంశయమేల? ఏరాజు రాష్ట్రము నందు శూద్రుఁడు తపస్సుఁజేయుచున్నాఁడో యచ్చటనే యకాలముగా విప్రబాలురకు మరణము సంభవించి తీరునని స్మృతి వాక్యము చెప్పుచున్నది. ఇంతకన్నను మనకేమి ప్రమాణము గావలయును?

హ:—(వినయముతో) దేవా! మీ వాక్యములు మాకుఁ బరమప్రమాణములు. సందేహింపవలసిన యగత్యములేదు కాని దా సంగతిని దెలియఁగోరుచున్నాఁడను.

అం:—(తనలో) కట్టకడకు మహానుభావునకుఁగూడ నేదియో యనుమానము పొడకట్టినది. తేటముగా నిజముగా బ్రాహ్మణులు గొఱ్ఱెయయినను వెనుదిగి పోవుచున్న సామెత యబద్ధమగ

వై:—(కోపముతో) ఆంజనేయా! ఇన్నిప్రశ్నలవారేల? నేనేసమాధా జెప్పెదను. ఆసందియమేదియో తెల్పుము.

హ:—ఎవరయినా కేమి స్వామీ, "అవశ్యమనుభోక్తవ్యమ్ కృతమ్ కర్మశుభాశుభమ్" అను వాక్యముంచొప్పున శూద్రుఁడెవండేని

యాత్మకులధర్మముల విసర్జించి, ద్విజహితములగు కర్మముల నాచరించినయెడల దచ్చూద్రుఁడు పాపాగ్నిదగ్ధుఁడు కాఁడా యనుగాని ద్విజశిక్షణకు రణించుటెట్లు తటస్థించును? ఇటులయినచో ద్విజేతరులు తపంబుఁజేసినయెడల ద్విజులు నాకమాత్రావశేషులగుదురా? అధర్మమాచరించుచున్న పశ్యతోహరని మహాపాపముచే నెచ్చటనోయున్న పరులు నశింతురా? పాతకులను దమ పాపములు బాధింపవా! అజ్ఞుఁడనైన నాకేమియుఁదోఁచుటలేదు.

అం:—(తనలో) మాహనుమన్న యెంతవాఁడైనాఁడు! వేదాంతము వెలిగించుచున్నవాఁడు. దొంగకు నీతులా?

శై:—ఆంజనేయా! శ్రమపడి ప్రశ్నలడిగితివి కాని నీకు శాస్త్రచర్చ చేయునధికారము లేదెఱుంగుదువా? మాబోంట్లు ధర్మ సూక్ష్మములను నీకుఁ జెప్పనుదగదు, నీవు విననుదగదు.

అం:—(తనలో) మాహనుమయ్య తలతిక్కవదలినట్లున్నది.

హ:—అయ్యా! మాకెందులకుఁ జెప్పఁగూడదో యిప్పుడు తెలిసినది.

వ:—(రామునుద్దేశించి) వింటివా రాఘవరామచంద్రా యాశ్రమసాంకర్యంబునఁ గల్గు దుర్నయములు? మనము విన్నదానికిని నేఁడు కన్నదానికిని సరిపోయినది. ఇది తప్పక శంబుకుని తపశ్చరణ ఫలితముగా నోపు. నిర్నిమిత్తంబుగ నిట్టివి గలుగవు.

రా:—(తనలో) ఇంక నేనిచ్చట నిలువఁజాలను. మానవుఁ డెట్టికార్యములను జేయఁగలఁడో నేఁడు తెలిసినది. (నిష్క్రమించును.)

శ్రీ:—మునీంద్రా! నామన యింకను సంతృప్తిపడకున్నది. నిర్జనమైన యరణ్యసీమ తపంబుఁ జేసికొనుచున్న శంబుకునకును నీబాలమర

ణంబునకును గార్యకారణ బాంధవ్యంబు గుర్తింపఁజాలకున్నాఁడ.

వ:—మనమిప్పుడు సేయుచున్న కర్మమునకు నుత్తర జన్మమునకును సంబంధబాంధవ్యములెట్లు చెప్పెదవు? కొన్ని యెడలఁ గార్య కారణ సంబంధమూహింపఁదగినది. అదియుంగాక వంశగురువు నగు నేను చెప్పుచున్నాఁడను. ఋషిప్రోక్తములగు శాస్త్రము లను జూపించుచున్నాఁడను. ఇంకను సంశయమేల? నాఁడపర బ్రహ్మయగు విశ్వామిత్ర వాక్యములయందు విశ్వాసముంచి తాట కిని వధింపలేదా?

హ:—(తనలో) క్రమక్రమముగా నెత్తిపోటుపులోనికి దిగుచున్న దే తాతగారిపని.

శ్రీ:—స్వామీ! యదినరహంత.

వ:—(అత్రముతో) ఇతఁడు బ్రాహ్మణహంత. స్మృతి ధిక్కారముచే బ్రాహ్మణవధఁజేసినాఁడు. ఎవ్వరెక్కుడు పాపకర్ములో యోజించు కొనుము.

శ్రీ:—ఇది నిజమయినచో వెనుదీయను.

వ:—నిజము కాకేమి? లెమ్ము కీర్తికాముఁడవుకమ్ము.

హ:(తనలో) నిరపరాధునిఁజంపి శ్రీరామచంద్రుఁడు యశస్వి కావలసి వచ్చెను గా.

శ్రీ:—మీవాక్యములఁ బ్రతిఘటింపఁజాలను. మీయాజ్ఞను నెర వేర్చెద.

హ:—(తనలో) తలచిట్టికార్యములు నానెత్తినే పడుచుండును. శ్రీ రామచంద్రుఁడు నన్నీపనికి మాత్రము నియోగింపకుండును;

వ:—సూర్యవంశజు లెన్నఁడు గురుతిరస్కారముఁ జేసి యెఱుఁగరు. నీవా చంద్రార్కము రాజ్యమేలుదువుగాక.

సై:—జయతు, జయతు.

శ్రీ:—శంబుకుని మాసన్నిధానమునకు రప్పించి కొన్ని ప్రశ్నములడిగి పిదప మీయాజ్ఞనెఱవేర్చెదము.


వ:—నీయిష్టము వచ్చినట్లాచరింపుము. ఒక్కసంగతిఁ జెప్ప మఱచితి. శంబుకుని వధతో నీబ్రాహ్మణ బాలశవంబు పునర్జీవితము కాఁగలదు.

శ్రీ:—దీనిసత్యాసత్యములు పరీక్షింపఁగలము.

వ.సై:—ఇఁకమాకు సెలవిప్పింపుము.

శ్రీ:—చిత్తము. (నిష్క్రమణము.)

ద్వితీయాంకము సంపూర్ణము.



శంబూకవధ

(ఉత్తరరామచరిత)

తృతీయాంకము.

-:o: —

చిదానందాశ్రమము

(అంగదుఁడు, శంబూకుఁడు ప్రవేశింతురు)

శం:—యువరాజా! నీవు వెఱ్ఱిబాగులవాఁడవుసుమా! శ్రీరామచంద్రుఁడు నన్నుఁజంపునని యేనా నీ దుఃఖము? నామరణమువలన నార్యులకుఁగలుగు లాభముకన్న ననార్యులకుఁగలుగు లాభము మెండుగ నుండునని నీ వెఱుంగవా?

అం:—మహాత్మా! యిది యెట్లు?

శం:—నామరణము ద్రావిడసంఘమునందు నూతనజీవముఁ గల్పింపదని యా నీనమ్మకము? ఆత్మాభిమానముగల ప్రతిజాతికిని గ్రూరదండనము స్వాతంత్ర్య రక్షణాశక్తిని బుట్టించును.

అం:—ఇది యాత్మాభిమానముగల జాతిలక్షణమని మీరు సెలవిచ్చితిరి. ఇది యనార్యులమైన మనకు నన్వయించునా యని యురి యాడుచుంటిని.

శం:—అనఁగా ప్రాచీనులకు సభిమానము లేదనియా నీయూహము. తొల్లింటి మనపూర్వుల చరిత్రము నిదివినుము. ఆర్యులకు ననార్యులకుఁ బ్రవర్తిల్లిన భయానకరణంబుల నెంతకాలము నీమనోనేత్రమును బ్రసరింపఁజేయుము. ఈయుద్ధములన్నియు నేటికి సంభవించినవనుకొంటివి? మూలకారణమును యోజింపుము. నీసంశయములు పటాపంచలగును.

అం:—ఆర్యులకు ననార్యులకు జరిగినవి యుద్ధములని తలపోయను. దేహదార్ఢ్యముకలిగి విదేశములనుండి తండోపతండములుగ మనదేశముపైఁబడి దేశమును గొల్లఁగొట్టుచు మనపూర్వులవెన్నాడునప్పుడు యుద్ధములెట్లు పొసంగును? ప్రత్యర్థినిల్చినప్పుడుకదా సమరము. యుద్ధములేకుండఁగనే చేసినంతవఱకు నార్యులనార్యుల నులిమివేసిరని నాయాశయము.

శం:—కుమారా! యంగదా! మనపూర్వులు భయవులనియా నీయాశయము. ఎంతవెఱ్ఱివాఁడవు? ఆర్యులతో ఘోరాహవోద్దండులై, కచాకచింబెనఁగి, బాహాబాహిం బోరి తుములసమరంబుఁజేసిన వారలు మనపూర్వులు. నీవన్నట్లులార్యులు శీతలదేశములనుండి వచ్చుటచే మిగుల శరీరసత్త్వముకలవారగుటచేతను, రణధర్మములఁబాలింపకుండుటచేతను దుష్టులకు విజయముఁగాంచిరి. అనంతరము నీవినినది జరిగినది. ఎక్కడికోపోవుటేల? రావణుఁడు బలపరాక్రమసంపన్నుఁడా? లేకరజ్జులాఁడా? మీసాహాయ్యము లేకున్న రాముఁడేమయినఁ జేయుశక్తిమంతుఁడగునా? మీతోడ్పాటు మాటమాటుంచుచు జాతిద్రోహియు, కులద్రోహియు, వంశద్రోహియు, భ్రాతృద్రోహియునగు, విభీషణుఁడు రాజ్యకాంక్షచే నింటిగుట్టు తెలుపకున్న రాముఁడు వ్యర్థప్రయత్నుఁడగువాఁడా లేదా

అం:— దేవా! యిపసత్యముకాని రావణునిమాట తలపెట్టకుము. మీవంటివారు తలపెట్టదగిననామముకాదు. అతఁడు నీచుఁడు, పరభార్యాపహారి.

శం:— కుమారా! నిజమే యనుకొనుము, అతఁడు నీచుఁడే; ఆనీచుని యందు నొకసుగుణమున్నది కనిపెట్టఁగల్గితివా?

అం:— దేవా! వానింగూర్చిప్రసంగింపకుఁడు క్రోధముపొంగులకుండ వానింగూర్చి వినఁజాలను.

శం:— ఇదిగో! యీయొక్కమాట వినుము. తొందరపడి వివరమును బాడుచేసికొనకుము. దానలాభముగల్గఁబోదు.

అం:— అటులయినచో సెలవిండు, వినియెదను. ఆసుగుణమేది?

శం:— రావణుఁడు సీతామహాదేవిని దొంగిలికొనిపోయినాఁడనియే కదా యాతఁడు నీచుఁడంటివి.

అం:— అవును, అందుచేతనే.

శం:— కొనిపోయి యేమిచేసినాఁడు?

అం:— ఆమహాపతివ్రతను పెట్టరానిబాధలుపెట్టినాఁడు.

శం:— బాధలుపెట్టినాఁడుగాని యామహాపతివ్రత పాతివ్రత్యమునకు లోపముగల్గించెనా?

అం:— అది వానిసుగుణముకాదు. దానికిఁగారణమాజనని సౌశీల్యము నాత్మబలమును. సాధ్యమైనచో నానీచుఁడు చేయరానిపాపకార్యమొకటియుండునా?

శం:— దిక్పాలకులచేత నమస్కారములందుకొన్నవాఁడు దిక్కుమాలిన యబలనేమిచేయఁగలఁడు? యోచింపుము. ఇదివానిసుగుణమో దుర్గుణమో!

అం:—దీనికి నేనేమియుఁ జెప్పఁజాలనుగాని, పరస్త్రీని దొంగిలికొని పోవుట పాపకార్యముకాదా? అనంతరమెంతనీతితో వర్తించిన నేమి? దుష్పథముకాకుండునా?

శం:—దీనికిఁగల కారణములనుగూడ నాలోచించి యవల నీకుఁదోఁచిన తీర్పుఁజెప్పుము. రాముఁడు నిష్కారణముగా వనార్యులనందఱిని వెంటాడ్చుటకు ఋషులతోఁ బంతముపట్టెను. ఇదిన్యాయమా!

అం:—నిష్కారణమేమి మహాత్మా? ఆఋషులకు నీద్రోహులు లెన్నెన్నియో యపచారములుచేసి యాపదలుగల్గఁజేసెను.

శం:—నీవుచేసినయవి నీతికార్యములుదలఁపెట్టవా? నీవు నిజముగ బ్రహ్మజిజ్ఞాసువులనియా నీయభిప్రాయము?

అం:—అగును బ్రహ్మజిజ్ఞాసులనియే నాయభిప్రాయము.

శం:—నాయనా! వినుము. నీయభిప్రాయము సరియైనదికాదు. ఆర్యచక్రవర్తులచే వనార్యరాజులగుట్టుమట్టు కనుఁగొనుటకు దక్షిణాపథంబునకుఁ బంపఁబడిన యోగివేషధారులయిన ఛద్మవిద్యాపారంగతులు. తమసిద్ధకార్యములకు ప్రయోజనము ప్రత్యక్షముగాఁజేసికొనిన మృషాసంయములు. వీరు దక్షిణాపథమున నచ్చటచ్చటఁ బల్లెలగట్టుకొని శిష్యపరంపరలమూలమున శస్త్రసంగ్రహణముఁ జేయుచుండిరి. వింధ్యోత్తరభూములనుండి యావలఁ దక్షిణము, దక్షిణాపథమునగీచుకొను కాఱడవులలోఁ గుట్టగుట్టలఁ బుట్టలంబట్టించియు నచ్చటనైన నిలువనీడలేకుండఁ జేయుటకేర్పడిన కొఱముట్లు. ఇదియంతయు సత్యమని మీపూర్వచరిత్రంబులయందుఁ బెక్కుచోట్లఁ దార్కాణముఁ జూపనగును. దీనికంతయు మూలకందము జాతిద్వైషమ్యము. సామ్రాజ్యము లుపగ్రహపటలముఁజేసి మానవుని

సామాన్యస్వత్వమైన స్వాతంత్ర్యమునకుఁ బ్రతిబంధకముఁ గల్పింప నొడిఁగట్టుకొన్న వారిని దమ దేశము నుండి వెడలనడచుటకయి యత్నించుట పాపమో, దోషమో, రాజనీతివిరుద్ధమో యోజింపుము. (అంగదుఁడు దిగ్భ్రాంతితో వినుచుండును, శంబుకుఁడావేశముతో నంగదుని మోమునందుఁ జూడ్కి నిల్పి) మీ తండ్రి ఋష్యులకుఁగాని, సాధువులకుఁగాని యేమి ద్రోహము, ఏమియపకారముఁ జేసినాఁడని రాముఁడు పొదమాటున డాఁగి ప్రాణముఁ దీసెను? (అంగదుఁడు నిరుత్సాహముతో నూరకుండును) పల్కవేమియుంగదా?

అం:—(మెల్లగా) ఆడినబాస నెఱవేర్చుకొనుటకు.

శం:—(ఉద్వేగముతో) అంగదా! స్ఫుటముగఁ బల్కవేమి? ఆడిన బాస నెఱవేర్చుకొనుటకా? అంతనీతిశాలియా? రావణుఁడు లక్ష్మణుని మహాశక్తితో మూర్ఛాపన్నునిఁ జేసినప్పుడు రాముఁడు మీ ముందట మీ పినతండ్రితోడను, విభీషణునితోడను జెప్పిన వాక్యములేవి? ఆడినబాస నెఱవేర్చననియా? అసమర్థుఁడ బ్రతిన నెఱవేర్పలేననియా? చెప్పవేమి! జ్ఞాపకములేదా? * (అంగదుఁడు నిరుత్తరుఁడై యుండును, శంబుకుఁడు సముద్వేగము వలన జనించిన కంపితస్వరముతోఁ, జాలిగ మాపుల జూచుచు) కుమారా! ఇది యిటులుంచుము, పరోపకారార్థము బ్రతినపట్టుట మేలుగాని యాత్మలాభమునకై ప్రతినపట్టితినని నీచకార్యమునకు నొడిగట్టుట ధర్మమా? ప్రతిజ్ఞాపూర్వకములయిన నీచకార్యములన్నియు,

* భానుజసేనఁ గొంచుఁ గపిశ్రేష్ఠ నసమర్థుడ నేఁగు నాపలుకు సత్యము నిల్పుము బో విభీషణా!

భాస్కరరామాయణము.

నిర్దోషములును, నిష్కళంకములును నిర్మలినములును నగునా?

అం:—దేవా! నేను గర్వోన్మత్తాముఢుఁడనైతి, ముగ్ధుఁడనైతి, మీ వాక్యములఁ బూర్వపక్షము సేయఁజాలను, జేయనోపను. (ప్రకంపిత స్వరముతో) నాఁడా రాయబారిగా లంకాపట్టణము ప్రవేశించి యాస్థానములో నిండుకొలువైయున్న రావణుని తేజఃపుంజములు నాకన్నుల మిఱుమిట్లుగొలుప నాసభాంగణమున నజాము నిస్తబ్ధుఁడనై నిలువఁబడితిని. తుట్టతుదకు నడచుచున్నది ధర్మమార్గమనిచెప్పి నిందావాక్యములాడితిని. మాహనుమన్నమాత్రమో రావణుఁడు మూఁడులోకములను బరిపాలించుటకుఁదగినవాఁడని నాతో రహస్యముగా నొకనాఁడుచెప్పెను.

శం:—కుమారా! యిఁకొకమాటవినుము. రావణుఁడు నీచుఁడే నీచతరుఁడే నీచతముఁడే కాని యట్టి నీచని సబాంధవముగాఁ జంపిన యనంతరము శ్రీరామచంద్రునకు వాటిల్లినయాపత్తేమి?

అం:—(విచారించి) నేనెఱిఁగినంతవఱకు నాపత్తేమియులేదు.

శం:—లేదా? అటులయినచో రామలింగేశ్వరస్వామిప్రతిష్ఠకుఁ గారణమేమి?

అం:—జ్ఞాపకమునకువచ్చినది. రావణవధచే శ్రీరామునకు బ్రహ్మహత్యామహాపాతకము చుట్టుకొన్నదియఁట.

శం:—(ఎక్కసక్కెమును దెల్పు చిఱునగవుతో) నీచునిఁజంపుటచే బ్రహ్మహత్య యెట్లు సంభవించును? బ్రహ్మజ్ఞానియైనప్పుడుకదా తద్వధచే బ్రహ్మహత్య తటస్థించును. నీచకార్యములుచేయువాఁడు బ్రహ్మజ్ఞానియెట్లగును? విచారింపుము.

అం:—స్వామీ! క్రమక్రమముగ సర్వమును నామనోనేత్రములకు విశదపడుచున్నది.

శం:—అంగదా! యింకొక్క సంగతిఁ జెప్పమఱచితిని. వాల్మీకి మహాముని యసాధారణ శేముషీధురీణుఁడు. రావణుఁడు మహాపాతకి యని ఋజువుచేయుటకుఁగా రావణుఁడు సీతాదేవిని బలాత్కారముగా మానహానిఁ జేయమికి నేదో యొక శాపము నాటంకముగాఁ గల్పించి లోకులను విభ్రమపాలుచేయఁగలఁడని నాకుఁదోఁచుచున్నది. అయినను మనము నిజమును గొలఁది దినములలోనే జూడఁ గల్గుదుము.

అం:—(వినయముతో) దేవా! మీమనస్స్థైర్యమే నిశ్చితార్థమును సంపాదింపఁగలదు. ప్రాకృతజనంబులకు మీచరిత్రము దురవగాహము. ద్విజులు మిమ్ముఁ బాషండుఁడనియు, మతద్రోహి యనియు దెగడుదురు. ద్విజేతరులో విద్యాగంధము లేమిచే బ్రాహ్మణ ద్వేషియనియుఁ దన్మూలమున రాజదండనకుఁ బాత్రుడనియు గొణుగుదురు.] కట్టకడకు మీరిరు తెగలకుఁ గాని వారగుటయే ఫలితము. మీమహత్వతత్త్వముఁ దెలిసికొనఁజాలక ద్విజేతరులు కృతఘ్నులగుటయే కాక కృతాపరాధులగుచున్నారు.

శం:—యువరాజా! తెవులు గొట్టునని మందు రుచింపదని చెప్పి స్వాదుపదార్థము నొసంగుట యుక్తమా! నేనెందులకుఁగాను పోరాడుచుంటినో ద్విజేతరులు కొన్నినాళ్లకయినఁ దెలిసికొనకపోదురా?

అం:—(పొరలి వచ్చుచున్న దుఃఖముతో) నిన్నరేయి నేను భద్రుని సభాముఖమున జరిగిన చర్చను బరిశీలింప నింకఁ జిరకాలమున మీసందర్శన భాగ్యము మాబోంట్లకు దొఱకదని సందేహ పొడముచున్నది. మీరీసాకేతము విడచి దక్షిణాపథమునకే

వచ్చి యవ్వో మా సేవలనంగీకరించుచు నజ్ఞానాంధులఁ దరింపఁ జేయరాదా ?

శం:—ఏమి నీ చేలతనము ? దక్షిణాపథమునకు వచ్చుటకు నభ్యంతర మేమియు లేక పోవుటయే గాక నాకు సుగ్రీవసార్వభౌముని సందర్శన లాభము కూడఁగల్గును. అయినను నిజముగ శ్రీరామచంద్రుఁడు నా పాలిశమునకుఁ బెగిన యెడల దక్షిణాపథమునకుఁ దరలినంతమాత్రమున నేను దప్పించుకొనఁగల్గుదునా ? ఇది యెట్లయినను నేనిచ్చట నీయాశ్రమ స్వీకారముఁ గావించుట యాత్మలాభమునకే యనుకొంటివా ? అట్లుకాదు. నాయీకృత్యము వలన ద్రావిడులందఱు మేలుపొందవలయునని యభిలాషము, కాకున్నచో నేనేపుణ్యమారణ్యమునందో నిష్ఠురతపోనిష్ఠాగరిష్ఠుండనయి కైవల్యముఁ బొందఁజాలనా ? మఱియు హిందూమతరక్షకుఁడను బిరుదంబుఁదాల్చిన శ్రీరామచంద్రుని సన్నిధానమున నే యీస్వత్వము నిరూపించుకొనఁ జాలుటో లేక స్వత్వముతోపాటు ప్రాణమును గోల్పోవుటో తటస్థింపవలయును. రామరాజ్యములో మనము దొంగతనముగా భగవద్ధ్యానముఁ జేసికొనవలసియుండునో బాహాటముగా, బహిరంగముగాఁ జేసికొనవచ్చునో స్థిరపఱచికొనుటకే మేమీ సాకేతపురప్రాంతసీమలయందు వుల్లాడుచున్నాము. రాజు బ్రాహ్మణవాక్యములఁ దిరస్కరించి మతరక్షణమే చేయునో, యాదరించి హితరక్షణమే చేయునో, చూడవలసియున్నది.

:—అనుంగేము ప్రతిహతమగుఁగాక, దేవా ! మీయాదర్శము సామాన్యులకు దుర్జ్ఞేయము, మీభావము గభీరము, మీమానసము కారుణ్యసాప్లుతము. అఖిలవస్త్వంతర్యామియగు నీశ్వరుఁడు

మిమ్ముఁ బాలించి మీయారబ్ధ కార్యమును నెగ్గించుచుండుఁగాక, మగిడి కిష్కింధాపురమునకుఁ బోవుతలంపున శ్రీరామచంద్రుని కడ సెలవంది కొన్నిసంగతులు మీకుఁ జెప్పి పోవువాఁడనై యిచ్చటకు వచ్చితిని.

శం:—కుమారా! చెప్పనైతివా సంగతులను, విన ముచ్చటపడుచుంటిని.

అం:—మహాత్మా! నోరాడకున్నయది. చెడుమాటలు చెప్పవలసినవాఁడనైతి.

శం:—ఏమినీవెఱ్ఱి ? తెగించినవానికి సముద్రము మోకాలిబంటి కాదా? ప్రాణమున కాశింపని వానికిఁ జెడుమాటయుండునా ?

అం:—ఋషిచంద్రమా! వసిష్ఠులవారి కుట్రచే నోషధీ సాహాయ్యమున నొక బ్రాహ్మణ బాలుని విసర్జఁజేసి కొలువునకుఁగొంపోయి మీయాశ్రమవ్యత్యాసముచేఁ గల్గిన ఫలమని శ్రీరామచంద్రునకు నచ్చఁజెప్పిరి. నచ్చఁజెప్పి మిమ్ము శిక్షాపాత్రులఁ జేయుటకుఁ బయత్నించుచుండుట నేనుజూడఁజాలక యీకడకరుదెంచితిని.

శం:— (అలక్ష్యభావమును సూచించు నగవుతో) ఱోటిలోఁదలఁ దూర్చి రోఁకంటిపోటునకు వెఱవనగునా ? ఈకార్యవిధానమంతయు నూహింపనిదికాదు. కానఁ బిఱితివియువలసినపని లేదు. పాపము! వసిష్ఠులవారికెట్టి యవస్థవచ్చినది ?

అం:—దేవా! ప్రొద్దెక్కుచున్నది. అనుజ్ఞయిత్తురా ? (నమస్కరించుచును.)

ం:—(లేవఁదీసి) కుమారా! కృతార్థుఁడవుకమ్ము, సుఖము రమ్ము.

అం:—(కన్నుల నీరునించికొని డగ్గుత్తికతో) ఎన్నఁటికో పునర్దర్శనము? సంయమీంద్రా! యీశిష్యునిసేవ నంగీకరింపనిచ్ఛగలదేని గాంధారి మాంధాం ప్రొద్దువేళఁ గబురింపినను మీపదసన్నిధి వ్రాలును.

శం:—పరోపకారబుద్ధి మహనీయుల లక్షణముకదా! పునర్దర్శనమైనను గాకున్నను బరస్పరసంభాషణము మాత్రము మఱచి పోకుము.

అం:—దేవా! మీయాశీర్వాదమే నాకు జీవగఱ్ఱ యనివినియెదను.

శం:—(తటాలున లేచి యంగదుని గౌగలించుకొని గద్గదస్వరముతో) కుమారా! పోయిరమ్ము, సుఖముగఁబోయి రమ్ము (అంగదుఁడు నిష్క్రమించును శంబుకుఁడు చింతామగ్నుఁడై కూరుచుండ శిష్యుఁడొక యుత్తరముతోఁ బ్రవేశించి) దేశికేంద్రా! యిదిగో! శ్రీరామచంద్రుఁడు మీకు యంపినయుత్తరము. (అందియిచ్చును) ఏమి సెలవిత్తురో! వాకిట సేవకుఁడు వేచియున్నాఁడు.

శం:—(ఉత్తరమును దీసికొని విప్పుచు) బ్రహ్మదాసా! మనము కొన్నది యనుకొన్నట్లు జరుగుచున్నది. ఈయుత్తరమును నీవు చదువుము. వినియెదను. అక్షరములు బాగుగాఁగన్పట్టుటలేదు. (ఉత్తరము శిష్యునకిచ్చును; శిష్యుఁడందు పుచ్చుకొని చదువును.)

శ్రీసాకేతపుర సింహాసనస్థిత పట్టభద్రుండును, సూర్యవంశ సముద్భూతుండును, హిందూమత సంరక్షకుండును, వర్ణాశ్రమాచారపరిపాలన బద్ధకంకణుఁడునునగు దాశరథ శ్రీరామసార్వభౌముఁడు శంబుకునకుఁ దెలియఁజేయునది;

నీవు వైదికధర్మ విరుద్ధకర్మరతుండవై, స్మృతి విహితమయిన ద్విజసేవఁద్యజించి, ద్విజ కర్మంబులనుష్ఠింపుచుండుటయే కాక

వేదాభ్యాసము, అధ్యాపక ప్రముఖ బ్రాహ్మణులను స్వయముగకు స్వత్వమున్నదని శిష్యులంగూర్చి బోధింపుచు పతద్రోహము గావింపుచున్నాడనని మా శ్రుతి పక్షమునబడినది. మేము ధర్మ మార్గానుచరులగుట చే సభాముఖమున నీస్వత్వమును యాచించుకొనుటకు కాలమిప్పించు చున్నాము. కాన నేపు మూడు దినములకు నొక్కసభ జరుగనైయున్నది. వేద వేదాంగ పారంగతులను, సర్వశాస్త్రనిష్ణాతులను రప్పించు చున్నాము, స్మృతివిహిత ధర్మతిరస్కారులకు మరణదండన శాస్త్రచోదితమని తెలియజేయుచున్నాము. (శిష్యుడుగురువును దేశిపాటజూచుచుండును.)

శం:—కుమారా! నీయుద్దేశ్యమేమి? ఈపండితపరిషత్తునకు శాస్త్ర చర్చకయి పోదుమా?

శి:—పోవుటయే యుచితమని తోచుచున్నది. రహస్యముగ మన మెన్నిబోధించిన నేమి? ఎన్నటికైనను మనవాదము బహిరంగమ్ము కావలసియే యున్నదికదా. కానదరుణము వచ్చినప్పుడు మన మేల వెనుకాడవలయును? ధర్మాధర్మ విచక్షణకర్తయగు శ్రీ రామప్రభుని మధ్యవర్తిగనుంచికొని యార్యులతో ముఖాముఖి శాస్త్రవాదములల్పి, యొడిచిపుచ్చి, మనవాక్కులను బలిమిమై గుంజుకొని నిలువంబెట్టుకొనుట యుచితమగుటయే కాక నాకు జరిగినసమ్మతము.

శం:—నాయనా! శాస్త్రములు మాటలంతినుకీరములు కావు. పైపైచుట్టి తెలిచాటుననున్న మహానుభావులెవ్వరో యెఱుంగుదువా? వసిష్ఠమహాముని. ఈవాక్యము లెవ్వరివని నీయాలోచనము?

శి:—శ్రీరామచంద్రునివని, ఇంతులకుసందియమేల?

శం:—నీవుపొరబడితివి. కావు. ఋషి వసిష్ఠుని వాక్యములు. స్మృతి విహితధర్మతిరస్కారులని యుక్తమునందు శోధింపబడినది. ఇంకదీనికి వాదమేమున్నది? ప్రతిపక్షుల చిత్రగ్రంథములగుటచే స్మృతులు మనకాదరణీయములు గావను మనమెట్లు నెవరాలకింతుము? వేదప్రతిషిద్ధమని చెప్పసాహసించనేమో చూచితివా? దీనికి సభాముఖమున బహిష్కారమేమున్నది? ఒక్క తెగతి వారు వేద ప్రామాణ్యమునంగీకరింపరు మనము స్మృతి ప్రామాణ్యము నంగీకరింపము. మనవాదము ధర్మాధికారికి ధర్మవిరుద్ధమగును. మనము శిక్షకు పాత్రులమగుదుము. ఇంతియే చేప్పజరుగనున్నది. కావున పత్రమును, లేఖిని గొనిరమ్ము. ప్రత్యుత్తర మంపెదము.

(శిష్యుడు నిష్క్రమించి పత్రము లేఖినితో ప్రవేశించును.)

సిద్ధముగనుంటివా? నేను చెప్పు వాక్యములు వ్రాయుము.

(శ బుక్ని చెప్పుచుండగా శిష్యుడు వ్రాయును.)

మ॥ అతిలోభంబునబూని యాత్మహిత కార్యస్థాపనాచార్యులై
స్మృతి నిర్మాణవిదగ్ధులై తనరు నా • రీక్ సభ్యులంజేసి త
ద్ధిత పక్షుండవు ధర్మపీఠము నయం • దేకూరుచున్నంతమా
గతిదేమానో యెఱుంగజాలమొకో యిం • కన్ రామ
చంద్రప్రభూ ౧

మ॥ మనునిర్మాణముకై పఠించి ఋషులా • మ్నాయంబులన్ బిస్తటన్
స్మృతులన్ జెప్పిరి యార్యసంఘ మొగి వ • ర్ధిల్లంగ మేమందుచేన్

చతురామ్నాయములందఁ బంచమనఁ బ్రాకారంబులం జేయుచున్
స్మృతిధర్మాచారముఁ జెల్పఁ బూనితిమిమా క్షేమాభిలాషంబుచే
ను॥ ప్రభుచూడామణి నీదు వేదములనే ప్రామాణ్యముం
గొన్నచో
సభకే తెంచెద మట్లుగా సిరియెడన్ మీ సాన్నిధ్యముం జేరి మీ
సభికుల్ చేసెడి వాదముల్ వినుటకున్ సామర్థ్యమున్ లేదుమా
కభయం బిచ్చెదు నారు గానఁబడకే న్యాయంబు పోకుండఁగన్ ॥


ఇయ్యది చాలు, నీయుత్తరముం గొంపోయి సేవకునికిమ్ము. ఆవలనేమి జరుగునో యోర్చి చూచెదము. కార్యంబులఁ దీర్చికొనుటకు సమయానదికిఁ బోవలయును. ఇఁకఁ జిరకాలము శాంతముతో సంధ్యావందనాదులఁ జేసికొనుటకు వీలుండదు.

శి:—చిత్తము

నిష్క్రమింతురు.

తృతీయాంకము.

సంపూర్ణము.



శంబూకవధ

(ఉత్తరరామచరిత్ర)



చతుర్థాంకము.

——:౦:——

(శ్రీరామచంద్రుని ప్రవేశము)

శ్రీ:—అబ్బా! రాజ్యమేలుట కత్తిమీఁది సాముగదా!

గీ॥ తెలిసి యపచారమిసుమంత। సలుపకుండ
జపముఁ జేసికొనుచునుండు। సాధువులను
బట్టివర్ణాశ్రమాచార। పాలనంబుఁ
దుంచుఁ బరిమార్పఁగావచ్చె। నక్కటకట

ఇందుచేతనే తొల్లింటిపుణ్యమూర్తులగు ఋషులు "రాజ్యాంతే నరకః ధ్రువమ్" అని నుడివిరి. రామరాజ్యమునందే యిట్టి చిత్రములు జరుగవలయునా? శంబుకుని శిక్షింపకున్న యెడల వంశగురువున కేమి యలుకవచ్చునో కదా!

గీ॥ రాజ్యరక్షణవిషయమై। రాజు జాలి
బూనఁదగదంచు గురుమూర్తి। యానతిచ్చెఁ
గాని తత్త్వజిజ్ఞాసుల। కంఠనాళ
ములనుగోసి రాజ్యముఁ జేయఁ। బోవలేను

అయినను శంబుకునితోడఁ బ్రసంగించిచూచెదను. ఓరి! యెవఁడు
రాయక్కడ?

దౌ:—(ప్రవేశించి) స్వామీ! యేమియాజ్ఞ?

శ్రీ:—ఓరీ! మొన్న కాంభోజరాజు పాయనంబుగఁ బంపిన యుత్తమా
శ్వము ను సజ్జీకృతముఁ గావించి వెంటనే గొనిరమ్ము.

దౌ:—చిత్తము. (నిష్క్రమించి మరల గుఱ్ఱముతోఁ బ్రవేశించును)

శ్రీ:—(గుఱ్ఱమెక్కి) ఛీ! యెడమకన్నదరుచున్నది. కారణమేమి
చెప్పుమా?

గీ॥ నాకు గురువెన్ని స్మృతులు క్రో • డీకరించి
చెప్పినను ధర్మమిదియంచుఁ • జిత్రమేమొ
సంశయాత్ముఁడనైతినీ • సమయమందుఁ
గారణముమాత్రము మదికిఁ • గానరాదు ౩

గీ॥ అంతరాత్మ పీడితుఁడను • నగుటచేతఁ
జేయునదిలేక మనస్సెల్లఁ • జెదరుచుండె
నిట్టిసమయంబునను యుక్త • మిదియటంచు
నెట్లుబుద్ధికిఁ బొడమునో • యెఱుగరాదు (నిష్క్రి) ౪

(* చిదానందాశ్రమము *)

బడలికతో శ్రీరామచంద్రుఁడు ప్రవేశించును.

శ్రీ:—అబ్బా! సూర్యాతపముచేత దప్పిన నాసర్వాంగములను సే
దేర్చుచున్న యీమృదుసౌరభశీతలములగు మలయపవనకిశోర
ములు నాకు బ్రహ్మానందముఁ గూర్చుచున్నవి. పాంథులపథికా
యాసమును నపనయింప నేనెఱుంగకుండ నీయారామప్రతిష్ఠఁ

గావించినవాఁడెవఁడై యుండునో? (దిక్కులుపరికించి) యేమి యీయకాలవసంతాగమము. లతానమావృతము లయిన యీనికుంజపుంజములు కోరకితములును, బుష్పితములునై యీయారామనివాసిమాహాత్మ్యమును బ్రకటించుచున్నవి. (ఉలికిపడి) యేమి! యహాకార!! యాశ్చర్యము. చిలుకగోర్వంకలెల్లను వేదపాఠములను బఠించుచున్నవి. అయ్యారే! కోయిలలా సామగానముఁజేయుట? ఏజితేంద్రియుని పవిత్రాశ్రమమోకదా యిది. కనుగొనియెద. ఋష్యాశ్రమమునకు నశ్వారూఢుఁడనై పోవుటయుక్తమా? కాదు (అశ్వావరోహణముఁగావించి ముందునకునడచి సోమలతకుఁ బాదుత్రవ్వి నీళ్ళుపోయుచున్న బ్రహ్మచారింగని) కుమారా! యచ్చట యేమిచేయుచున్నావు?

బ్ర:—(తలయెత్తిచూడకే పాదుఁద్రవ్వుచు) యేమిచేయుచున్నానో కన్పట్టుటలేదా? (అనంతరము శ్రీరామునివంక నెగాదిగఁజూచి) ఇదిగో! దర్భాసనంబు. ఇచ్చట దయచేయుఁడు. అతిథిపూజ మాకు గురూపదిష్టంబు. మాగురువుగారిని జూచిపోవుటకై మొన్న కణ్వులవారువచ్చి యీ సోమలతనునిచ్చిపోయిరి. దానికి నీరుపోసిపెంచుటకు మాగురువుగారాజ్ఞయిచ్చిరి. ఆపని యిప్పుడు నేనుజేయుచున్నది.

శ్రీ:—కూర్చుండెదఁగాని, యీయాశ్రమమెవ్వరిది? మీగురువుగారి పేరేమి?

బ్ర:—ఇంతియేనా నీకేమియో తెలియుననుకొంటిని. (రాముఁడు చిఱునవ్వునవ్వుచు బ్రహ్మచారిని వీపునఁదట్టుచుండును) ఇది మా గురువుగారి యాశ్రమము బ్రహ్మర్షీంద్రుఁడగుశంబుకర్షి మాగురువుగారు.

శ్రీ:—ఏమిా! శంబుకర్షియా?

బ్ర:—(అబ్బురముతో) ఏమి యులికిపడుచున్నావు? ఎప్పుడును పేరు వినలేదా? నీవేదియో పట్టణవాసివని తోఁచుచున్నది.

శ్రీ:—(తనలోఁ బరాకుతో) నాడఁబోయినతీర్థ మెదురైనట్లున్నది (ప్రకాశముగా) అవును. పట్టణవాసినే; కాని మిాగురువుగారిని దర్శించుటకు వీలుండునా?

బ్ర:—ఓ యిదియే నుంచిసమయము. మాగురువుగారీవేళనే శిష్యులం గూర్చికొని మతప్రసంగముఁ జేయుచుందురు. ఇదియే దారి. చూచితివా? ఈదారినేపోయి యాబట్టలారవైచిన పొదదగ్గరనుండి యాకుటీరముఁ బ్రవేశించిన మాగురువుగారిని జూడఁగల్గుదువు. (ఏదియో జ్ఞాపకమునకురాగా) పొఱబాటు. అఖ్యస్తారవనమునం దీవేళ మతోపన్యాసముఁ జేయుచుందురు.

శ్రీ:—సరియే నేను వెళ్లెదను (ముందునకునడచి తిరిగివచ్చుచుండును)

బ్ర:—ఏమి తిరిగివచ్చుచున్నావు? దారితెలియదా? నేనుజూపించెదనురమ్ము.

శ్రీ:—అట్లుకాదు నీవుముందుపోయి మిాగురువుగారితో శ్రీరామచంద్రుఁడు మిమ్ములనుజూచుటకు వచ్చుచున్నాఁడని చెప్పఁగల్గుదువా?

బ్ర:—(నివ్వెఱగంది) ఏమి శ్రీరామచంద్రులా; మారాజుగారా? దేవా! యెవ్వరోసామాన్యులనుకొని మిాకుఁదగినసత్కారమును జేయలేదు. రాజాధిరాజులను సందర్శించినప్పుడెట్లు చరియింపవలయునో మాబాబయ్యగారును జెప్పలేదు. ధావసులముకదా! క్షమింపుఁడు.

శ్రీ:—(బ్రహ్మచారి దగ్గరకుఁదీసి) కుమారా! నీవలన దోషము లేదు. నీమాటలవలన మాకానందము గల్గుచున్నది. రాజాధిరాజులను సందర్శించునప్పుడెట్లు వర్తింపవలయునో గురువుగారు చెప్పలేదా? రాజాధిరాజులను గుర్తించుచిహ్నములను చెప్పలేదా?

బ్ర:—దేవా! లేదు. శిష్యులను ఒడలివిచారించినప్పుడెవ్వారో నొప్పనాడనుకొన్నానుగాని, వారల నొప్పవారు నరాధిప శ్రేష్ఠులు సకలజనులకు ప్రభువులని—.

శ్రీ:—నీ బాలతనము మమ్మానందముపాలు చేయుచున్నది. మీగురువుగారిని కేమియుఁ జదువు చెప్పరా? చిన్నవని కాఁబోలు.

బ్ర:—స్వామీ! అట్లుకాదు. అట్లుకాదు. నన్నుఁబోలు చిన్నలకుఁ బ్రొద్దుననే సంధ్యావందనాదులఁ దీర్చికొనినయనంతరము, భగవంతునిగూర్చి కొన్నికొన్ని సంగతులు చెప్పెదరు. అవల మేము పాఠములను జదువుకొనుటకుఁబోవుదుము. మధ్యాహ్నసమయమున వైయాకరణులతోడను, మీమాంసకులతోడను ప్రసంగముఁ గావించుచుందురు.

శ్రీ:—మీ గురువుగారు మిమ్ము నెప్పుడైనఁ గోపపడుచుందురా?

బ్ర:—దేవా! లేదు. ప్రసన్నవదనముతో మాటాడుచుందురు. గురువుగారని పిలువము. బాబయ్యగారని పిలుచుచుందుము. మమ్ములఁ జూచుటతోడనే చిఱునవ్వునవ్వుచుఁ గబురులు చెప్పుచుందురు. బాబయ్యగారిని జూచుటతోడనే మాకు సంతోషము పొంగివచ్చును.

శ్రీ:—సరే! అటులైనా? నీవిప్పుడేమి చదువుకొనుచున్నాఁడవు?

బ్ర:—సంస్కృత భాషాపరిచయమును గల్గించు కొనుచున్నాఁడను.

సంస్కృతము నేర్చుకొనుట మిగుల కష్టము. మొన్న మా బాబయ్యగారు వ్యాకరణము మానిపించెదమని చెప్పినారు. అప్పటి నుండియు నాకుం జెప్పరాని సంతోషముగా నున్నది.

శ్రీ:—అంత సంతోషముగా నున్నదిగా? మంచిదిలేవోయి. నీ కేమి యివ్వగా వలయునో చెప్పుము. మే మిచ్చెదము.

బ్ర:—బ్రహ్మచారులకుం గోర్కెలేముండును విద్యా వ్యాసంగము దక్క? ఆవిద్యను బాబయ్యగారు చెప్పుదమనే యున్నారు. అయినను నిన్నటినుండి వేదవిద్యను శూద్రుడు నేర్చుకొనుట దోషమని బాబయ్యగారు చెప్పుచున్నారు. నాకిక గోపమువచ్చు పని చేయుచుండెను.

శ్రీ:—మేమిచ్చిన వస్తువును దీసికొన నొల్లవా?

బ్ర:—మా బాబయ్యగారిష్టపడిన పిదప.

శ్రీ:—అట్లయిన మీ బాబయ్యగారిని గనుగొందము గాని నీవుపోయి మేము వచ్చితిమని తెలియజేతువా?

బ్ర:—చిత్తము. సంతోషముగా నుండును? (నిష్క్రమింతురు)

— ఋష్యాశ్రమ వనము —

(పిదప శ్రీరాముడు ప్రవేశించుచున్నాడు. శిష్యగణపరివృతుండై శంబుకఋషి యాసనమున గూర్చుండును.)

శం:—దేవా! మా యాశ్రమము నేటికిఁ గదా పవిత్రమైనది. మీ కాతిథ్యము నొసంగి మేమును జరితార్థులమైతిమి.

శ్రీ:—సంయమీంద్రా! మిమ్ముఁ దర్శించి మేమును బవిత్రుల

సహించితిమి. కాని మతవిరుద్ధమగు ప్రసంగములను జేయనుద్దేశించి యీయమె నగరమునకు బిలిపించితిమి. రాజధర్మము మీకుం దెలియనిది కాదు. మేము హిందూమత సంస్థాపనాచార్యులము. హిందూమత రక్షణార్థమై సూర్యవంశమున సాకేతపుర సింహాసనమునుండి సూర్యుని దోడ్పాటుచే నేలినదగు రాజ్యమేలుచున్నది. మన మతరక్షణము మాకుం గర్తవ్యమే కాక విధ్యుక్తధర్మము. మతద్రోహము మాకెంతయు కంటగింపు. మేము సహింపము. మా ప్రజలయందెట్టి మతద్రోహియున్న శిక్షించుటకు వెనుదీయము. హిందూమతమునం బుట్టి హిందూమతమునకే వెలియై హిందూమతమునకు ద్రోహమాచరించువారిని నరకకూపమునం బడకమానరు. మేము నిమిత్తమాత్రులమయి యీ నీచుని శిక్షాపాత్రునిం జేసెదము.

శం:— దేవా! యిది నేనెఱుంగనిది కాదు. మతద్రోహులను శిక్షాపాత్రులం జేయుట రాజధర్మము. కాని నాయుపాసకులు తమ ధర్మము నెఱవేర్చని పాపము నంబోదురు.

శ్రీ:— ఆ యుపదేశమే నేను మీ నుండి పొంది మీరు చేయుచున్న కార్యములు, మతోపన్యాసములు, మతద్రోహములగునో కాదో నిర్ణయింప జనుదెంచితిమి.

:— సకల ధర్మ స్వరూపులగు మీరీ కార్యమునకు బూనుటకంటె మాకు సంతోషదాయకమగు కార్యమేమున్నది! మీ సాన్నిధ్యమున నీ కార్యము నిర్ణయింపబడుటకంటె నాకు కావలయునదియేది? దేవరవారడిగిన ప్రశ్నములకు నాయెఱిగినయంతవఱకుం బ్రత్యుత్తరమిచ్చుటకు సంసిద్ధముగనున్నాడను. (శిష్యులపై తిరిగి) వత్సలారా! మీరిప్పుడు కుటీరమున వేదపాఠముం జేయుచుండుడు.

(శిష్యులు నిష్క్రమింతురు.)

శ్రీ:—అజ్ఞానముతో వినుము. మీరు కొన్నినాళ్లనుండి చేయుచున్న పితృోపదేశములును, మాతోపదేశములును మరియేమిగాక మూగనున్న నీవంటి శూద్రులకుఁగాక, స్త్రీలకే ... గను మీకు మత వ్యాసంగములందు నధికారము లేదని చెప్పుచున్నారు. కాని బూ... వాక్యములను బెడచెవిని బెట్టుచున్నట్లున్నది.

శం:—దేవా! మన్నింపుము. ఏమందుచే నధికారము లేదని చెప్పు చున్నారు?

శ్రీ:—"శూద్రులకు వేదములను జదువుటకుఁ గాని ముట్టుటకుఁగాని యధికారము లేకపోవుటయే కాక మతప్రసంగమును జేయుటకుఁ గూడ నధికారములేదు. బ్రాహ్మణులు చెప్పిననీతులను గ్రహింప వలయును గాని ప్రశ్నింపరాదు" అని పెద్దవాదము. దీనికి మీరేమి ప్రత్యుత్తరముఁ జెప్పెదరు?

శం:—ఇందు రెండు సంగతులు విచారింపవలసియున్నవి. అవి మనవి యొంతిగేని, చెప్పెదనావధాన మనస్కులరై వినుడు. మొట్ట మొదటిది మేము శూద్రశబ్దవాచ్యుల మెట్లగుదుము? ఆశబ్ద మును మామెడకేల యుంటఁగట్టెదరు? మేము ద్రావిడులము. మానామములు మాకున్నయవి మాపూర్వులు పరాజితులైన మాత్రమున నిష్టమువచ్చిన నామములచే మమ్ము వ్యవహరించుట పాడిగదా? అయిన దీనికేమి? భిన్ననామములచే వ్యవహరిం చినంతనే పదార్థములు వైజాత్యమును వహింపనేరవుకదా; ఇంక రెండ వది, మాకు మతప్రసంగమునకే యధికారములేదను చున్నారు. ఇది యెవ్వరి యాదేశము, కారణ మేమి చెప్పెదరు?

శ్రీ:—ఋషుల యాదేశము, స్మృతుల యభిప్రాయమును, ఋషుల

యా దేశమునకుఁ గారణముకూడ వలయునా ?

శం:— దేవా ! ఋషులు స్వతంత్రులు కానఁ గారణమక్కఱలేని మాటలనిజకే; ఇట్టివన్నియు నేఁడు సన్నటి స్మృతిని వీరు నేఁడు మూర్ఖులగుదురు మూర్ఖులగుటయేమి ? మూర్ఖులే, మూర్ఖులైయున్నారు. ఇందులకుఁ దార్కాణము, భిన్నస్మృతులు; అందలి పరస్పర విరుద్ధములు; అట్టిచోఁ బ్రతిపాదనము మాఱుచున్న యీ స్మృతులు గాని తత్స్మృతికర్తలుగాని మాకు మిట్టిదియని నిర్ణయించుట కెట్టులు శక్తిమంతులగుదురు ?

శ్రీ:— (కినుకతో) ఋషులను, స్మృతులను ధిక్కరింప మొదలిడితిరా ?

శం:— శ్రీరామచంద్ర ప్రభూ ! మీరు ధర్మమూర్తులు, ధర్మాధర్మ నిర్ణేతలు కాన నా ప్రార్థనము శాంతముతో నాలింపుఁడు.

నేను ఋషులను దూఱనాడుటలేదు. దూఱనాడుట వలన నాకు గలిగెడి లాభము కూడ లేదు. ఋషుల మనోగతితోపాటు కాలపరిణామము మాఱుచుండు ధర్మశాస్త్రము లెట్టి కర్మాచరణపద్ధతి మును నిర్ణయింపఁజాలునో తెలిసికొనఁ గోరుచుంటిని. మీరుగా స్మృతులను బాటింపకున్న నవియేమగును ? ఇదిగాక నేను దుష్టులగుటచేతనే కదా మనుష్యలోకము పాలునేయుటకే సృజింపఁబడిన గ్రంథములను ధర్మాధికారులు కూడ ధర్మశాస్త్రములను చున్నారు. దేవా ! యిదియాత్మాలాపములు. ఆలింపుఁడు "దుర్బలస్యబలంరాజా" యనవినమే ! దోషులనయిన శిక్షింపుఁడు, నిర్దోషులనయిన రక్షింపుఁడు. ఇంతియే కోరునది.

శ్రీ:— సంయమీంద్రా ! వినుచుంటిమి, వినుచుంటిమి. ఏఁగు చెప్పుఁ

వలెంచినద తెలియుఁ జెప్పుఁడు. అనలదోషములో, నిష్పక్షపాతముగ విచారించి నిర్ణయింతుము.

శ :— దేవా! మాలి చూద్రభువులున్న నాహ్వాన మాదేశ సందేశము నెరిఁబున్నకొనెదము. మేము హిందూ మతమును నిర్మించిన కారణమున మానవసామాన్యములైన హక్కులను కూడ నిమ్మ నకి బలాత్కారముగా గుంజుకొనుట యుక్తధర్మము? ఎట్టినీతి! స్మృతికర్త పెద్దల భక్తిని శాసనములను [illegible] ముక్తి యుక్తపొందు, నెప్పటికిఁ గాదు కలిగినను నాకన్న యీనాటి స్వాతంత్ర్యము మాకుండఁదగదా? ప్రత్యక్షముగాలేని జీవనాధారమున్న యుద్ధికార్యము నాకుండఁగూడదా? మేమేగాదు నవీనవిద్యాకాంక్షలుగలవారు నెల్లరు. [illegible] తమయందు స్వర్గమింపనగా [illegible] సేవించుటకును, గౌరవించుటకును, భావించుటకును [illegible] స్వాతంత్ర్యమును గోరుచున్నాము. [illegible] బాహ్యనిర్బంధనచే గట్టిన [illegible] తెంచివేసి మానవుల విడుచున్నాము. అట్టి [illegible] జన్మమెత్తిన మాకుండఁదగదా? పిపీలికాది [illegible] వెలుగొందుచున్న యీవిశ్వతేజము నెవనికైన [illegible] లభ్యమైన యీభాగ్యస్థితి యధికారముగాయుండదు కాఁబోలు? మీరా రాష్ట్రీయుల జన్మించి తనదాయుకొనుటచేతనా? భాగ్యము గనియించి యిచ్చిన యీప్రాచీనమును [illegible] యున్నట్టి నూతనమునకు బద్ధద్రోహిన, నీకార్యమునకు [illegible] వాదమందును? ప్రజల మానప్రాణములకు [illegible] మూలము రాజుకాఁడా? హిందూమతములవాని మేము [illegible]

కానుచున్నందునకుఁ బ్రతిఫలము నాకజ్ఞాన మొసఁగుటా? హిందూపంపు శరీరమునందాక యనయమున్ను క్షత్రియవారు మన్న నెవ్వు తెచ్చి పంతము గనుండుదు? ఇది న్యాయమా ప్రభువులకుఁ గీర్తిదాయకమా? మీ రాజ్యమున జన్మించినచేతనా మాకీ పాట్లు?

త్రి:—సనయమునీంద్రా! ఘనకాలము నాగుండు. నీకాయిష్టము వచ్చినట్లు తపస్స్వాధ్యాయమున పనులుగాదు. నిజానిశ్చయముగా నీశ్వర ధ్యానము సల్పుకొనవచ్చును. కాని వేదములు మీకు సమ్మతించునా:

వ:—దేవా! నారాయణుండు, సత్యమును గనుగొనును. వేదములు మానవులకెల్లఁ బరలోకోపాయములుగ నేర్పరచఁ గాని తమయందుండు, పాపమునకును, గాని యన్యోన్య పరలోకోపాయములు. వారి చతుష్టయకర్తలైన తెలుగుల గ్రహించిన వారు, గ్రహింపనివ్వనివారు హీనమగునట్లు బతుకు చేరి. హీనమగువారి యన్యాయములను బొందజాలని వారలెట్లు, కాన మీవంటి వేదములను బొందఁజాలరో! సన్మార్గ భగవద్ధ్యానము జల్పుకొనఁగూడదో దేవరవారే యోచింపరు గాక.

త్రి:—మునిసత్తమా! మీ మాటలు గ్రాహ్యంబుగ నెన్నబడుచున్నవి. మా పితృపితామహాదులు ననుసరణముగా వారికి సిద్ధి, ఋషిపాత్ర విహితముగ రాజ్యమేలుట మాకు నిత్యకృత్య ధర్మము. కాన మీరు నిశ్చింతముగ నుండుడు, మేము పోయివచ్చెదము.

:—(వసంతవనమునకుఁ బో, జం పరిసరంబుగా)

కటాక్షమునఁ బవిత్రుఁడ నైతి. అష్టలపాలిటి ప్రసన్నతముగాగదా భూనాథులు; మీ యీ మహాత్మ్యముచే ద్రావిడలోకమున్న నాచే ద్రాక్కును కృతజ్ఞమైయుండును.

శం:—మేలు మీ రాజభక్తిచే మేము సంప్రీతులమైతిమి.

(నిష్క్రమించును.)

(గుఱ్ఱముపైనానుకొన్న శ్రీరామచంద్రుఁడును, వసిష్ఠుఁడును)

వ:—శ్రీరామచంద్రా! శాస్త్రపరిపాలనమునకు వెలిగొనుటకున్నై యీకడకరుదెంచితిని, ద్రోహిని శిక్షించితివికదా!

శ్రీ:—ద్రోహుల శిక్షాపాత్రులఁ జేయుటకు నవాధ్యపట్టణాధీశులం దేవ్యపదు జనవాడుకారు.

వ:—తరతరంబులనుండి యీసంగతి మఱుఁగుపడినదికాదు. అంత చేతనే సూర్యవంశపారంపర్యమహాత్మ్యమునందు నిష్కళంకులమై యున్నారము. గుర్వాజ్ఞను దలపూని శిష్యులు మన్నింపని శాస్త్రమున్నను సకలశాస్త్రములుగారు. గుర్వాజ్ఞను బ్రశ్నింపకుండ నాకిష్టపడి శిష్యధర్మము. ఈగురుశిష్యధర్మమిప్పటిదిగాదు? సృష్ట్యాదినుండి పరంపరానుగతికమగునది. ఇన్నిటికిని మించితివి. శంబుకుని శిష్యుల ననతి నెక్కడికంపితివి? వారలకుఁగూడఁ దక్కినయాయన విధింపవలసినదియే.

శ్రీ:—ఇచ్చటనే యీ చిదానందాశ్రమములోనే యున్నారు.

వ:—ఎక్కడనుండిన నేమిగాని కట్టుదిట్టములుచేసితివికదా? కష్టుల గానక మిట్టిపడి వర్ణాశ్రమాచారముల దిగద్రొక్కిన శిష్యునకుఁ బట్టినగతియే పట్టునని ఖండితముగాఁ జెప్పితివా? మనవా

లోచనములఁబుట్టినప్పుడే ప్రమాణ్యపడించిది.

శ్రీ:—మునివరా! శంబూకసంయమికిఁ గలిగినగతియునిదేనా ఏమాయుక్తప్రాయము?

వ:—అగును (ఆశ్చర్యముతో) నీవుకూడ సంయమియనుచున్నావే?

శ్రీ:—ఇంద్రియ సంయమముఁగాపించినవాఁడు సంయమి కాఁడో, దీని కేమిగాని శంబూకసంయమికి సంభవించిన దుర్గతియేమి?

వ:—రఘురామా! మమ్మాక్షేపము సేయుచున్నావా? ఇప్పుడు శిక్షించితినని చెప్పితివే?

శ్రీ:—దేశికేంద్రా! క్షమింపుఁడు, నేనట్లు చెప్పలేదు.

వ:—ద్రోహుల శిక్షాపాత్రులఁ జేయువాఁడు నరయోగ్యపట్టాభిషేకులం జెప్పఁదగును జంకువాఁడుకాఁడన్నమాట నీవనినదికాదా?

శ్రీ:—అగును, మేమనినవాక్యమే.

వ:—అట్లయిన శంబూకుని శిక్షింపలేదనుచున్నావే?

శ్రీ:—శంబూకసంయమిని శిక్షించుటకుఁబూర్వము ప్రాణహీనుని స్థిరపడవలయునుగదా!

వ:—మనవారందఱు "ఘట్టకుటీప్రభాతన్యాయము" యినది. స్మృతులేమిచెప్పుచున్నవో వినవలేదా? స్మృతివాక్యములనుబాటించుటకన్నను రాజధర్మమేమికలదు? హిందూమతమునకు స్మృతులు మూలాధారములు. ఆస్మృతివాక్యముల ననుష్ఠేయములుగాఁ జేయుట రాజధర్మము. స్మృతులు ద్విజేతరులకు వేదస్వాధ్యాయనములను నిషేధించుచున్నవి. వానిని బాటింపక శంబూకుఁడు మత

ధర్మమును నొకమూలకుఁ ద్రోయఁజూచుచున్నావు. అ[illegible] వ్యాధి లెవ్వరికిఁబట్టినను లకొంకఁగట్టలేము.

శ్రీ:— మీవాక్యములు సత్యమునే ప్రకటించుచున్నవి. మీరు శంబు సంయమిని మతద్రోహిగా ఋజువుచేయఁగలిగితిరి నిస్సంశయము మై వానిని శిక్షాపాత్రునిఁజేసితిము. మేమింతవఱకును శంబు సంయమితోఁ బ్రసంగించితిమి కాని వానివాక్యము లాదరణీయము లుగఁ గన్పట్టుటచే మేమే యాయధికారమిచ్చివచ్చితిమి. నిర రాధుముగఁ గన్పట్టు శంబుకుని దునుమాడి పాపమునఁ జొరనొల్లము రాజులు సర్వప్రజానురంజకులై నేల నేలఁదగువారుగాని కొందఱి యుపదేశములనమ్మి యపరాధరహితులను బాధపెట్టుటకుఁ దగి వారు కారు.

వ:—(కుపితుండై కమండలువు నేలం బెట్టికొట్టి) గురునిరసనకార్యమునకు గడంగుచున్నావు. బ్రాహ్మణులిట్టి తిరస్కారము సహింపనొల్లరు. బ్రాహ్మణుల శక్తిఁ బరీక్షింపవలయునని తలఁచెదవా? చాలు. అట్లయిన వినుము. రేగిన కార్చిచ్చువలె సర్వలోకములను దగ్ధపటలముఁ జేయఁజాలుదును.

శ్రీ:— దేవా! యిది మేటుంగనిది కాదు. పరశురాముని మేమెఱుంగ మనుకొంటిరా? ఎందులకయిన నోర్తుముగాని మేము విశ్వసింపని కార్యములఁ జేయనొల్లము. ఇయ్యది క్షత్రధర్మము. ఇదియట్లుండ మేమరణ్యమునఁ గ్రుమ్మరినప్పుడు గుహుండుచేసిన సాయ్యము మఱువుదుమురా? శబరినుండి బడసిన యవ్యాజభక్తిని విస్మరింపు మందురా! ఈయలంతుల మాటయేల? హనుమదాదులుచేఁ దోడువాఁడోడుగాకున్న [illegible]

రముఁ జేయఁగల్గుదుమా? ఆర్యులమైన మనమనార్యులపాటి కృత
జ్ఞులమై యుండఁదగదా? రాజనీతిమాటయటుంచి తోడ్పడినవారికిఁ
బ్రతిఫలముఁ జూపుట మానవసామాన్యమగు నీతికాదా?

వ:—శ్రీరామచంద్రా! నీవాముష్మికము మాటఁ గలపెట్టక యైహికం
బాలోచింపుము. వీరందఱికి సమానస్వత్వమొసంగిన మాపాట్లే
మగును? తరతరంబులనుండి బ్రాహ్మణ క్షత్రియ జాతులు రెండును
మిథస్సాహాయ్యంబున వర్తించుటయెఱుంగవో? లేకున్న మీ
రాజ్యమును, మాకులగౌరవంబును జిరకాలమున్నాఁడే పేరులే
కుండెడివి. కావున నట్టియుపద్రవమును దప్పించుటకే యింత
తఱచి తఱచి చెప్పుచుంటిమి.

శ్రీ:—(చిఱుసకుమాపులతో) దేశికేంద్రా! బ్రాహ్మణసాహాయ్యంబు
వలననే రాజులు రాజ్యమేలిరనియా మీయభిప్రాయము?

వ:—(ఆత్రముతో) కాదు, కాదు; క్షత్రియులు శక్తితోఁ జేర్పఁదగిన
పనిని బ్రాహ్మణులు మాటలతోడనే తీర్చి రాజులయుల్లాసిని కాపి
నని నాయభిప్రాయము.

శ్రీ:—చిత్తము; మంచిమాటయే.

వ:—కావున నీరెండుజాతులు పరస్పర సౌభ్రాత్రముననే సౌభాగ్యమును,
గౌరవమును నడిపియుండఁగలవు. దీనికి వ్యతిరేకముయినచో నం
తఃకలహములచే దినదినము సంక్షీణభావమందఁగలవు. ఇది
నిస్సంశయము.

శ్రీ:—ఒకజాతి సౌభాగ్యమునకయి మఱియొకజాతిని సర్వకాలసర్వా
వస్థలయందును బానిసతనమునందుంచి మూర్ఖులనుఁజేయుట రాజ

నీయమగునా ? రాజధర్మము ప్రబలిన నిమ్నజాతీయుఁడైన బుద్ధిఁగో
బరిపాలించుటకాదా ?

వ:— శ్రీరామచంద్రా ! ఇందొక్క ప్రజాస్వత్వమునకుమాత్రము కానిపలు
గానుంచుటయేమున్నది. వీరు చిరాపూర్వమునుండి నడచుచున్నట్లుకొని
పోరి సమహక్కులను గోల్పోయిరి. పరాభూతులైన శత్రువులు
లోఁబడిరని చెప్పి స్వత్వసామాన్యమునొసంగుట రాజనీతివిరుద్ధము
కాదా ?

శ్రీ:— మహాత్మా ! శరణాగతరక్షణ బిరుదంబుఁదాల్చిన మాకు మీవా
క్యములు బోధపడవు. మీయుపదేశప్రకారము మేమాచరించిన
భగవదంతర్యాములు మమ్మేమి గాభావింతురు ?

వ:— మహాపురుషుఁడవనియు, రాజదేవేంద్రుఁడవనియు, భగవదవ
తారమనియు భావింతురు.

శ్రీ:— ఇది యెట్లుతటస్థించును ?

వ:— ఇది యెట్లుతటస్థించునని సంశయచిత్తుఁడవైతివా ? వినుము
చెప్పెదము. ఇంతటి నిర్దాక్షిణ్యముతో రాజధర్మము నెవ్వరు
నిర్వర్తింపఁగల్గిరి ? ఇంతటిధర్మబుద్ధితో స్మార్తధర్మము నెవ్వరు పరి
పాలింపఁగల్గిరి ? నీవిట్టి ధర్మనిర్వాహణముఁజేయుచో ఋషులెల్ల
నిన్ను భగవదవతారముగాఁ గొనియాడరు! వర్ణాశ్రమాచారపరా
యణశీలుఁడైన రాజునిమిత్తమాత్రుండై వర్ణసాంకర్యముఁగల్గఁ
జేయువారల శిక్షించునని స్మృతులు చెప్పుటలేదా ? రమ్ము.

శ్రీ:— మీరెంతచెప్పినను శంబుకునివధకు మనసుపోకున్నది. ఇతఁడు
నిరపరాధియని మావిశ్వాసము.

వ:— అపరాధియైననేమి? నిరపరాధియైననేమి? శాస్త్రసమ్మతమైన నేమి! గర్హితమయిననేమి? ఒక్కనిమరణముచే రెండుకులములు సిరిసంపత్తులచే దులదూగుచున్నపుడు, తాపసాగతంపరక్రియ వృద్ధి నందునప్పుడు వెనుకంజవేయకుము. ఆర్తరక్షణ మెల్లజీవులకు నవశ్యకర్తవ్యము.

శ్రీ:— పాపముఁజేసి మనుటకన్నఁ బరోపకారమాచరించి, మరణించి యశఃకాయుఁడగుట యుక్తముకాదో?

వ:— అందుచేతనే నిన్నీకార్యమునకుఁ బురికొల్పుట. లేకున్న ధర్మ సూక్ష్మవేదులమయిన మేమిట్టిపనికిఁ బూనుకొందుమా? ఒకనిని జంపి జాతిద్వయమును సముద్ధరించుట పరోపకారముకాదా? లెమ్ము. కార్యోన్ముఖుఁడవుకమ్ము. ఆలసింపకుము.

శ్రీ:— (తనలో) కొంతవఱకు సందియముదీరినది. ఇదిన్యాయముగా కున్న నీమహనీయుఁ డింతపట్టుదలతో నేలచెప్పును? (ప్రకాశముగా) గురువరా! ధర్మాధర్మ విచారణాభారము గురుభుజస్కంధమున నుండును. గుహాప్రదేశంబు వ్యపగతకల్మషంబుగాన శంబుకుని బరలోకప్రాప్తునిఁ జేసెదము. మేమిదేపోవుచుంటిమి, సెలవిప్పింపుఁడు. (పోఁబోవును, పాదుత్రవ్వి నీళ్లుపోయుచున్న బ్రహ్మచారి వాక్యములాలించి కన్నీటిచే డగ్గుత్తికపడినస్వరముతో శ్రీరామ చంద్రునికడ్డపడి)

బ్ర:— మహాప్రభూ! మాబాబయ్యగారిని జంపెదరా? వలదు. వలదు. మమ్ములనందఱిని దిక్కులేనివారలను జేసెదరా? ఇంతకుమున్న నేఁగోరినవస్తువు నిచ్చెదనంటిరి. మాబాబయ్యగారి ప్రాణము

దివ్యజ్ఞానముచే గ్రహించుచున్నాను. (ఏమిచెప్ప నున్నాఁడోయని శ్రీరామ చంద్రుఁడు దిగాలున నిలువంబడియుండఁ దపస్వి యుగ్రకర్మ చున్న మహాపురుషుఁడో, శిష్యుఁడో లేక దుర్మార్గుఁడో యని యాలోచింపఁ దొడంగె) ఇంచుటకు మేము టిబిరెమ్మో. శ్రీరామచంద్రు నితో) పిల్లవానినోటనుఁ దేమిగాని నీచాత్మ స్తంభించినమున కు, బొమ్మ

శ్రీ:—దేశికేంద్రా! అబద్ధము బలుకుచుండిన కనుగొందుము. ఏమియుం జేయుకుఁడు.

వ:—మాదిమాత్రము కస్నకమపుకాదా? (శ్రీరామచంద్రుఁడు నిశ్చయించుచు)

బ్రా:—(కంటినీరుకంట గ్రుక్కుకొని) అయ్యా! మీరు శ్లోకేము; మా తాతలనాఁటినుండియు సంస్కార్య కర్మానుష్ఠానములు జూచుచునే యున్నారుకదా.

వ:—లంకనుబుట్టిన వారందరును రాక్షసులే. క్రొత్తలేమియుండును

బ్రా:—మీరు చెప్పినదిమాత్రము నిజము కాదు. లంకలోఁబుట్టిన విభీషణుఁడు రాక్షసుఁడా? (నిశ్చయమాయెను)

(శ్రీరామచంద్రుఁడు. తపోనిష్ఠుఁడున్న శంబూకుని జేరి కోశమున నున్న ఖడ్గము నెత్తి, రూపించి మరలనాఁగి నిపాదనముతోఁ గుడిచేయునందు దేశికునిఁ జూచి)

చం॥ కరుణ యొకింత లేక కుల • కాంతను, సాధ్విని, బ్రహ్మగర్భిణీ
వలకు నరణ్యభూములకుఁ • బంపఁగ జాలినయట్టి నీకు దు
ర్భరమగునే యొకానొకని • ప్రాణము తీసుటకై కరాని కే
ఖరుఁడ నీగాక, జాలిమాట • కట్టను? వత్తి బాహులుండమా!

(మరల నుత్సాహముతో ఖడ్గమెత్తి)

గీ॥ క్షత్రధర్మంబు స్మృతివాక్య • సమ్మతం బు
ధర్మసంస్థాపనార్థంబు • ధరణిలోన
సద్గుణాపదిష్టముగాన • జంకకుండ
శంబుకుని రామచంద్రుఁడు • చంపుచుండె

(ఛిన్నమస్తకుఁడై శంబుకుఁడు నేలవ్రాలును, దివ్య తేజము మింటికెగయును శ్రీరామచంద్రుఁడు నిష్క్రమించును)

శంబుక శిష్యుని పరివేశము.

ఏమందుఁగటకటా! • యిట్టి ఘోర
మీవుంద జరిగెనే • యెచ్చోటనేని!
చలిచీమనేనియుఁ • జాఁద్రొక్కకుండ
వనసీమలోపల • వసియించి యెపుడు
పొగద్రావి తపియించు • పుణ్యపూరుషుని
శంబుకసంయమి • చంద్రు మద్గురుని
బ్రాహ్మణులెల్లఁగా • వట్ట్యంబులోడఁ
బసరిచ్చి యొక విప్ర • బాలు, విసంజ్ఞ
గాఁజేసి యయ్యది • కల్ల శంబుకుని
జపము చేసినని చెప్పి • చాటించి రామ
చంద్రుచే మద్గురుఁ • జంపించి పిదప
బ్రాహ్మణ బాలుండు • బ్రదికినాఁడనిరి
ఎన్నఁడే బ్రదుకునే • యీల్గినవాఁడు
ఏమి యీదుస్తంత్ర • మేమి యీమాయ!
ఏమి యీగారడి! • యేమి యీకుట్ర!
ఏమెట్టుజీవింతు • మేమెట్టుబ్రదుకఁ

లోకాన నాలుగ • లను బాలగోలు
గగ్గోలు సేయువే • క్రూర వేజగములు
మాకోకపహ్నాయు • మాను మధుగ్గాగ్ని
కాల్చవే విప్రప్ర • కాంచులమైన
బాలుర కాప బు • బ్రహ్మకోపంబు
కార్చిచ్చుబోలె లో • కంబుల నేర్చ
నీదోషఫలమెల్ల • నీదేశమందు
ప్రజలార వినుడు నా • పల్కులు నన్ని
స్వాతంత్ర్యమంతయు • సమసిపోవంగ
పారతంత్ర్యమునందు • బడివశిపోయి
విద్యావిహీనులై • విప్రులెల్లరును
సేవకావృత్తిలో • చిక్కిపోయెదరు
ధర్మంబు, కోపంబు • దయయు సత్యంబు
కోలుపడదు మనుదు • నెన్నికులములవారు
తేవగించగనుందు • చేమింటోచకదు
మరుగుచునుందురు • మహాపాతకిని
వైవంబు దూగుచు • నగవు లేపంచు
నెందాక బ్రాహ్మణు • లీదోషమెల్ల
దిద్దుకోలేరో యా • దేశంబులోన
నందాక నీరీతి • నల్గాడుచుండ్రు
సత్యంబు నామాట • సత్యంబుకుండు.

సంపూర్ణము.

